


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 21 | సంచిక : 102 వెల : 4 ఆదివారం 12 ఏప్రిల్ 2026 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

## దక్షిణాది రాష్ట్రాలను
# బలహీన పరచే కుట్ర

- నియోజకవర్గాల పునర్విభజనలో అంతరం
- 2011 జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన సరికాదు
- 42 శాతం రిజర్వేషన్ బిల్లు కేంద్ర వద్ద పెండింగ్
- బీసీ సబ్ ప్లాన్ అంశంపై ఆలోచన చేస్తాం
- రవీంద్రభారతిలో పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల్లో డిప్యూటీ భట్టి



**హైదాబాద్,ఏప్రిల్ 11** దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం చూపుతున్న వివక్షను ప్రతి ఒక్కరూ గమనించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మన దగ్గర పన్నులు వసూలు చేస్తూ ఉత్తరాదికి నిధులు ధారపోస్తున్నారని విమర్శించారు. ఇప్పుడు డిలిమిటేషన్ పేరుతో ఉత్తరాదిలో ఎంపీ స్థానాలను పెంచి దక్షిణాది ప్రాధాన్యతను తగ్గించే కుట్ర జరుగుతోందన్నారు. దక్షిణాది గొంతు నొక్కాలని చూస్తున్న ఈ రాజకీయ కుట్రలను బహుజనులు, ప్రజాస్వామ్యవాదులు ఏకమై తిప్పికొట్టాలన్నారు. సామాజిక మార్పు కోసం అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న భట్టి విక్రమార్క. దేశంలోనే మొదటిసారిగా తెలంగాణలో కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచామన్నారు . బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించాలనే పట్టుదలతో ఢిల్లీ వేదికగా ధర్నా కూడా చేశామని చెప్పారు. కానీ కేంద్ర ప్రభుత్వం మన చట్టాన్ని మిగతా2లో...

## బెంగాల్లో తృణమూల్‌కు
# ఓటమి భయం

**అందుకు బిజెపిపై దాడులకు తెగిస్తున్నారు**
**బెంగాల్ ప్రచార సభలో ప్రధాని మోడీ**



**కోల్‌కతా,ఏప్రిల్ 11 :** పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతును చూసి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) భయాందోళనలో ఉందని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. శనివారం రాష్ట్రంలో జరిగిన ఒక బహి రంగ సభలో పాల్గొన్న మోదీ, ప్రస్తుత అధికార పార్టీ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బీజేపీకి లభిస్తున్న ఆదర ణను చూసి మమతా బెనర్జీ నేతృత్వంలోని మిగతా2లో...

## పార్లమెంట్ ప్రాంగణంలో రాహుల్‌తో మోడీ సంభాషణ



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 11 :** మహాత్మా జ్యోతిబా పులే 200వ జయంతి సందర్భంగా పార్లమెంటు ప్రాంగణంలో శనివారంనాడు ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ప్రేరణా స్థల్ వద్ద నివాళు లు అర్పించేందుకు వచ్చిన ప్రధానమంత్రి మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కొద్దిసేపు సంభాషించు కున్నారు. తొలుత ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రధాని అక్కడే ఉన్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభలో బీజేపీ నేత జేపీనడ్డా, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులను పలకరిస్తూ ముందుకు వెళ్లారు. మళ్లీ వెనక్కి వచ్చి రాహుల్‌గాంధీతో ప్రత్యేకంగా మాట్లాడారు. పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధాన పార్టీల నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకుంటున్న తరుణంలో ప్రధాని, ప్రతిపక్ష నేత పరస్పరం సంభాషించుకోవడం అందర్నీ ఆకట్టుకుంది. ఇందుకు సంబంధించిన మిగతా2లో...



## చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు

**- మరోమారు హెచ్చరించిన ట్రంప్**

**న్యూయార్క్,ఏప్రిల్ 11** ఇరాన్, అమెరికా దేశాల మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్న వేళ శనివారం పాకిస్థాన్‌లో రెండు దేశాల మధ్య చర్చలకు దిగారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, అమెరికా ప్రత్యేక ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్, జేరెడ్ కుష్నర్‌లు ఇప్పటికే పాకిస్థాన్ చేరుకున్నారు. మిగతా2లో...

## పంటకొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

- సిద్దిపేట యార్డులో రైతుల ఆందోళన
- సందర్శించిన ఎమ్మెల్యే హరీష్ రావు



2లో

## బిఆర్ఎస్‌లోకి వెళ్లి జీవన్ రెడ్డి తప్పు చేశారు

**కాంగ్రెస్ పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ: టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్**



**ములుగు,ఏప్రిల్ 11 :** కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరి మాజీ మంత్రి జీవన్ రెడ్డి తప్పుచేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఇన్నాళ్లూ తమకంటే ఎక్కువగా బీఆర్ఎస్ అవినీతిపై మాట్లాడిన ఆయన ఆ పార్టీతో చేతులు కలపడం బాధాకరమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ముక్కలైందని.. ఆస్తుల కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. బీజేపీకి తెలంగాణలో ఆదరణ లేదని అన్నారు. శనివారం ములుగు జిల్లాలో మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే మిగతా2లో...

## పారదర్శకంగానే మేడారం గద్దెల నిర్మాణం

● అవినీతిపై ఆధారాలు ఉంటే చూపాలి ● సెల్‌ఫోన్ కొనుగోళ్లపైనా కువిమర్శలు తగవు ● మంత్రి సీతక్క మరోమారు గట్టిగా జవాబు



**ములుగు,ఏప్రిల్ 11 :** మేడారం సమ్మక్క-సారక్క అమ్మవార్ల గద్దెల పునర్నిర్మాణ పనుల్లో ఎక్కడ అవినీతి జరగలేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గ్దదెల పున: నిర్మాణ పనుల్లో అవినీతి జరిగిందని అంటున్నా రని.. ఆధారాలు ఉంటే చూపించాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. అవసరమైతే సీబీఐ విచారణ జరపాలని సూచించారు. శనివారం ములుగులో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. మహేశ్ గౌడ్‌కు గట్టమ్మ దేవాలయం వద్ద మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గట్టమ్మ దేవాలయంలో మహేశ్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గట్టమ్మ దేవాలయం నుంచి భారీ బైక్ ర్యాలీగా ములుగు పట్టణ కేంద్రానికి నాయకులు, కార్యకర్తలు బయలు దేరారు. నాపై తప్పుడు ప్రచారం చేశారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మిగతా2లో...

## పూలే ఆశయాలకు కాంగ్రెస్ తూట్లు

**విద్యారంగం పూర్తిగా అస్తవ్యస్తం**

**అక్షరాస్యతలో వెనకబడుతున్న తెలంగాణ - కేంద్రమంత్రి బండి సంజయ్**

2లో



## హోర్ముజ్ దాటిన మరో భారతీయ నౌక

**కాల్‌ఉప విరమణ తరవాత ఇదే తొలి ప్రయాణం**

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 11** యూఎస్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరాక తొలిసారిగా ఒక భారత రిజిస్టర్డ్ నౌక హోర్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. ఎల్‌పీజీతో బయలుదేరిన జగ్ విక్రమ్ నౌక శుక్రవారం రాత్రి జలసంధిని దాటినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దీంతో, మార్చి నుంచి ఇప్పటివరకూ హోర్ముజ్‌ను దాటిన భారత సరకు రవాణా నౌకల సంఖ్య 9కి చేరింది. అంతేకాకుండా, ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్ జలాల్లో మరో 15 భారత రిజిస్టర్డ్ నౌకలు ఉన్నాయి. ఇవి కూడా త్వరలో హోర్ముజ్‌ను దాటనున్నట్టు తెలుస్తోంది. శనివారం మధ్య హ్నానికి జగ్ విక్రమ్ నౌక హోర్ముజ్‌కు మిగతా2లో...

## ఎన్నికలు ఎప్పుడొొచ్చినా...
# అవి కేసీఆర్ ఎన్నికలే

● కెసిఆర్ అధికారంలోకి వచ్చేలా ఫలితాలు ● అనేక హామీలతో డబ్బా కొట్టిన రేవంత్ ● నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం
● ఇబ్రహింపట్నం కార్యకార్యర్తల భేటీలో కెటిఆర్



**హైదరాబాద్,ఏప్రిల్ 11 :** ఈ అరాచక పాలనను అంతమొందించాలంటే కొత్తతరం నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని,. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలుగానే ఉంటాయి.. అసెంబ్లీ ఎన్నికలు కాదు. కేసీఆర్ ఎన్నికలే ఈ రాష్ట్రంలో జరుగుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మిగతా2లో...

## నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

● అధికారికంగా ప్రకటించిన బోర్డు

2లో

## 20న మోతిలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా... అవి కేసీఆర్ ఎన్నికలే

(మొదటి పేజీ తరువాయి)

నేను జగిత్యాలకు పోతే అక్కడ ఓ రైతు సోదరుడు కలిసిండు. అన్న ఎట్లున్నది పరిస్థితి అని అడిగిన. ఆ ఏముంది సార్ మూడు సార్లు రైతు బంధు ఎగ్గొట్టిండు. రూ.27 వేల కోట్లు మిగిలినయి. అందులో నుంచి 20 వేల కోట్లు ఇచ్చి రుణమాఫీ చేసినా అని డబ్బా కొట్టుకుం టున్నడు. మా పైసలు మాకే ఇచ్చి మిాదికెల్లి బాకీ ఉన్నడు.. కానీ బయటకు మాత్రం రైతు బంధు ఎగ్గొట్టిన అని చెప్పడు. రుణమాఫీ చేసినా అని చెప్పి.. అది కూడా ఊరిలో చారానా మందికి చేసిండు. బారానా మందికి కాలేదు. అగో గట్లుంది పాలనా అని ఒకే ఒక్కమాటలో రైతన్న చెబుతున్నడని అంటూ ఎద్దేవా చేశారు. ఏ యువకుడినైనా అడగండి రెండు లక్షల ఉద్యోగాలని ఊరించి పెద్ద పెద్ద మాటలు చెప్పి చివరకు మోసం చేసి గద్దెనెక్కి.. ఇంతవరకు రెండున్నర సంవత్సరాల్లో 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు స్కూటీలు, తులం బంగారం అన్నడు.. నెలకు రూ.2500 ఇస్తా అన్నడు.. అత్తకు రూ.4 వేలు, కోడలుకు రెండున్నర వేలు నోటికి ఎంతొస్తే అంత మాటలిచ్చి మహిళలను మోసం చేసిండు. కేసీఆర్ రాకముందు 200 పెన్షన్ వచ్చేది. కేసీఆర్ దాన్ని రూ.2 వేలు చేసిండు. నవంబర్‌లో అయితే రూ.2వేలు, డిసెంబర్‌లో అయితే 4 వేలు అని చెప్పిండు. ముసలోళ్లను కూడా మోసం చేసిండు. రెండు నెలలు ఇప్పటికీ పెన్షన్ ఎగ్గొట్టిండు. 28 నెలల్లో సాధించింది ఏమైనా ఉందంటే ఒకే ఒక్కటి ఢిల్లీకి పోవుడు. వచ్చుడు.. ఎక్కే విమానం.. పోయే విమానం తప్ప ఈ రాష్ట్రంలో చేసింది మాత్రం ఏమీ లేదన్నాడు. మిా ఎమ్మెల్యే గురించైతే నేను చెప్పే అవసరమే లేదు. ఆయన ఎట్లాంటోడో ఏమేం వసూళ్లు చేస్తడో నాకంటే బాగా మిాకే తెలుసు. ఆఖరికి అరటి పండ్ల బండ్లను కూడా విడిచిపెట్టడట అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. గట్లాంటోడి గురించి నేను మాట్లాడ కని.. ఒకటి మాత్రం పక్కా. మంచి రెడ్డి లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం వల్ల ఆయనకేం నష్టం కాలేదు. ఆయన బాగానే ఉన్నడు.. కానీ నష్టపోయింది ఇబ్రహీం పట్నం ప్రజలు అని గుర్తు చేస్తున్నా. మంచి నాయకుడు కేసీఆర్‌ను కోల్పోయినం. ఇబ్రహీంపట్నంలో మంచి రెడ్డి కిషన్ రెడ్డి లాంటి మంచి నాయకుడిని పోగొట్టు కున్నం. అందుకే ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకలు నా కంటే బాగా మిాకే తెలుసనన్నారు కేటీఆర్. కేసీఆర్ నాయకత్వంలో 14 వేల ఎకరాలు సేకరించి గ్రీన్ ఫార్మా సిటీ పెట్టాలని పట్టుబట్టామని అన్నారు. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్.. అంటే ప్రపంచంలోనే అత్యున్నతమైన ప్రమాణాలతో స్థానికంగా కాలుష్యమనేది లేకుండా అక్కడే బాగా చేయాలనే ఉద్దేశంతో దాదాపు 7 సంవత్సరాలు కిషన్ రెడ్డి, సబితక్క, నేను కష్టపడి చాలా మందిని ఒప్పించి మెప్పించి కొంత ఇబ్బంది పెట్టి కూడా రైతులకు మొక్కాలే.. తడ్లాండి 14 వేల ఎకరాలు సేకరించినమని చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడేం జరుగుతున్నదో చూస్తున్నామని అన్నారు.

# పూలే ఆశయాలకు కాంగ్రెస్ తూట్లు

**విద్యారంగం పూర్తిగా అస్తవ్యస్తం**

**అక్షరాస్యతలో వెనకబడుతున్న తెలంగాణ**

**కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రకటన**



**హైదరాబాద్,ఏప్రిల్ 11 :** ప్రముఖ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘనంగా నివాళులర్పించారు. అణచివేతపై తిరుగుబాటుకు కేరాఫ్ అడ్రస్.. బడుగు, బలహీన వర్గాలకు కొండంత ధైర్యం... మహాత్మా జ్యోతి రావు పూలే అని వ్యాఖ్యానించారు. ఈ మేరకు బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఏ సమాజమైతే చదువు పరంగా, ఆర్థికంగా ఎదుగుతుందో అప్పుడే ఆ సమాజం అభివృద్ధి చెందుతుందని ఆశించిడమే కాకుండా అందుకోసం చివరిదాకా కృషి చేసిన మహ నీయుడు పూలే అని కొనియాడారు. ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను అభిమానించే జ్యోతిరావు పూలే కుల వివక్షపై అలుపెరగని పోరాటం చేశారని కీర్తించారు. ఆ రోజుల్లోనే వితంతు పునర్వివాహాలు జరపడంతో పాటు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని ప్రశంసించారు. మహిళల చదువు కోసం నిరంతరం పాటుపడ్డారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం జ్యోతిరావు పూలే ఆశయాలకు, స్ఫూర్తికి భిన్నంగా పాలన కొనసాగి స్తోందని బండి సంజయ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యాశాఖ పనితీరు దారుణంగా ఉందని తెలిపారు. అక్షరాస్యతలో జాతీయ సగటు కంటే తెలంగాణ పూర్తిగా వెనుకబడి ఉండటం ఆందోళన కలిగిస్తోందని చెప్పారు. ఏళ్ల తరబడి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో లక్షలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని చెప్పుకొచ్చారు. ఆరోగ్య శ్రీ బకాయిలు ఏళ్ల తరబడి చెల్లించక పోవడంతో కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రులు ఆరోగ్య శ్రీ కార్డుపై చికిత్స చేయించుకోలేని దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వ భూములను ఎడాపెడా అమ్ముతూ భవిష్యత్తు తరాలకు గజం జాగా కూడా లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందన్నారు. ఇకనైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూలే ఆశయాలను మాటల్లో కాకుండా చేతల్లో చూపాలని బండి సంజయ్ కోరారు. పూలే దీనబంధు అనే పత్రికను స్థాపించి బీదల, కార్మికుల సమస్యలను సమాజానికి తెలిసేలా చేశారని బండి సంజయ్ కుమార్ ప్రస్తావించారు. అట్టడుగు వర్గాల్లో విజ్ఞానాన్ని నింపడానికి, పేదలను ఆదుకోవడానికి సర్వస్వం త్యాగం చేసిన మహోన్నతుడు పూలే అని చెప్పారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పూలేను గురువుగా ప్రకటించుకు న్నారంటే ఆయన గొప్పదనం ఏంటో అర్థమవుతుందని అన్నారు. సతీమణి సావిత్రీబాయి పూలేతో కలిసి విద్యా ఉద్యమాన్ని ప్రారంభించి ఏకంగా 52 పాఠశాలలను ప్రారంభించి వేలాది మంది పేదలకు అక్షర జా&ఝనాన్ని అందించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. స్వాతంత్ర్యం రాని రోజుల్లోనే నిర్బంధాలను, అణిచివేతలను తట్టుకుంటూ అణగారిన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు తెచ్చేందుకు జ్యోతి రావు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కీర్తించారు.

# పంట కొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

**సిద్దిపేట,ఏప్రిల్ 11 :** పంట కొనుగోలు చేయకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహించారు. శనివారం సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ని హరీశ్‌రావు సందర్శించారు. పొద్దు తిరుగుడు, మొక్కజొన్న ధాన్యాన్ని నాలుగు రోజుల నుంచి కొనుగోలు చేయడం లేదని హరీశ్‌రావుకి రైతులు విన్నవించారు. అన్నదాతల సమస్యలు విని అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ చిన్నచూపు చూపుతోందని ధ్వజమెత్తారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు సెంటర్‌లను ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. వెంటనే కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్‌లను అధికారులు సందర్శించాలని అన్నారు. చాలా చోట్ల కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించకపోవడంతో తక్కువ ధరకు అమ్ముకుని రైతులు నష్టపోతున్నారని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి పంట మార్పిడి చేయమని చెబుతున్నారు.. కానీ రైతులు పంట మార్పిడి చేస్తే వాటిని కొనే దిక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతోందని అయ్యారు. పలు జిల్లాల్లో వడగళ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సమయానికి రైతు బంధు ఇవ్వాలని కోరారు. బీసీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దగా చేసిందని దుయ్యబట్టారు. బీసీ డిక్లరేషన్ పేరుతో రేవంత్‌రెడ్డి బీసీలను మోసం చేశారని ఆగ్రహించారు. కేసీఆర్ హయాంలో అన్ని కుల వృత్తులను ప్రోత్సహించామని చెప్పుకొచ్చారు. బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# పారదర్శకంగానే మేడారం గద్దెల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

అవినీతి చేయలేదని స్పష్టం చేశారు. రూ.11,650లకు ఫోన్లు కొంటే.. రూ.14000వేలని ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహించారు. ఇష్టానుసారంగా ఆరోపణలు చేసే ప్రతిపక్షాలకు మంత్రి సీతక్క వార్నింగ్ ఇచ్చారు. ఏది పడితే అది మాట్లాడితే ఊరుకోం.. చట్టపరమైన చర్యలు తప్పవు. దమ్ముంటే మిా ఆరోపణలు నిరూపిం చండంటూ సవాల్ విసిరారు. ములుగులో పోషణ పక్వాడ సందడి కార్యక్రమాన్ని ప్రారంభించారు మంత్రి సీతక్క. ఈ సందర్భంగా గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. గత ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీల పరిస్థితి అత్యంత దయనీయమన్నారు సీతక్క. కరెంటు లేదు, తాగునీరు లేదు, కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12,500 అంగన్‌వాడీలకు భవనాలే లేకపోయినా నాటి పాలకులు పట్టించుకోలేదన్నారు. కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మార్పు మొదలైందదన్నారు. ఇప్పటికే రెండు వేల కొత్త అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని చెప్పారు. కేవలం పౌష్టికాహారం అందించడమే కాదు.. అంగన్‌వాడీలను సకల సౌకర్యాలతో 'ప్రీ-ప్రైమరీ స్కూల్స్'గా తీర్చిదిద్దుతుంటే.. అది ఓర్వలేక కొన్ని పార్టీలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు సీతక్క. ఇక సెల్ ఫోన్ల కొనుగోలుపై క్లారిటీ ఇస్తూ.. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగానే ఐదుగురు నిపుణులైన అధికారుల కమిటీ పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా టెండర్లు నిర్వహించామని స్పష్టం చేశారు. విమర్శలు పక్కన పెట్టి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని సీతక్క చెప్పారు.

# నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

**● అధికారికంగా ప్రకటించిన బోర్డు**




**హైదరాబాద్,ఏప్రిల్ 11 :** తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఆదివారం విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. ముఖ్యమంత్రి చేతుల మిాదుగా ఈ ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు జరగ్గా.. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు తొమ్మిదిన్నర లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. వెబ్‌సైట్‌లలో విద్యార్థులు తమ రోల్ నంబర్ ఎంటర్ చేయడం ద్వారా ఒక్క క్లిక్‌తోనే రిజల్ట్స్‌ని పొందొచ్చు. మరోవైపు, ఇంటర్ విద్యార్థులు తమ రిజల్ట్స్‌ని నేరుగా తమ వాట్సప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనే సదుపాయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ ఫలితాల కోసం మిా సేవా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా.. వాట్సప్‌లోనే పొందేలా ఏర్పాటు చేసింది. స్మార్ట్ ఫోన్‌లలో 80969 58096 నంబర్‌ను సేవ్ చేసుకొని 'హాయ్ అని టైప్ చేయడం ద్వారా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు.

# బెంగాల్లో తృణమూల్‌కు ఓటమి భయం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం భయాందోళనలకు గురవుతోందని ప్రధాని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే టీఎంసీ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలకు భద్రత కల్పిస్తామని, రాజకీయ హింసలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పూర్బ బర్ధమాన్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ.. 'పశ్చిమ బెంగాల్ నుంచి చొరబాటుదారులందరినీ తరిమేస్తాం. అలాంటి వారికి మద్దతునిచ్చి, వారు ఇక్కడ స్థిరపడటానికి సహాయపడిన వారిపై కూడా చర్యలు తీసుకుంటాం. అమాయక ప్రజలపై, రాజకీయ ప్రత్యర్థులపై దాడులకు పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతాం. అవినీతి, శాంతిభద్రతలపై శ్వేతపత్రాన్ని విడుదల చేస్తాం. ప్రతి టీఎంసీ గూండా, సిండికేట్, అవినీతిపరుడైన ఎమ్మెల్యే లేదా మంత్రిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. రాజకీయ హింసపై విచారణ జరిపేందుకు, విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఒక విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేస్తాం. ఇప్పుడు అమలు అవుతున్న పథకాలను బీజేపీ అడ్డుకోదు. మేం అధికారంలోకి వస్తే తొలి కేబినెట్ సమావేశంలోనే పశ్చిమ బెంగాల్‌లో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తాం' అని అన్నారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీలలో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

# పార్లమెంట్ ప్రాంగణంలో రాహుల్‌తో మోడీ సంభాషణ

(మొదటి పేజీ తరువాయి)

వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఇటీవల కాలంలో పలు పబ్లిక్ స్పీచ్‌లు, రాజకీయ ర్యాలీల్లో మోదీ, రాహుల్ మధ్య విమర్శలు చోటుచేసుకున్నాయి. మోదీ రాజీపడే నేత అని, మన విదేశాంగ విధానం మోదీ పర్సనల్ పాలసీగా మారిందని, ఆయన ఏమి చేయాలో ఏమి చేయకూడదో ట్రంప్ నిర్దేశిస్తుంటారని రాహుల్ విమర్శలు గుప్పించారు. రాహుల్ విమర్శలను మోదీ తిప్పికొట్టుతూ, ఆయనొక స్వయం ప్రకటిత రాజకుమారుడని చురకలు వేశారు. తాజాగా వీరిద్దరు ముచ్చటించుకోవడం ఆసక్తికర పరిణామంగా చ ఎప్పుకోవాలి.

# చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు

(మొదటి పేజీ తరువాయి)

ఇరాన్ ప్రతినిధులు కూడా ఇస్లామాబాద్ వచ్చేశారు. ఈ చర్చలు ఎలాంటి ఫలితాలను ఇస్తాయన్న దానిపై యావత్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇరాన్‌తో అమెరికా చర్చలు జరపనున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు ఇరాన్‌కు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ జలమార్గాలను బ్లాక్ చేయడం తప్ప.. ఇరాన్ దగ్గర మరో అస్త్రం లేదని అన్నారు. హోర్ముజ్ జలసంధిని తెరవాలన్నది తమ డిమాండ్ అని తేల్చి చెప్పారు. చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు చేస్తామని అన్నారు. అత్యుత్తమ ఆయుధాలతో సైన్యం ఇరాన్‌పై దాడి చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఇరాన్ బలగాలు సైనికంగా ఓడిపోయాయని అన్నారు. ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు ఉండకూడదని స్పష్టం చేశారు. ర్చల ఫలితంతో సంబంధం లేకుండా.. హోర్ముజ్ జలసంధి దానంతట అదే తెరుచుకుంటుందని, త్వరలోనే హోర్ముజ్ జలసంధి తెరుచుకునేలా చేస్తామని అన్నారు. కాగా, ఇరాన్‌తో చర్చల నేపథ్యంలో ట్రంప్ తన సొంత సోషల్ మీడియాప్లాట్ ఫామ్ ది ట్రూత్‌లో ఇరాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వరుస పోస్టులు పెడుతున్నారు. శుక్రవారం పెట్టిన ఓ పోస్టులో.. 'ఇరాన్ యుద్ధం చేసే దానికంటే.. ఫేక్ న్యూస్ మీడియాను, పబ్లిక్ రిలేషన్స్‌ను హ్యాండిల్ చేయటంలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తోంది' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# హోర్మూజ్ దాటిన మరో భారతీయ నౌక

(మొదటి పేజీ తరువాయి)

తూర్పున ఉన్న గల్ఫ్ ఆఫ్ ఒమాన్ జలాల్లో ప్రయాణిస్తోంది. ఈ నౌకలో సుమారు 20 వేల టన్నుల ఎల్‌పీజీ ఉన్నట్టు సమాచారం. మధ్యస్థాయి సరకు రవాణా సామర్థ్యం కలిగిన ఈ నౌక ముంబైలోని గ్రేట్ ఈస్టర్న్ కంపెనీకి చెందినది. మరికొన్ని రోజుల్లో ఈ నౌక భారత్‌కు చేరుకుంటుంది. గల్ఫ్‌లో ఉద్రిక్తతలు మొదలైన నాటి నుంచీ అనేక నౌకలు హోర్ముజ్‌కు పశ్చిమాన ఉన్న పర్షియన్ గల్ఫ్ జలాల్లో నిలిచిపోయాయి. జగ్ విక్రమ్‌తో పోలిస్తే రెండింతల సామర్థ్యం ఉన్న గ్యాస్ క్యారియర్లు కూడా వీటిల్లో ఉన్నాయి. ఇక ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్‌లోని భారత నౌకల్లో ఒక ఎల్‌పీజీ ట్యాంకర్, నాలుగు ముడి చమురు ట్యాంకర్లు, ఒక ఎల్ఎన్‌జీ క్యారియర్, ఒక కెమికల్ ఉత్పత్తుల ట్యాంకర్, మూడు కంటెయినర్ ట్యాంకర్లు, రెండు బల్క్ క్యారియర్లు ఉన్నాయి. వీటితో పాటు కొన్ని ట్యాంకర్లకు మరమ్మతులు జరుగుతున్నట్టు సమాచారం.

# దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

ఆమోదించకుండా కాలయాపన చేస్తోందన్నారు. తెలంగాణ గడ్డపై సామాజిక న్యాయమే లక్ష్యంగా.. ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. సీఎం రేవంత్ నాయకత్వంలో, సామాజిక స్పృహతో కూడిన పాలనను అందిస్తున్నామని అన్నారు భట్టి విక్రమార్క. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ఊపిరిగా తీసుకుని కుల వివక్ష లేని సమాజం కోసం మేము అడుగులు వేస్తున్నామన్నారు భట్టి. ఆనాడు పూలే లాంటి మహనీయులే వివక్షకు గురైనా భవిష్యత్ తరాల కోసం వారు వేసిన పునాదులే మార్గదర్శకాలన్నారు భట్టి.

# బిఆర్ఎస్‌లోకి వెళ్లి జీవన్ రెడ్డి తప్పు చేశారు

(మొదటి పేజీ తరువాయి)

బిఆర్ఎస్‌లోకి వెళ్లిన వారి గతి ఏమయ్యిందో చూశామని అన్నారు. బిఆర్ఎస్‌లో కుటుంబానికే ప్రాధాన్యమని అన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందన్నారు. ఉన్నఫలంగా ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ 100స్థానాల్లో గెలుస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. దశా, దిశా లేకుండా పదేళ్లు కేసీఆర్ పరిపాలన చేశారని, రూ.8 లక్షల కోట్లు అప్పు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తమ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని తెలిపారు. కాంట్రాక్టర్లు ఇచ్చే డబ్బులతో జేబులు నింపుకోవడంతోనే కాళేశ్వరం కూలిపోయిందని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు.

# 20న మోతిలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ



**హైదరాబాద్,ఏప్రిల్ 11** జగిత్యాల జిల్లా మోతెలో ఈ నెల 20వ తేదీన కేసీఆర్ భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ సందర్భంగా సభాస్థలని పార్టీ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే కల్వంకుట్ల సంజయ్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, తుల ఉమ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ.. ఈ నెల 20న మోతెలో కేసీఆర్ భారీ బహిరంగ సభ ఉండబోతుందని తెలిపారు. లక్షకు పైగా జనాభాకు అనుగుణంగా సభాస్థలిని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.

# జ్యోతిబా పూలే ఆశయాన్ని కొనసాగిస్తాం -- టిపివైఎఫ్



**బాలానగర్ ఏప్రిల్ 12** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ ప్రోగ్రెసి యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 199 వ జయంతి సందర్భంగా బాలానగర్ లో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన ( టిపివైఎఫ్) సభ్యులు ఈ సందర్భంగా (టిపివైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు నగేష్ సతీష్ కుమార్ మాట్లాడుతూ మొదటగా శూద్ర బాలలకు విద్య సంస్థలను స్థాపించి, మహిళలకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించి సహచరి అయినా సావిత్రి భాయి పూలేకు చదువు నేర్పించి దేశంలో మొట్ట మొదటి ఉపాధ్యాయు రాలిగా సాగౌరవంగా నిలిపారు .బాల్య వివాహాలకు, సతి సహ గమనానికి వ్యతిరేఖంగా పూలే నిరంతరం కృషి చేశారు. అనాథల కు ఆశ్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. పూలే భావాలకు విలువను ఇచ్చి జ్యోతిబా పూలే మిత్రుడు ఉస్మాన్ షేక్ తన ఇంటిలో ఆ దంపతులకు ఆశ్రయం ఇవ్వడమే గాక , తన ఖాళీ స్థలంలో పాఠశాల నడుపుకునేందుకు అవకాశం ఇచ్చి ప్రోత్సహిం చాడు. అన్న ఉస్మాన్ షేక్ చేసిన మంచి పనికి అతడి చెల్లెలు ఫాతిమా షేక్ ఎంతో సంతోషించి, తన అన్న కోరిక మేరకు ఇంట్లో నివాసానికి కావలసిన వస్తు సముదాయాన్ని, వంట సామాగ్రిని అన్నిటిని ఉచితంగా పూలే కుటుంబానికి అందుబాటులో ఉంచింది. ముస్లిం మైనారిటీ నుండి మొదటి ఉపాధ్యాయురాలిగా ఫాతిమా షేక్ ను తీర్చిదిద్దారు. మహనీయుల ఆలోచన విధానాన్ని నేటి యువతకు తెలియపరచడమే టిపివైఎఫ్ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉపాధ్యక్షులు సంతోష్ శ్రీమన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కిరాణా షాపుపై పోలీసులు దాడి, ఒకరి అరెస్ట్



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 11 :** నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తున్న కిరాణా షాపుపై పహాడీషరీఫ్ పోలీసులు మెరుపు దాడి నిర్వహించి ఓ వ్యక్తిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి భారీగా మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అక్బర్ ఫంక్షన్ హాల్‌కు ఎదురుగా ఉన్న సుభాష్ కిరాణా షాపు లో అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు పోలీసులకు నమ్మదగిన సమాచారం అందింది. దీనిపై స్పందించిన సబ్-ఇన్‌స్పెక్టర్ వి. లక్ష్మయ్య , సిబ్బంది శనివారం సదరు షాపుపై దాడి చేశారు. ఈ తనిఖీల్లో ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం నిల్వ ఉంచి విక్రయిస్తున్న కలివాల నరేష్ (50) అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సాక్షుల సమక్షంలో నిర్వహించిన ఈ సోదాల్లో మొత్తం 47 మద్యం సీసాలను (7.2 లీటర్లు) పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 12 బాటిళ్ల గుడ్ ప్రెస్టీజ్ విస్కీ (180 మి.లీ.), 20 బాటిళ్ల ఆఫీసర్స్ ఛాయిస్ విస్కీ (90 మి.లీ.), 15 బాటిళ్ల ఐ.బి విస్కీ (90 మి.లీ.), నిందితుడు నరేష్ వైన్ షాపుల నుండి మద్యాన్ని సేకరించి, అధిక లాభాల కోసం తన కిరాణా షాపు ద్వారా విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. నిందితుడిని రిమాండ్‌కు తరలించడమే కాకుండా, స్వాధీనం చేసుకున్న మద్యం నమూనాలను కెమికల్ అనాలిసిస్ నిమిత్తం ల్యాబ్‌కు పంపినట్లు పోలీసులు వెల్లడించారు.ఈ ఘటనపై తెలంగాణ ఎక్సైజ్ చట్టం (తెలంగాణ ఎక్సైజ్ యాక్ట్) సెక్షన్ 34(A) కింద క్రైమ్ నెం. 189/2026 గా కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. అక్రమ మద్యం విక్రయాలు , రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడానికి ముమ్మర తనిఖీలు కొనసాగుతాయని హెచ్చరించారు.

# అక్రమంగా తరలిస్తున్న 8 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత






**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 11 :** ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ముఠాను పహాడీషరీఫ్ పోలీసులు పట్టుకున్నారు. ఈ దాడిలో సుమారు 8 క్వింటాళ్ల (800 కిలోలు) బియ్యంతో పాటు రవాణాకు ఉపయోగిస్తున్న వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.శనివారం తెల్లవారుజామున పహాడీషరీఫ్ పోలీసులు జమా మసీద్ సమీపంలో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా వస్తున్న అశోక్ లేలాండ్ ట్రాలీ ఆటోను (నెం. టీఎస్ 13యుబి 6510) నిలిపి తనిఖీ చేయగా, అందులో 16 బస్తాల రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. ఒక్కో బస్తాలో 50 కిలోల చొప్పున మొత్తం 800 కిలోల బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడి వివరాలు నేర పద్ధతి పోలీసులు వాహన డ్రైవర్ రామ్ జీవన్ సాహ్నీ (52) ని అదుపులోకి తీసుకుని విచారించగా కీలక విషయాలు వెల్లడయ్యాయి. వాజిద్ అలియాస్ ఫయాజ్ అనే వ్యక్తి ఆదేశాల మేరకు ఈ బియ్యాన్ని తరలిస్తున్నట్లు డ్రైవర్ అంగీకరించాడు. నిందితులు రేషన్ కార్డు దారుల నుండి తక్కువ ధరకు బియ్యాన్ని సేకరించి, వాటిని పక్కదారి పట్టించి ఎక్కువ ధరకు విక్రయించి అక్రమ లాభాలు గడిస్తున్నట్లు విచారణలో తేలింది.ఈ ఘటనపై పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. బియ్యాన్ని , వాహనాన్ని పంచనామా నిర్వహించి సీజ్ చేశారు. ఈ అక్రమ వ్యాపారంలో సంబంధం ఉన్న మరో నిందితుడు ఫయాజ్ కోసం పోలీసులు గాలిస్తున్నారు.అవసరమైన నిత్యావసర వస్తువులను అక్రమంగా మళ్లించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇటువంటి అక్రమ రవాణాను అరికట్టడానికి పహాడీషరీఫ్ పోలీసులు నిరంతరం కృషి చేస్తారని ఇన్‌స్పెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# సమానత్వానికి జ్యోతిగా నిలిచిన మహాత్మా పూలే ఆశయాలు

**-- తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఘన నివాళులు**

**బాలానగర్ ఏప్రిల్ 12** సమాజంలో శతాబ్దాలుగా కొనసాగుతున్న అణచివేతలకు ఎదురొడ్డి, శూద్రులు, అట్టడుగు వర్గాలు, మహిళల విముక్తి కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ కూకట్ పల్లి కన్వీనర్ సబియా పేర్కొన్నారు. శనివారం మహాత్మా పూలే జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం ప్రశాంతి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీ నగర్‌లో పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సబియా మాట్లాడుతూ, విద్యనే సమానత్వానికి అత్యంత శక్తివంతమైన ఆయుధంగా భావించిన పూలే, అణగారిన వర్గాలకు విద్య హక్కును అందించేందుకు అహర్నిశలు కృషి చేశారని చెప్పారు. మహిళల విద్యకు మార్గం సుగమం చేసి, బాలికల పాఠశాలలను స్థాపించి, సమాజంలో



ఉన్న వివక్షలను సవాల్ చేసిన తొలి సంస్కర్తలలో ఆయన ఒకరని కొనియాడారు. అణచివేతలపై తిరుగుబాటు చేసిన ధైర్యవంతుడిగా, సామాజిక న్యాయం సాధనలో మార్గదర్శకుడిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. విద్య లేకపోతే విముక్తి లేదనే పూలే ఆలోచన నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోందని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని సబియా అన్నారు. కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూ సమానత్వ సమాజ నిర్మాణానికి పునాది వేసిన మహానేతగా పూలే చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. ఇకపోతే, ఆరోగ్య రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్లు కూడా సమాజంలో అణగారిన వర్గాలకు సేవలు అందిస్తూ పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నారని ఆమె వెల్లడించారు. ప్రజా ఆరోగ్యం, మహిళల సంక్షేమం, బాలల సంరక్షణ వంటి రంగాల్లో తమ సేవలు మరింత విస్తరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. మహాత్మా పూలే చూపిన దారిలోనే నడుస్తూ సామాజిక న్యాయం, సమానత్వం సాధన కోసం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఎల్లప్పుడూ పోరాటం కొనసాగిస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంజుల, మారుత, సోమలత, సంగీత, ఆశా వర్కర్లు, మహిళలు తదితరులు పాల్గొని పూలేకు ఘన నివాళులర్పించారు.

# బ్రైట్ కాన్సెప్ట్ స్కూల్ లో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన..

**-- సైబరక్రైమ్ అవగాహనా కార్యక్రమంలో బాలానగర్ సీఐ నరసింహారాజు**

**బాలానగర్ ఏప్రిల్ 12** నేటి బాలలే రేపటి పౌరులు.. సైబర్ నేరాల పట్ల విద్యార్థులు కూడా అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ సిఐ నరసింహారాజు పిలుపునిచ్చారు. స్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాల పై అవగాహన కల్పించడం నేటి డిజిటల్ కాలంలో చాలా ముఖ్యమని.. గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చే లింక్‌లను క్లిక్ చేయటం, వ్యక్తిగత సమాచారాన్ని (పాస్‌వర్డ్‌లు, చిరునామా) సోషల్ మీడియాలో షేర్ చేస్తే వచ్చే ఉపాద్రవాలు, వాటి పట్ల జాగ్రత్తగా ఉండడం వంటివి ముఖ్యమైన జాగ్రత్తలను బాలానగర్ సిఐ నర్సింహా రాజు విద్యార్థులకు అవగాహన కల్పించారు. శనివారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని బ్రైట్ కాన్సెప్ట్ స్కూల్ లో సైబరక్రైమ్ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, ఏదైనా అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలపాలిని ఈ కార్యక్రమం ద్వారా వివరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయ న్నారు. మొబైల్ ద్వారానే 80



శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతు న్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతు న్నారని విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎప్పుడూ బలమైన, ప్రత్యేకమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించాలని.. ఫోన్లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీయం, ఫోన్ పే, గూగుల్ పే, ఈ కేవైసీ అప్‌డేట్ వివరాలు అడిగితే చెప్పకూడదని సూచించారు. సైబర్ నేరాలకు గురైనపుడు 1930



టోల్ ఫ్రీ నెంబరుకు వెంటనే డయల్ చేసి ఫిర్యాదు చేయాలని వివరించారు. తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఈమెయిల్‌లు, మెసేజ్‌లలోని అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయకూడదని హెచ్చరించారు. ఫోటోలు, వీడియోలు, బ్యాంక్ వివరాలు వంటి వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దు.. ఆన్‌లైన్‌లో ఎవరైనా వేధించినా, భయపెట్టినా వెంటనే తల్లిదండ్రులకు లేదా పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ఎస్ఐ సరితా రెడ్డి, స్కూల్ కరెస్పాండంట్ వినోద్ కుమార్, టీచర్స్, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ ఈ-సిగరెట్ల రాకెట్ గుట్టురట్టు

**పోలీసులు అదుపులో ఎలక్ట్రానిక్ సిగరెట్లను అక్రమంగా విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులు.**

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ,ఏప్రిల్ 11 :** అక్రమ ఈ-సిగరెట్ల రాకెట్ గుట్టురట్టు చేశారు. నిషేధిత ఎలక్ట్రానిక్ సిగరెట్లను అక్రమంగా విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను నాంపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల ప్రకారం.... అత్తాపూర్, ఉప్పరపల్లి కి చెందిన వినీత్ మంత్రి (33), అఘాపురా, నాంపల్లి కి చెందిన మొహమ్మద్ అస్జాద్ రజా ఏ అర్హాన్ (30) కలిసి వాట్సాప్ , టెలిగ్రామ్ గ్రూపులను సృష్టించి వినియోగదారులతో సంప్రదింపులు జరిపేవారు. సోషల్ మీడియా గ్రూపుల ద్వారా స్టాక్ వివరాలను పంపి ఆర్డర్లు స్వీకరించేవారు. ఫోన్ పే (నెం. 9700975150) ద్వారా నగదు స్వీకరించేవారు.కమిషనర్స్ టాస్క్ ఫోర్స్ (ఖైరతాబాద్ జోన్) బృందం, నాంపల్లి పోలీసులతో సమన్వయం చేసుకుని విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ బృందం నాంపల్లి



పోలీస్ స్టేషన్ పరిధిలోని బజార్‌ఘాట్, 'ఏ' బ్యాటరీ లైన్ సమీపంలో నిఘా ఉంచింది. ఈ ఆపరేషన్ సమయంలో ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నారు. మొహమ్మద్ అస్జాద్ రజా అలియాస్ అర్హాన్ వినీత్ మంత్రి ఆదేశాల మేరకు ఈ నిషేధిత సరుకును స్వీకరించడానికి వచ్చి పట్టుబడ్డాడు. మొహమ్మద్ అహ్మద్ ద్విచక్ర వాహనం (నెం. టీఎస్ 13డి-9717)పై 180 నిషేధిత ఈ-సిగరెట్లను సరఫరా చేస్తుండగా పట్టుబడ్డాడు.నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు అత్తాపూర్, ఉప్పరపల్లి లోని వినీత్ మంత్రి నివాసంపై దాడి చేశారు. అతనిని అరెస్ట్ చేయడంతో పాటు, అతని వద్ద నుండి భారీ మొత్తంలో నిషేధిత ఈ-సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఆర్డర్ చేసిన వస్తువులను రాపిడో,పోర్టర్ వంటి డెలివరీ సర్వీసుల ద్వారా పంపేవారు.ఢిల్లీకి చెందిన అంకిత్ అనే వ్యక్తి నుండి పార్శిల్ సర్వీస్ ద్వారా వీరు ఈ సరుకును భారీగా కొనుగోలు చేస్తున్నట్లు తేలింది. మార్కెట్ విలువ సుమారు రూ.34,03,300 లు గల 999 ఎలక్ట్రానిక్ సిగరెట్లు (వివిధ బ్రాండ్లు), బర్గ్మాన్ ద్విచక్ర వాహనం, 04 మొబైల్ ఫోన్లు , ప్యాకింగ్ కవర్లు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ పర్యవేక్షణలో, ఖైరతాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ పి. రాఘవేందర్, ఎస్.ఐ. ఏ. కృష్ణ , నాంపల్లి పోలీస్ సిబ్బంది ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. నిందితులను తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.

# మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం




**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 11 :** హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, గోల్కొండ జోన్ పరిధిలోని మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం తెల్లవారుజామున 06:00 గంటల నుండి 08:00 గంటల వరకు 'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం' (నేర నియంత్రణ తనిఖీలు) నిర్వహించారు. ఈ కార్యక్రమం గోల్కొండ జోన్ డి.సి.పి. జి. చంద్ర మోహన్ పర్యవేక్షణలో, అడిషనల్ డి.సి.పి. బి. కృష్ణ గౌడ్, గోషామహల్ ఏ.సి.పి. ఎస్. సుదర్శన్, కుల్సుంపురా ఏ.సి.పి. వి. తిరుపతి, మంగళ్‌హాట్ ఇన్ స్పెక్టర్ ఎస్. రాఘవేంద్ర, అడిషనల్ ఇన్ స్పెక్టర్ పి. మహేందర్ , గోల్కొండ జోన్ పరిధిలోని ఎస్.హెచ్.ఓ.లు, సి.ఏ.ఆర్. హెడ్ క్వార్టర్స్ సిబ్బందితో కలిపి మొత్తం 184 మంది వివిధ హోదాల పోలీస్ అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు. మంగళ్‌హాట్ పోలీస్



స్టేషన్ పరిధిలోని జుమ్రాత్ బజార్‌లోని లాలాభవన్ నుండి రాహుల్ ఫుట్‌వేర్ వరకు, లాలాభవన్ నుండి కున్నా పాన్ షాప్ వరకు, లాలా తాలీమ్ నుండి టక్కర్‌వాడి వరకు , బుధే బాబా హనుమాన్ దేవాలయం నుండి టక్కర్‌వాడి , లోయర్ ధూల్‌పేట్ పరిసర ప్రాంతాలను ముమ్మరంగా ఇండ్ల సోదాలు , ధృవీకరణలు చేపట్టారు తనిఖీల సమయంలో సరైన పత్రాలు లేని , నిబంధనలకు విరుద్ధంగా ఉన్న28 ద్విచక్ర వాహనాలు, సుమారు 49.4 లీటర్ల విస్కీ , బీరు సీసాలు, కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు (ఖాళీ) 22, డొమెస్టిక్ (గృహ అవసరాల) గ్యాస్ సిలిండర్లు 12, చిన్న గ్యాస్ సిలిండర్లు 79, ఈ కార్యక్రమం అత్యంత క్రమశిక్షణతో, ప్రజల శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా నిర్వహించబడింది. సామాన్య పౌరులలో భద్రతా భావాన్ని పెంపొందించడం, అసాంఘిక శక్తులపై నిఘా ఉంచడం , నేరస్తులలో భయాన్ని కలిగించడమే ఈ తనిఖీల ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు.





న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మైక్రో ఫైనాన్స్ పేరుతో రూ.10 కోట్ల మోసం సింగర్ మంగ్లీపై కేసు నమోదు

**హైదరాబాద్ :**సినీ గాయకురాలు మంగ్లీతో పాటు మరో నలుగురిపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అధిక లాభాల మైక్రో ఫైనాన్స్ పేరుతో రూ.10 కోట్లు మోసం చేసినట్లు ఓ న్యాయవాది ఫిర్యాదు చేశారు. మంగ్లీతో పాటు ఆమె సోదరుడు, మరో ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిర్యాదులో తనకు ప్రాణహాని ఉందని న్యాయవాది సుబ్బారావు పేర్కొన్నారు. దీంతో మొత్తం ఐదుగురిని బీఎన్ఎస్ సెక్షన్ 351(2), 352 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పెట్టుబడుల పేరిట రూ.10 కోట్ల మోసం : మైక్రో ఫైనాన్స్ పథకాలలో పెట్టుబడులు పెట్టిస్తామని నమ్మించి రమావత్? మధుపాల్? అలియాస్? భరత్? చౌహాన్?, శైలజా చౌహాన్, శివ (మంగ్లీ సోదరుడు), మంగ్లీ కలిసి సుమారు రూ.9.5 నుంచి రూ.10 కోట్ల వరకు సేకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నిధులను "గోకులానందన ఇన్‌ఫ్రా ఇండియా



ప్రైవేట్ లిమిటెడ్ పేరిట ఇంపోర్ట్-ఎక్స్‌పోర్ట్ రియల్ ఎస్టేట్, ట్రేడింగ్ వ్యాపారాల్లో పెట్టుబడి పెడతామని బాధితులను నమ్మించారు. ఈ నేపథ్యంలోనే హేమకాంత్ రెడ్డి, మధుసూదన్? రెడ్డి, తిరుమల్ తదితరులు భారీ మొత్తంలో పెట్టుబడులు పెట్టి మోసపోయినట్లు తెలుస్తోంది.మంగ్లీ డబ్బు ఆఫర్ చేసినట్లు ఆరోపణలు : ఈ మేరకు బాధితులు తార్నాకలోని విజయపురి కాలనీకి చెందిన న్యాయవాది సింగపోగు సుబ్బారావును సంప్రదించారు. దీనిపై సింగర్? మంగ్లీని సంప్రదించగా, ఆమె అనుచితంగా మాట్లాడినట్లు ఫిర్యాదులో తెలిపారు. అంతేకాదు ఈ కేసులో ఆమెను, తన సోదరుడు శివను చేర్చవద్దని మంగ్లీ ఆ న్యాయవాదికి డబ్బు ఆఫర్? చేసినట్లు ఆరోపించారు. ఆ తర్వాత దర్శకుడు వేణు ఊడుగుల, అడ్వకేట్ పూజారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పంజాగుట్టలో సమావేశం ఏర్పాటు చేశారు.న్యాయవ్యాది సుబ్బారావుకు ప్రాణహాని : మంగ్లీ, వేణు, పూజారి నాగేశ్వర రావు, సంగీత దర్శకుడు సురేశ్ బొబ్బిలి తదితరులు కేసు వేయవద్దని, అలాగే మీడియా వీడియోలు తొలగించాలని ఒత్తిడి తెచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సమావేశం ముగిసే సమయంలో వేణు ఊడుగుల బెదిరించగా, మంగ్లీ అసభ్య పదజాలంతో దూషించి హత్య చేస్తామని బెదిరించినట్లు సుబ్బారావు ఆరోపించారు. అదే విధంగా రమావత్ మధు, శివ ఫోన్? చేసి బెదిరించినట్లు తెలిపారు. దీంతో తనకు ప్రాణహాని ఉందని సుబ్బారావు పోలీసులను ఆశ్రయించగా, బీఎన్ఎస్ సెక్షన్ 351(2), 352 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# గజ్వేల్ రింగ్ రోడ్డు పనులపై ప్రభుత్వం చొరవ తీసుకోవాలి

**సిద్దిపేట జిల్లా:** గజ్వేల్ అభివృద్ధికి ఈ రింగ్ రోడ్డు కీలకమైనదని..నిలిచిపోయిన పనులను వెంటనే పూర్తి చేసేలా సీఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు శనివారం గజ్వేల్ పట్టణంలో అసంపూర్తిగా ఉన్న రింగ్ రోడ్డును రఘునందన్ రావు పరిశీలించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల నర్మెట్టకు వచ్చినప్పుడు అసంపూర్తిగా ఉన్నా గజ్వేల్ రింగ్ రోడ్డు వ్యవహారం గురించి వివరించానని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లినప్పుడు పరిష్కరిస్తామని సభ వేదికగా చెప్పారని ప్రస్తావించారు.రింగ్ రోడ్డు పూర్తి కావడానికి 151 మీటర్ల భూ సేకరణ పెండింగ్‌లో ఉందని వెల్లడించారు. ఒక రైతుని పిలిచి ఒప్పించడంలో జిల్లా రెవెన్యూ యంత్రాంగం అంతా కూడా నిర్లక్ష్యంగా ఉన్నారని మండిప



డ్డారు. రింగ్ రోడ్డు వ్యవహారంలో సమస్య ఎక్కడ ఉందో తెలుసుకోవడానికి తానే స్వయంగా వచ్చి పరిశీలించానని తెలిపారు. జిల్లా ఎంపీగా భూమి ఇచ్చే రైతుతో మాట్లాడి ఈ పనులపై చొరవ తీసుకుంటానని అన్నారు. ఒక వేళ రైతు భూమి ఇచ్చే వ్యవహారంలో అంగీకరించని పక్షంలో చట్టప్రకారం చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తానని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా 'అరైవ్-అలైవ్' రోడ్డు భద్రతా కార్యక్రమాలు



**హైదరాబాద్, ఏప్రిల్ 11 :** రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 'అరైవ్-అలైవ్' కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి (వ్యాఖ్యానించారు. ప్రభుత్వంలో ఉన్న అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈనెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు 'అరైవ్-అలైవ్' కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ రోడ్డు ప్రమాదాలు మన దేశంలోనే జరుగుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, రోడ్డు వెంట ఉన్న వారు ఎక్కువ సంఖ్యలో మృతిచెం దుతున్నారని తెలిపారు.ప్రజా సంక్షేమం, భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు అమలు చేస్తోందని డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. గ్రామాల్లో ఉన్న ఎంపీటీసీలు, సర్పంచ్‌ల నుంచి సీఎం వరకు ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో రోడ్ సేఫ్టీ కమిటీని 8 నుంచి 9 మందితో ఏర్పాటు చేయాలని, దానిలో విరమణ పొందిన ఉద్యోగులు, మహిళలు, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు ఉండేలా చూడాలని సూచించారు. ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అన్ని సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవ చేయాలని డీజీపీ శివధర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# చనిపోయిన కానిస్టేబుళ్ల వివరాలతో జీతాలు డ్రా - కరీంనగర్‌లో రూ. 1.40 కోట్ల స్కామ్

**కరీంనగర్ :**పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. పోలీస్ శాఖలో పనిచేసి మరణించిన ఉద్యోగుల వివరాలను అడ్డు పెట్టుకుని, నకిలీ అకౌంట్ల ద్వారా సుమారు రూ.1 కోటి 40 లక్షలు ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసినట్లు విచారణలో తేలింది. ఈ అక్రమాలకు సంబంధించి ఏసీపీ టాస్క్ ఫోర్స్ వాసాల సతీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ ×-టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ముఖ్య నిందితుడు హెడ్ కానిస్టేబుల్ రామ్మోహన్, అతనికి సహకరించిన రిటైర్డ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వై.వి. ముని రామయ్య, నకిలీ ఖాతాల సృష్టించడంలో భాగస్వాములైన ముగ్గురు ప్రైవేట్ వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు కరీంనగర్ సీపీ గౌస్ ఆలం తెలిపారు. ప్రభుత్వ ఖజానాకు నష్టం చేకూర్చినా, విధి నిర్వహణలో అవకతవకలకు పాల్పడినా శాఖాపరంగా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.పక్కాగా ప్లాన్ చేశారు : కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సంచలనం సృష్టించిన జీతాన కుంభకోణంలో ముగ్గురు ప్రైవేటు వ్యక్తులు లావుడియా రవి వాచ్ మెన్, చుక్కా గంగరాజు ప్రైవేటు డ్రైవర్, శంకర్ నామతాబాద్ మటన్ షాప్?



కీపర్‌లపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు.కరీంనగర్ పోలీస్ కమిషనరరేట్ సీపీవో కార్యాలయంలోని పే సెక్షన్?లో గతంలో పని చేసిన నీలం రామ్మోహన్ హెడ్ కానిస్టేబుల్, ఇప్పుడు చిగురుమామిడి పోలీస స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఆయన విధులో భాగంగా గతంలో మరణించిన ముగ్గురు పోలీస కానిస్టేబుళ్ల సి.హెచ్. రవీందర్, కె. గంగస్వామి, కె. రవి పేర్లతో ఎంప్లాయ్ ఐడీలను సేకరించాడు.నాలుగేళ్లుగా నకిలీ ఖాతాలో డబ్బు జమ : ఆ తర్వాత వీరి పేర్లకు బదులుగా ఆ ముగ్గురు ప్రైవేటు వ్యక్తుల పేర్లతో కరీంనగర్‌లోని భగత్ నగం, బొమ్మకల్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ బ్రాంచీలలో నకిలీ అకౌంట్లను సృష్టించాడు. దానికి సొంత ఈ-మెయిల్ ఐడీల, ఫోన్ నంబర్లను లింక్ చేశారు. జూన్ 2022 నుంచి మార్చి 2026 వరకు వీరి ఖాతాల్లో ప్రతి నెలా నిబంధనలకు విరుద్ధంగా జమ అవుతూ వస్తుంది. ఇటీవల ఆడిటింగ్?లో ఈ విషయం బయటపడింది. దర్యాప్తు జరిపిన అధికారులు నిందితులను అరెస్ట్ చేశారు.ఈ నేపథ్యంలో పోలీసు అధికారులు ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదని, అక్రమాలకు పాల్పడి పట్టుబడితే వారిపై కఠినమైన క్రమశిక్షణ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హెచ్చరించారు. ప్రభుత్వ ఖజానాకు నష్టం చేసిన లేదా విధి నిర్వహణలో ఏవైనా అవకతవకలకు పాల్పడినా పోలీస్ శాఖలో ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ పారదర్శకంగా, జవాబుదారీతనంలో విధులు నిర్వహించాలని ఆదేశించారు.''కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో హెడ్ కానిస్టేబుల్ రామ్మోహన్, ఇక్కడ పనిచేసిన రిటైర్డ్ ఆఫీసర్ మని రామయ్య మిగతా ముగ్గురు ప్రైవేట్ వ్యక్తులు మొత్తం ఐదుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగింది. దీనిలో ముఖ్యంగా మరణించిన పోలీస్ కానిస్టేబుల్ ఐడీలను ఉపయోగించుకొని వాళ్లను రెగ్యూలర్ ఎంప్లైయిలా చూయించారు. ఐఎఫ్ఎమ్ ఐఎస్ పోర్టల్‌లో జూన్ 2022 నుంచి శాలరీ క్లైమ్ చేసుకున్నారు. ఒక్క అకౌంట్లో నుంచి రూ.53 లక్షలు, మరో అకౌంట్లో నుంచి రూ.39 లక్షల 79 వేలు మొత్తం రూ.1,40,18,338 శాలరీ క్లైమ్ చేయడం జరిగింది. ఈ శాలరీ ఏ అకౌంట్లో క్రెడిట్ అవుతోందని వెరీ ఫై చేశాము. ముగ్గురు ప్రైవేటు వ్యక్తుల అకౌంట్లోకి పోలీస్ శాలరీ ఎందుకు పోతుందని విచారణ చేశాం. వీరు ఈ-మెయిల్ ఐడీలు, మొబైల్ నంబర్‌ను ఆ అకౌంట్లను లింక్ చేసినట్లు తేలింది" - గౌస్ ఆలం, కరీంనగర్ సీపీ

# హైదరాబాద్‌లో మరో కొత్త సైబర్ మోసం.. ప్రజలకు హెచ్చరిక



**హైదరాబాద్, ఏప్రిల్ 11 :** హైదరాబాద్ నగరంలో సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయని హైదరాబాద్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. వాటర్ బోర్డు బిల్లుల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, వారి వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను దోచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ మోసాలు ముఖ్యంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు పేరుతో జరుగుతున్నట్లు గుర్తించామని అన్నారు. ఈ మేరకు సీపీ సజ్జనార్ సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ఓ ట్వీట్ పెట్టారు.సైబర్ కేటుగాళ్ల వలలో చిక్కుకోవద్దు..మీ నీటి కనెక్షన్ కట్చస్తామంటూ వచ్చే ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌లతో భయపడవద్దని అన్నారు. సైబర్ కేటుగాళ్లు పన్నే వలలో చిక్కుకోవద్దని చెప్పారు. వాటర్ బోర్డు పేరుతో జరుగుతున్న ఈ కొత్త సైబర్ మోసాలు ప్రజలను లక్ష్యంగా చేసుకుంటారని తెలిపారు. ప్రజల భయాన్ని ఉపయోగించి వ్యక్తిగత సమాచారం, డబ్బును దోచుకునే ఈ తరహా స్కామ్‌లపై అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరమని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా తమ కష్టార్జితాన్ని రక్షించుకోవచ్చని పోలీసులు పేర్కొన్నారు.మోసగాళ్ల కొత్త పద్ధతి..సైబర్ నేరగాళ్లు ముందుగా వినియోగదారులకు ఫోన్ చేసి, 'మీ వాటర్ బిల్లు బకాయి ఉందని, వెంటనే చెల్లించకపోతే కనెక్షన్ కట్ చేస్తాం' అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని పోలీసులు తెలిపారు. ఈ విధంగా ప్రజల్లో భయాన్ని సృష్టించి, ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ఆ తర్వాత 'అనే పేరుతో ఒక అనుమానాస్పద లింక్‌ను పంపి, దాన్ని డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేయాలని సూచిస్తున్నారని చెప్పారు. ఇది అసలు అధికారిక యాప్ కాకుండా మాల్వేర్‌తో కూడిన ఫేక్ ఞాఖ ఫైల్ అని పోలీసులు హెచ్చరించారు.ఈ ఫేక్ ఫైల్‌ను ఇన్‌స్టాల్ చేసిన వెంటనే మొబైల్ ఫోన్‌పై పూర్తి నియంత్రణ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. దీంతో వారు ఫోన్ కాల్స్‌ను డైవర్ట్ చేయగలరని, మెసేజ్‌లు, ను చదవగలరని, బ్యాంకింగ్ యాప్‌లను గమనించాలన్నారు. యూజర్ తెలియకుండానే ట్రాన్సాక్షన్లు చేయగలరని చెప్పారు. ఈ విధంగా క్షణాల్లో బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేసే ప్రమాదం ఉందని పోలీసులు హెచ్చరించారు.అధికారుల హెచ్చరికలు..నగర పాలక సంస్థలు, సైబర్ సెక్యూరిటీ నిపుణులు ప్రజలకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపే ఏ ఫైల్‌ను కూడా ఇన్‌స్టాల్ చేయకూడదని స్పష్టం చేశారు. ప్రజలు తమ నీటి బిల్లులను కేవలం అధికారిక వెబ్‌సైట్ లేదా అధికారిక మొబైల్ యాప్‌ల ద్వారానే చెల్లించాలని సూచించారు. అలాగే అనుమానాస్పద ఫోన్ కాల్స్ వస్తే వెంటనే స్పందించకుండా అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.సైబర్ మోసల నుంచి రక్షణ చర్యలు..ఈ తరహా మోసాల నుంచి రక్షణ పొందడానికి పోలీసులు కొన్ని ముఖ్య సూచనలు చేశారు. అనుమానాస్పద ఫైళ్లు డౌన్‌లోడ్ చేయవద్దని అన్నారు. తెలియని లింకులు క్లిక్ చేయవద్దని చెప్పారు. ఎవరికీ షేర్ చేయవద్దని.. అధికారిక యాప్‌లు మాత్రమే ఉపయోగించాలని.. ఫోన్‌లో యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్ ఉంచాలని పోలీసులు సూచించారు.ఒకవేళ మోసపోతే ఏం చేయాలి..?ఒకవేళ పొరపాటున లింక్ క్లిక్ చేసినా లేదా డబ్బులు పోగొట్టుకున్నా సెకను కూడా ఆలస్యం చేయకుండా ఈ చర్యలు తీసుకోవాలని పోలీసులు సూచించారు.వెంటనే ఫిర్యాదు చేయండి: జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కి కాల్ చేయాలని అన్నారు.ఆన్‌లైన్ ఫిర్యాదు:బ్యాంక్ అప్రమత్తత: వెంటనే మీ బ్యాంక్ కస్టమర్ కేర్‌కు ఫోన్ చేసి మీ ఖాతాను లేదా కార్డులను బ్లాక్ చేయించాలని పోలీసులు సూచించారు.

# హైకోర్టు స్టే.. అమీన్‌పూర్‌లో నిలిచిపోయిన హైడ్రా భారీ ఆపరేషన్

**సంగారెడ్డి జిల్లా :**అమీన్‌పూర్ మండలం ఐలాపూర్‌లో హైడ్రా చేపట్టిన ఆపరేషన్‌కు తెలంగాణ హైకోర్టు బ్రేకులు వేసింది. కూల్చివేతలపై బాధితులు హైకోర్టును ఆశ్రయించడంతో నిలిపివేయాలని స్టే విధించింది. దీంతో హైడ్రా కూల్చివేతలను నిలిపివేసింది. ప్రభుత్వ భూముల పరిరక్షణే ధ్యేయంగా హైడ్రా ముందుకు సాగుతోంది. తాజాగా, సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్ చేపట్టింది. పోలీసు బందోబస్తు మధ్య రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో ఈ ఆపరేషన్‌ను హైడ్రా నిర్వహిస్తోంది. కోర్టు స్టే విధించినా.. ఓ గెస్ట్ హౌస్‌తో పాటు, ఆరు అంతస్తుల భవనాన్ని నిర్మించడంతో దానిని హైడ్రా కూల్చివేస్తోంది. ఐలాపూర్‌లో మొత్తం 1,263 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా.. చాలా మంది ఆ స్థలంలో ఇళ్లు కట్టుకున్నారు. వాటికి జోలికి వెళ్లకుండా మిగిలి ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడేందుకు రంగంలోకి దిగింది. 863 ఎకరాల భూమి ఉండగా.. వాటి విలువ రూ.15 వేల కోట్లకుపైగా ఉంటుందని అంచనా. 1998 నుంచి కోర్టు ఉత్తర్వులు కొనసాగుతున్నా వాటిని పట్టించుకోకుండా గెస్ట్‌హౌస్, ఎలాంటి అనుమతులు లేకుండా 6 అంతస్తుల



భవనం నిర్మించారు. తాజాగా, వాటిని హైడ్రా అధికారులు కూల్చివేస్తున్నారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. క్రిస్టల్ డెవలపర్స్ నిర్మించిన అపార్ట్‌మెంట్ ప్రభుత్వ భూమిని కబ్జా చేసినట్లు అధికారులు నిర్ధారించారు. అపార్ట్‌మెంట్‌లోని నివాసాలను ముందగా ఖాళీచేయించిన అధికారులు.. అధికారులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో స్థానికులు, హైడ్రా సిబ్బందికి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ముందుజాగ్రత్త చర్యలు తీసుకుని, పోలీసులను భారీగా మోహరించారు. అడ్డుకోవడానికి ప్రయత్నించిన ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతలు కొనసాగుతుండగా... హైకోర్టు ఉత్తర్వులు ఇవ్వడంతో నిలిచిపోయాయి.

# ఓఎస్డీగా ఉన్న రిటైర్డ్ అధికారి అవినీతికి అంతే లేదు

**హైదరాబాద్:** తెలంగాణలో నీళ్లు, నిధులు నియామకాల్లో అన్యాయం జరుగుతోందని.. ఆంధ్రా నుంచి వచ్చి రావడంతోనే ఓ అధికారికి ఎక్సైజ్ శాఖ కమిషనర్ పదవి ఇచ్చారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రా అధికారులకు కీలక పోస్టింగ్స్ ఇచ్చి తెలంగాణ అధికారులను అవమానిస్తున్నారు. ఆ ఆంధ్రా అధికారి తీరు వల్ల తెలంగాణ అధికారుల ఆరోగ్యాలు పాడవుతున్నాయి. ఆ ఆంధ్రా అధికారి తిట్ల దండకంతో తెలంగాణ ఉద్యోగులకు గుండె పోట్లు వస్తున్నాయి. బీసీ, ఎస్సీ , ఎస్టీలను కులం పేరుతో ఆ అధికారి దూషిస్తున్నాడు.సోమిరెడ్డి అనే సిన్సియర్ అధికారి ఆ ఆంధ్రా అధికారి తిట్లకు కుప్ప కూలిపోయారు..ఆయన ఇప్పుడు కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రిజ్వి అనే అధికారి ఇప్పటికే ఈ ప్రభుత్వం తీరుతో బలవంతంగా పదవీవిరమణ తీసు కున్నారు. ఎక్సైజ్ శాఖ మంత్రి దగ్గర ఓఎస్డీగా ఉన్న రిటైర్డ్ అధికారి అవినీతికి అంతే లేదు. కూకట్ పల్లిలో ఓ వైన్ షాప్‌లో ఆంధ్రా మద్యం దొరికింది. ఆంధ్రా మద్యం తెలంగాణలోకి ఎలా వచ్చింది..? ఆ మద్యాన్ని పట్టుకుని కొంత ఫైన్ వేసి లక్షల్లో లంచం తీసుకున్నారు.. ఈ లంచం నేరుగా మంత్రి ఓఎస్డీకే వెళ్లింది. కోకొల్లలుగా జరుగుతున్నాయి. ఈ అవినీతి ఇట్లా ఉంటె ఆంధ్రా అధికారుల పెత్తనం మరో వైపు తెలంగాణ ఉద్యోగుల పట్ల శాపంలా మారుతోందన్నారు.

# నారీ శక్తి వందనం బిల్లుతో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 11:** పార్లమెంట్‌లో నారీ శక్తి వందనం బిల్లును ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 16వ తేదీన ప్రవేశ పెట్టనున్నారని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ వ్యాఖ్యానించారు. ఎన్నో ఏళ్లుగా ఈ బిల్లు కోసం మహిళలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఈ బిల్లు అమలైతే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ దక్కుతుందని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంట్‌లో ప్రత్యేక సమావేశాలు పెట్టారని.. ఈనెల 16, 17, 18 తేదీల్లో సెషన్ జరగనుందని వెల్లడించారు. (శనివారం) హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఎంపీ డీకే అరుణ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌తో సహా అనేక పార్టీలు మహిళా బిల్లును వ్యతిరేకించాయని తెలిపారు. గతంలో చాలామంది ఈ బిల్లు తేవాలని చూశారు.. తప్ప ఎవరి వల్ల అది సాధ్యమవ్వలేదని.. కానీ మోదీ



ఈ బిల్లును సుసాధ్యం చేయనున్నారని అన్నారు. చట్టం చేయడమే కాదని.. అమలు చేయడం పైనా కసరత్తు జరుగుతోందని చెప్పారు. పార్టీకలతీతంగా ఈ బిల్లుకు మద్దతు పలకాలని సూచించారు.మహిళ బిల్లు కొత్త శకానికి నాంది పలకనుంది..2029 ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా చూడాలని ఎంపీ డీకే అరుణ కోరారు. ఇది ఒక చట్టం కాదని.. కోట్లాది మంది మహిళల ఆశ, ఆశయమని ఉద్ఘాటించారు. చట్టానికి ఆమోదం తెలిపితే కొత్త శకానికి నాంది పలకనుందని వ్యాఖ్యానిం చారు. తెలంగాణ నుంచి పార్లమెంట్‌లో ప్రస్తుతం ఇద్దరు మహిళలమే ప్రాతినిధ్యం వహిస్తున్నామని వివరించారు. ఈ బిల్లు అమలైతే స్థానాలు పెరుగుతాయని చెప్పుకొచ్చా రు. డీ లిమిటేషన్ కూడా పూర్తయితే తెలంగాణ నుంచి 9 మంది మహిళలు పార్లమెంట్‌లో అడుగు పెడతారని తెలిపారు. తెలంగాణలో మొత్తం అసెంబ్లీ స్థానాలు 180 వరకు పెరుగుతాయని.. అంటే 60 మంది మహిళలు అసెంబ్లీలో ఉంటారని ప్రస్తావించారు.ఎస్సీ, ఎస్టీలకు కూడా మంచి అవకాశాలు రానున్నాయని వివరించారు. ఇది తాత్కాలికం కాదని.. మూడు టర్మ్‌ల వరకు ఈ రిజర్వేషన్లు కొనసాగుతాయని వెల్లడించారు.మహిళలు రాజకీయాల్లోకి రావాలి.మహిళలు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని ఎంపీ డీకే అరుణ ఆకాంక్షించారు. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళ.. ఇప్పుడు అన్ని రంగాల్లో రాణిస్తోందని ఉద్ఘాటించారు. చట్టసభల్లో కూడా మహిళలు ఉంటే ఆయా ప్రాంతాలు, రాష్ట్రాల్లో వారికి ఇచ్చిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారని తెలిపారు. ఆర్థిక, విద్య, ఉపాధి వంటి అన్ని రంగాల్లో తమ మార్క్ చూపిస్తారని వివరించారు. భారత ఖ్యాతిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తారన్నారు. ఈ బిల్లును అడ్డుకోవాలనే ఆలోచనను మార్చుకోవాలని చెప్పారు. మహిళలకు గౌరవాన్ని పెంచాలని సూచించారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యానికి ఎంతో సమయం లేదని.. కానీ మహిళా శక్తికి రాజకీయవివరించారు. డీకే అరుణ పేర్కొన్నారు.

# చట్టాలు, న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగింది



**విశాఖపట్నం, ఏప్రిల్ 11 :** చట్టాలు, న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగిందని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. పబ్లిక్ ప్రాసిక్యూషన్ అంటే ఒక గౌరవమని ఉద్ఘాటించారు. పోక్సో కేసుల్లో బెయిల్ రాకుండానే శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థ సమన్వయంతో పని చేస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. (శనివారం) విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ ప్రాసిక్యూషన్ విభాగం ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, బానిస కార్మిక వ్యవస్థ (రద్దు) చట్టం, 1976పై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు.900 మంది పిల్లలను రక్షించాం.ఈ వర్క్‌షాప్‌కు ముఖ్యఅతిథిగా హోంమంత్రి అనిత, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ రామకోటేశ్వరరావు, 200 మంది ప్రాసిక్యూషన్ అధికారులు పాల్గొన్నారు. వివిధ కేసుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌ను సత్కరించారు. అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడారు. సమాజానికి ఉపయోగపడేది ఈ వర్క్‌షాప్ అని చెప్పుకొచ్చారు. ఆపరేషన్ ట్రేస్‌లో భాగంగా 900 మంది పిల్లలను రక్షించామని వివరించారు. వివిధ దేశాల్లో చిక్కుకున్న180 మందిని కూడా రక్షించామని తెలిపారు. పోలీస్ శాఖలో కూడా నూతన టెక్నాలజీతో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. పోలీస్ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ పటిష్ఠంగా ఉంటేనే.. ప్రజాస్వామ్యం పటిష్ఠంగా

# మీడియా రంగంలోకి విజయసాయిరెడ్డి.. తెలుగు న్యూస్ ఛానల్, మూడు భాషల్లో డిజిటల్ ప్లాట్‌ఫామ్ లాంఛ్

రాజకీయాలకు గుడ్ బై చెప్పిన మాజీ ఎంపీ విజసాయిరెడ్డి కీలక ప్రకటన చేశారు. త్వరలోనే తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషలలో వార్తలు అందించేందుకు.. డిజిటల్ మీడియా రంగంలోకి అడుగుపెట్టబోతున్నట్లు ప్రకటించారు. తాము ప్రారంభించబోయే ఈ న్యూస్ ప్లాట్‌ఫామ్ నిష్పక్షపాతంగా, సమతుల్యంగా, వాస్తవాలకు కట్టుబడి ఉంటుందన్నారు. ప్రజల గొంతుకను వినిపిస్తూ.. సామాన్యులు, మహిళలు, యువత, రైతులు, కార్మికులు, అణగారిన వర్గాలకు సంబంధించిన సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యమన్నారు. తాము ప్రారంభించే మీడియా సంస్థ స్వతంత్రంగా ఉంటుందని. ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా ఉండదన్నారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్ లాంఛ్ చేసిన తర్వాత తెలుగులో శాటిలైట్ న్యూస్ కూడా అదే విజన్, వాల్యూస్‌తో ప్రారంభిస్తామన్నారు. ఈ మీడియా సంస్థలకు సంబంధించి పేరును త్వరలో ప్రకటిస్తానంటూ విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు.విజయసాయిరెడ్డి



గతంలో చార్టెడ్ అకౌంటెంట్‌గా ఉన్నారు.. ఆయన వైఎస్సార్‌సీపీలో చేరి 2016లో రాజ్యసభ ఎంపీ అయ్యారు. మళ్లీ రెండోసారి 2022లో ఎంపీగా పదవి దక్కింది. అయితే విజయసాయి రెడ్డి అనూహ్యంగా గతేడాది జనవరిలో తన రాజ్యసభ పదవీకాలం ముగియకుండానే రాజీనామా చేశారు. తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు.. ఏ రాజకీయ పార్టీలో చేరడం లేదన్నారు. తాను పదవులు, ప్రయోజనాలు ఆశించి రాజీనామా చేయడం లేదన్నారు. ఈ నిర్ణయం తన వ్యక్తిగతమని.. ఎవరి ఒత్తిళ్లు, ప్రభావం తనపై లేదన్నారు. తనను ఆదరించిన వైఎస్సార్ కుటుంబానికి రుణపడి ఉంటానన్నారు విజయసాయిరెడ్డి.తనకు వైఎస్ జగన్ రెండుసార్లు రాజ్యసభ ఎంపీగా అవకాశం ఇచ్చారని.. తనను వైఎస్ భారతి గొప్ప స్థాయికి తీసుకెళ్లారన్నారు.. వారిద్దరికి తాను రుణపడి ఉంటానన్నారు విజయసాయిరెడ్డి. తాను వైఎస్సార్‌సీపీలో ఉన్నంతకాలం పార్టీ బలోపేతం కోసం తనవంతుగా పనిచేశానన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే తాను టీడీపీకి రాజకీయంగా విభేదించానే తప్ప తనకు చంద్రబాబు కుటుంబంతో ఎలాంటి వ్యక్తిగత విభేదాలు లేవని చెప్పుకొచ్చారు. తనకు పవన్ కళ్యాణ్‌తో చిరాకల స్నేహం ఉందన్నారు. తాను భవిష్యత్‌లో వ్యవసాయంపై ఫోకస్ పెడతానన్నారు. అయితే విజయసాయిరెడ్డి గతంలో మీడియా సంస్థలను ప్రారంభిస్తానని ప్రకటించిన సంగతి తెలిసిందే. అందుకు తగ్గట్లుగా తాజాగా ట్వీట్ చేశారు.

# భోగాపురం' ముహూర్తం ఖరారు! - విమానాశ్రయం ప్రారంభించాలని ప్రధానికి సీఎం ఆహ్వానం

ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఉత్తరాంధ్ర ప్రజల కల సాకారమయ్యింది. విజయనగరం జిల్లాలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ముహూర్తం దాదాపు ఖరారైంది. విమానాశ్రయాన్ని ప్రారంభించాలని ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు ఆహ్వానం పలికినట్లు తెలుస్తుంది. జులై 5, 8 లేదా ఆగస్టు 17, 19వ తేదీల్లో ప్రారంభోత్సవ కార్యక్రమానికి సమయం ఇవ్వాలని ప్రధానిని కోరినట్లు తెలిసింది. ఈ తేదీల్లో ఒకటి ఖరారైతే ఆ రోజు ప్రారంభోత్సవం ఉండనుంది. దాని కోసం ఇప్పటికే అని ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయి. భోగాపురం విమానాశ్రయ పనులు ఇప్పటికే 98 శాతానికి పైగా పూర్తయ్యాయి. ప్రధానికి అధికారిక ఆహ్వానం పలకడంతో మిగిలిన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీఎంఆర్ సంస్థకు సూచించింది. జూన్ 30వ తేదీలోపు అన్ని పనులు పూర్తి చేయాలని ఇప్పటికే



జీఎంఆర్, స్థానిక అధికారులకు కేంద్రం నుంచి సైతం ఆదేశాలు అందాయి. ఈ విమానాశ్రయాన్ని 6 మిలియన్ ప్రయాణికుల సామర్థ్యంతో, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా జీఎంఆర్ సంస్థ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసినట్లు సమాచారం. ప్రారంభానికి సంబంధించి సన్నాహాలు వేగంగా కొనసాగుతున్నాయని అధికారులు తెలుపుతున్నారు.ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండా చేరుకునేలా: ఇమిగ్రేషన్ చెక్ పోస్టు ఏర్పాటుకు అవసరమైన 'ఇమిగ్రేషన్ స్టేటస్ నోటిఫికేషన్' త్వరగా పూర్తి చేయాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే విజ్ఞప్తి చేసింది. విశాఖ, శ్రీకాకుళం నుంచి వచ్చే వాహనాలు ఎన్‌హెచ్-16 నుంచి ఎయిర్ పోర్టుకు వెళ్లేందుకు ట్రంపెట్ ఇంటర్ ఛేంజ్ పనులూ నత్తనడక సాగుతున్నాయి. భోగాపురానికి ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండా చేరుకునేలా చూడటం అత్యంత కీలకం. సీఎం ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పెండింగ్‌లో ఉన్న మరికొన్ని అనుమతులను, కీలక పనులను గుర్తించి వేగంగా పూర్తి చేయాలని కేంద్రంలోని సంబంధిత శాఖలకు సమాచారమిచ్చారు. వ్యాలిడేషన్: విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో జనవరి 4వ తేదీన తొలి విమానం ల్యాండ్ అయింది. వ్యాలిడేషన్ (టెస్ట్) ఫ్లైట్ దిల్లీ నుంచి భోగాపురం వచ్చింది. ఈ విమానంలో కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఏటీసీ ఛైర్మన్ తదితరులు ఉన్నారు. అత్యాధునిక టెక్నాలజీతో భోగాపురం విమానాశ్రయాన్ని నిర్మిస్తున్నారు.

# ఘనంగా బసవతారకం ఆస్పత్రి రజతోత్సవ వేడుకలు

**హైదరాబాద్, ఏప్రిల్ 11 :** హైదరాబాద్‌లో అన్నవాహిక (ఈసోఫాగస్) క్యాన్సర్‌పై దృష్టి సారించిన రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు ఘనంగా ప్రారంభమైంది. మాదాపూర్‌లోని ది వెస్టిన్ హోటల్‌లో జరిగిన ఈ సదస్సును ప్రముఖ నటుడు, టీడీపీ హిందూపురం ఎమ్మెల్యే, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సదస్సు వైద్య రంగంలో అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించేందుకు, ముఖ్యంగా అన్నవాహిక క్యాన్సర్‌పై ఆధునిక పరిశోధనలను పంచుకునేందుకు వేదికగా నిలిచింది.ఆరోగ్య రంగ అభివృద్ధిలో అంతర్జాతీయ సదస్సులది కీలక పాత్ర: బాలకృష్ణఈ కార్యక్రమ ప్రారంభంలో నందమూరి బాలకృష్ణ మాట్లాడారు. క్యాన్సర్ అవగాహన, ముందస్తు పరీక్షల ప్రాధాన్యం, ఆధునిక వైద్య సదుపాయాల అవసరాన్ని ప్రస్తావించారు. ఆరోగ్య రంగ అభివృద్ధిలో ఇలాంటి అంతర్జాతీయ సదస్సులు కీలక పాత్ర పోషిస్తాయని బాలకృష్ణ అభిప్రాయపడ్డారు.



సదస్సు నిర్వహణ వివరాలు..ఈ అంతర్జాతీయ సదస్సును ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ డిసీజెస్ ఆఫ్ ది ఈసోఫాగస్ , బసవతారకం ఇండో - అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమం బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ సిల్వర్ జూబ్లీ (25 సంవత్సరాలు) వేడుకల్లో భాగంగా నిర్వహించారు. ఈ సదస్సులో ప్రపంచవ్యాప్తంగా 150 మందికి పైగా ఆంకాలజీ నిపుణులు పాల్గొన్నారు.


# జువ్వలదిన్నె హార్బర్‌పై అసత్య ప్రచారాలు నమ్మొద్దు

**నెల్లూరు, ఏప్రిల్ 11 :** జువ్వలదిన్నె హార్బర్‌పై పుకార్లు, అసత్య ప్రచారాలు నమ్మొద్దని.. హార్బర్‌ని ప్రైవేటు పరం చేసే ప్రసక్తేలేదని మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణపట్నం పోర్టుకి సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారని ప్రస్తావించారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 2008లో కృష్ణపట్నం నుంచి వాడరేవు వరకు ఎలాంటి పోర్టులు రాకూడదని జీవో ఎంఎస్ నంబర్-40 ఇచ్చారని గుర్తుచేశారు. (శనివారం) నెల్లూరు జిల్లాలో సోమిరెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.జగన్ ఎందుకు వస్తున్నావ్.కృష్ణపట్నం పోర్టుపై పెత్తనం కోసం తండ్రిని అడ్డం పెట్టుకుని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జీవో తెప్పించారని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆగ్రహించారు. పోర్టులు, హార్బర్లు, చివరకు జెట్టీలు రాకుండా చేశారని ధ్వజమెత్తారు. టీడీపీ హయాంలోనే రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె హార్బర్‌లు



వచ్చాయని తెలిపారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సహకారంతో హార్బర్ తెచ్చామని చెప్పారు. దక్షిణ భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా 900 మీటర్ల జెట్టీతో హార్బర్ తెచ్చామన్నారు. బ్లూ రివల్యూషన్ కింద కేంద్ర ప్రభుత్వం రూ.130కోట్లు, టీడీపీ ప్రభుత్వం రూ.150కోట్లు నిధులతో జువ్వలదిన్నె హార్బర్‌ని తాము తీసుకువచ్చామని తెలిపారు. జగన్ ఈ నెల 15వ తేదీన జువ్వలదిన్నెకి వస్తానంటున్నారని.. ఏమి చెప్పేందుకు జగన్ వస్తున్నారని ప్రశ్నించారు.

# ఏబీఎన్‌పై దాడికి యత్నం.. వైసీపీపై సీఎం చంద్రబాబు ఫైర్



**అమరావతి, ఏప్రిల్ 11:** హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడికి యత్నం, ఎండీ వేమూరి రాధాకృష్ణపై( వైసీపీ నేతలు నోరు పారేసుకోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుస్పందించారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. వైసీపీ నేతల నోటికి అడ్డూ అదుపూ లేకుండా పోయిందని విమర్శించారు. 'వాళ్లు ఇష్టం వచ్చినట్టు ఏదైనా మాట్లాడుతారు. భవిష్యత్తులో వాళ్లకు అంతా తెలిసి వస్తుంది' అని సీఎం హెచ్చరించారు.అమరావతే సరైన సమాధానం..జగన్ 'మావిగన్' విమర్శలకు అమరావతి సరైన సమాధానం ఇస్తుందని చంద్రబాబు అన్నారు. అమరావతి అభివృద్దే జగన్ బ్యాచ్‌కు పూర్తిస్థాయి కౌంటర్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి ఆగదని.. హైదరాబాద్, బెంగళూరు నిరంతరం పెరుగుతున్నట్టే అమరావతి కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. తెలంగాణ మొత్తం ఆదాయంలో 70 శాతం హైదరాబాద్ నుంచి వస్తుందని తెలిపారు. తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలో మొదటి స్థానంలో ఉండటానికి కారణం హైదరాబాద్ అని చెప్పుకొచ్చారు.అభివృద్ధికి ముగింపు ఉండదు. .రాజధాని అమరావతి 'సెల్ఫ్ సస్టైనబుల్' ప్రాజెక్టు కాదని వైసీపీ చేస్తున్న విమర్శలను సీఎం తీవ్రంగా ఖండించారు. రాజధానిలో 5 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ ఉందని తెలిపారు. ప్రస్తుత రేట్ల ప్రకారం ఎకరం రూ.10 కోట్ల విలువతో ఉన్న భూమి రూ.50 వేల కోట్లు అవుతుందని చెప్పారు. భవిష్యత్తులో ఎకరం రూ.20 కోట్లు అయితే లక్ష కోట్ల విలువ వస్తుందని వివరించారు. ఇటువంటి విషయాలు తెలియని వారు చేసే విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని సీఎం అన్నారు. అమరావతి నిరంతరం అభివృద్ధి చెందుతుంటుందని.. అభివృద్ధికి ముగింపు ఉండదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు ఓఆర్ఆర్(), ఎయిర్‌పోర్ట్, ఐటీ, నాలెడ్జ్ ఎకానమీ ద్వారా ఆదాయం పెరిగిందన్నారు. సైబరాబాద్ వల్ల హైదరాబాద్ నేటికీ అభివృద్ధి చెందుతూనే ఉందని చెప్పారు. అమరావతి కూడా అదే తరహాలో అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు. అభివృద్ధి ఒక్క రోజుతో ఆగదని.. అది నిరంతరం జరిగే ప్రక్రియ అని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు.


# అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు - 19 చోట్ల ఇంటర్‌ఛేంజ్‌లు

**అమరావతి:** ఏపీ రాజధాని అమరావతిలో గుంటూరు, విజయవాడ చుట్టూ నిర్మించనున్న ఔటర్ రింగ్ రోడ్‌లో మొత్తం 19 ప్రాంతాల్లో ఇంటర్‌ఛేంజ్‌లు ఉండనున్నాయి. ఔటర్ రింగ్ రోడ్ యాక్సెస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్ రోడ్ అవ్వడంతో వాహనదారులు ఎక్కడపడితే అక్కడ ఓఆర్ఆర్‌లోకి ప్రవేశించేందుకు గానీ, అందులోనుంచి బయటకు వచ్చేందుకుగానీ ఎటువంటి అవకాశం ఉండదు.అదే విధంగా నూతనంగా నిర్మించేటటువంటి 19 ఇంటర్‌ఛేంజ్ జంక్షన్ల వద్ద మాత్రమే ఇందుకు అవకాశం ఉంటుంది. ప్రధానంగా ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పల్నాడు జిల్లాల పరిధిలో 190 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్ ఉంటుంది. అది ఎన్ని జాతీయ, రాష్ట్ర రహదారులను అధిగమిస్తుందో ఆ ప్రాంతాల్లో ఇంటర్‌ఛేంజ్‌లు నిర్మించేలా అధికారులు ప్రతిపాదించారు. అది కోల్‌కతా-చెన్నై హైవేని, మచిలీపట్నం-విజయవాడ-హైదరాబాద్ హైవేని రెండేసి చోట్ల క్రాస్ చేస్తుంది. ముందుగా 17 ఇంటర్‌ఛేంజ్‌లనే జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ప్రతిపాదించింది.



అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం కోరడంతో మరో రెండింటిని పెంచారు. ప్రస్తుతం ఔటర్ రింగ్ రోడ్ డీపీఆర్ కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ పరిశీలనలో ఉంది. మరో రెండు మూడు నెలల వ్యవధిలో దీనికి కేంద్రం ఆమోదం తెలిపే అవకాశం ఉంది.19 ఇంటర్‌ఛేంజ్‌ల వివరాలిలా!ఇంటర్‌ఛేంజ్-1: విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిలో కంచికచర్ల సమీప ప్రాంతం నుంచి ఓఆర్ఆర్ అనేది ప్రారంభమవుతుంది. ఇక్కడ అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో భాగంగా తొలి ఇంటర్‌ఛేంజ్‌ను నిర్మించనున్నారు. ఇంటర్‌ఛేంజ్-2: ఔటర్ రింగ్ రోడ్డులో 4వ కిలోమీటర్ల వద్ద పొన్నవరం సమీపంలో రెండవ ఇంటర్‌ఛేంజ్ వస్తుంది. చెవిటికల్లు నుంచి కంచికచర్ల, జుజ్జూరు మీదుగా ఎర్రుపాలెం వైపు వెళ్లేటటువంటి స్టేట్ రహదారి అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో 4వ కిలోమీటరు వద్ద క్రాస్ అవుతుంది.ఇంటర్‌ఛేంజ్-3: విజయవాడ-ఖమ్మం-నాగ్‌పూర్ ఎకనమిక్ కారిడార్‌ను దుగ్గిరాలపాడు సమీపంలో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు క్రాస్ చేసిన ప్రాంతంలో ఇంటర్‌ఛేంజ్ నిర్మించనున్నారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో 18వ కిలోమీటర్ల వద్ద ఇది వస్తుండటం గమనార్హం.ఇంటర్‌ఛేంజ్- 4: విజయవాడ నుంచి భద్రాచలం, రాయ్‌పూర్, బల్‌పూర్ మీదుగా ఉత్తరాఖండ్‌లోని సితార్‌గంజ్ వరకు వెళ్లేటటువంటి జాతీయ రహదారి మైలవరానికి దగ్గరలో ఓఆర్ఆర్‌ను 31వ కిలోమీటరు వద్ద క్రాస్ చేస్తుంది.ఇంటర్‌ఛేంజ్-5: ఓఆర్ఆర్‌లో 42-43వ కిలోమీటర్లలకు మధ్య ఐదవ ఇంటర్‌ఛేంజ్ అనేది వస్తుంది. విజయవాడ నుంచి ఈదర, సీతారామపురం మీదుగా నూజివీడు వైపు వెళ్లేటటువంటి రాష్ట్ర రహదారి బొద్దనపల్లి సమీపంలో ఓఆర్ఆర్‌ను క్రాస్ చేస్తుండటంతో ఇక్కడ ప్రధానంగా ఇంటర్‌ఛేంజ్‌ను నిర్మించనున్నారు. ఇంటర్‌ఛేంజ్-6: అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులో 48వ కిలోమీటర్ల వద్ద ఆరవ ఇంటర్‌ఛేంజ్ అనేది విజయవాడ నుంచి ఆగిరిపల్లి మీదుగా నూజివీడు వెళ్లే రాష్ట్ర రహదారిలో ఆగిరిపల్లి సమీపంలో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డును దాటుతుంది.

## వైఎస్సార్ చనిపోయినప్పుడు జగన్ ఎక్కడున్నారు



**గుంటూరు జిల్లా, ఏప్రిల్ 11:** వైసీపీ నేత బొత్స సత్యనారాయణ కన్నీటికి కారణం ఏంటో చెప్పాలని టీడీపీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రడిమాండ్ చేశారు. గతంలో బొత్స చేసిన వ్యాఖ్యలను కప్పిపుచ్చుకోవడానికే ఈ కన్నీరు అంటూ ఆరోపించారు. మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయినప్పుడు జగన్ రెడ్డి ఎక్కడ ఉన్నారో స్పష్టంగా చెప్పాలన్నారు. ఆ సమయంలో జగన్ రెడ్డి చేసిన చర్యలు, తీసుకున్న నిర్ణయాలు ఏమిటో ప్రజల ముందు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. వైఎస్ మరణం తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలు జగన్ రెడ్డికి మాత్రమే లాభదాయకంగా మారాయని ఆయన ఆరోపించారు.ప్రతిపక్షం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ధూళిపాళ్ల హితవుపలికారు. ఏ రాజకీయ పార్టీ అయినా సిద్ధాంతాలు, విలువల ఆధారంగా పని చేయాలని స్పష్టం చేశారు. రాజకీయాల్లో హింసాత్మక చర్యలు సరికాదని హెచ్చరించారు. వైఎస్ చనిపోయినా, వివేకా చనిపోయినా, కోడి కేసు అయినా అన్నీ జగన్ రెడ్డికి మాత్రమే లబ్ధి చేకూర్చాయని వ్యాఖ్యానించారు. వైసీపీ విధ్వంసకర పోస్టులపై హైకోర్టులు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయని ధూళిపాళ్ల నరేంద్ర పేర్కొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఎన్ని పార్టీలు కలిసినా మాపై విజయం సాధించలేవు: తమిళనాడు సీఎం స్టాలిన్



**చెన్నై:** : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే నేతృత్వంలోని తమ కూటమి కచ్చితంగా విజయం సాధిస్తుందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో కనిపిస్తున్న అఖండ ప్రజాస్పందనే దీనికి కారణమని పేర్కొన్నారు. ఇంతకు ముందు డీఎంకే నేతృత్వంలోని కూటమి 200 కంటే ఎక్కువ నియోజక వర్గాల్లో విజయం సాధిస్తుందని అంచనా వేశాం. కానీ ప్రస్తుతం ఉన్న ప్రజామద్దతు, జనసందోహాన్ని చూస్తుంటే, మొత్తం 234 నియోజక వర్గాల్లోనూ మా కూటమి విజయం సాధించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో స్టాలిన్ కొలత్తూరు నియోజకవర్గం నుంచి డీఎంకే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా విపక్షాలపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఏ ప్రతిపక్ష శక్తి కూడా తమను ఓడించలేదని, అందువల్ల ప్రత్యర్థుల గురించి తమ కూటమికి ఎలాంటి ఆందోళన లేదని అన్నారు."ప్రస్తుతం ఉన్న ప్రజామద్దతు, జనసందోహాన్ని బట్టి చూస్తుంటే, మొత్తం 234 స్థానాల్లోనూ డీఎంకే నేతృత్వంలోని 'సెక్యులర్? ప్రోగ్రెసివ్ అలయన్స్' (ఎస్‌పీఏ) విజయం సాధించే అవకాశం కనిపిస్తోంది. ఎన్ని పార్టీలు మాకు వ్యతిరేకంగా చేతులు కలిపినా, ఎవరూ మాపై గెలవలేరు."- ఎంకే స్టాలిన్, తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేతఇది తమిళనాడు వర్సెస్ ఢిల్లీప్రస్తుత ఎన్నికలు 'తమిళనాడు వర్సెస్ ఢిల్లీ' అని స్టాలిన్ పదేపదే చెబుతున్నారు. దీనిపై విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ, "ఏఐఏడీఎంకే పార్టీని ఢిల్లీకి తాకట్టు పెట్టారు. ఆ పార్టీ ఢిల్లీకి లొంగిపోయింది. ఒక ద్రవిడ పార్టీ ఇలాంటి స్థితికి చేరుకోవడం ఆందోళనకరం. నిరాశ కలిగించే అంశం. కానీ మేము మాత్రం వెనక్కు తగ్గం. కాబట్టి ఈ పోరాటం తమిళనాడు, ఢిల్లీ మధ్యనే కొనసాగుతుంది" అని స్టాలిన్ పేర్కొన్నారు.నటుడు, టీవీకే అధినేత విజయ్? సహా మిగతా సినిమా నటులను అనుసరిస్తూ యువత బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న ఘటనలపై స్టాలిన్ స్పందించారు. 'రాష్ట్ర ప్రజలు ఇలాంటి వన్నీ చూస్తున్నారు. వారే తగిన సమాధానం చెబుతారు' అని అన్నారు.త్రిముఖ పోటీకాగా, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23న ఒకే దశలో జరగనున్నాయి. ఓట్ల లెక్కింపు మే 4న జరుగుతుంది. ప్రధాన పోటీ డీఎంకే నేతృత్వంలోని ఎస్‌పీఏ (ఇందులో కాంగ్రెస్, డీఎంకే, వీసీకే)కు, ఏఐఏడీఎంకే నేతృత్వంలోని నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్? (బీజేపీ, పీఎంకే) మధ్య ఉంటుందని భావించారు. కానీ ఈసారి తమిళ అగ్ర నటుడు విజయ్ టీవీకే పార్టీ పెట్టి, ఎన్నికల బరిలోకి దిగారు. దీనితో తమిళనాట త్రిముఖ పోటీ నెలకొంది.

## రాహుల్ గాంధీతో మాట్లాడిన మోదీ



**న్యూఢిల్లీ:** పార్లమెంట్() ఆవరణలో అరుదైన దృశ్యం చోటుచేసుకున్నది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో ప్రధాని మోదీ కాసేపు మాట్లాడారు. దీంతో ఆ వీడియో ప్రస్తుతం ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నది. కారు నుంచి దిగి వెళ్తున్న మోదీ కాసేపు ఆగి రాహుల్‌తో ముచ్చటించారు. చాలా దగ్గర నిలుచుకున్న ఆ ఇద్దరూ ఓ నిమిషం పాటు మాట్లాడుకున్నారు. పార్లమెంట్‌లో ఎప్పుడూ విమర్శలు, ప్రతివిమర్శలు చేసుకునే కాంగ్రెస్, బీజేపీ నేతలు కూడా ఆ మీటింగ్ పట్ల ఆసక్తి కనబరిచారు. పార్లమెంట్ ఆవరణలో ఉన్న ప్రేరణ స్థల్‌కు మోదీ వెళ్లారు. మహాత్మా జ్యోతిభా పూలే 200వ జయంతి సందర్భంగా నివాళి అర్పించేందుకు మోదీ వెళ్లారు. అయితే ఆ మార్గంలో ఉన్న రాహుల్‌తో ఆయన కాసేపు ముచ్చటించారు. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, కేంద్ర మంత్రి అర్జున్ మేఘ్వాల్, రాజ్యసభ డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ కూడా ఉన్నారు. అయితే రాహుల్, మోదీ ఏం మాట్లాడుకున్నరన్న దానిపై క్లారిటీ లేదు.

## న్యాయవాదిని కాల్చి చంపిన దుండగులు





**లక్నో:** బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఒక న్యాయవాదిని కాల్చి చంపారు. ఆ తర్వాత బైక్‌పై పారిపోయేందుకు ప్రయత్నించారు. అయితే ఆ బైక్ కొంతసేపు స్టార్ట్ కాలేదు. స్థానికులు సమీపిస్తుండటంతో ఆ హంతకులు ఆందోళన చెందారు. చివరకు బైక్ స్టార్ట్ కావడంతో వారిద్దరూ పారిపోయారు. ఉత్తం ప్రదేశ్‌లోని మీర్జాపూర్‌లో ఈ సంఘటన జరిగింది. శనివారం ఉదయం 7 గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చారు. బైక్ దిగిన ఒక వ్యక్తి మార్నింగ్ వాక్ చేస్తున్న 45 ఏళ్ల సీనియర్ న్యాయవాది రాజీవ్ సింగ్ వద్దకు వెళ్లాడు. చేతిలోని నాటు తుపాకీతో కాల్పులు జరిపాడు. బుల్లెట్ గాయాల వల్ల ఆ న్యాయవాది అక్కడికక్కడే మరణించారు.కాగా, న్యాయవాది రాజీవ్ సింగ్‌ను కాల్చి చంపిన తర్వాత ఇద్దరు హంతకులు బైక్‌పై పారిపోయేందుకు ప్రయత్నించారు. బైక్‌పై కూర్చొన్న వ్యక్తి దానిని స్టార్ట్ చేసేందుకు పలుమార్లు కిక్ చేశాడు. అయినప్పటికీ బైక్ స్టార్ కాలేదు. ఇంతలో స్థానికులు వారిని సమీపించసాగారు. ఇది చూసి ఆ హంతకులు ఆందోళన చెందారు. మరోవైపు కాల్పులు జరిపిన వ్యక్తి ఆ బైక్ కిక్ కొట్టేందుకు ప్రయత్నించగా మరో వ్యక్తి గన్ చూపించి స్థానికులను బెదిరించాడు. చివరకు ఆ బైక్ స్టార్ట్ కావడంతో వారిద్దరూ అక్కడి నుంచి పారిపోయారు.

# మోజ్తాబా ఖమేనీ ముఖం వికృతంగా మారిపోయి, రెండు కాళ్లకు తీవ్ర గాయాలు.



**ఇజ్రాయెల్ :** ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో తీవ్రంగా గాయపడిన ఇరాన్ నూతన సుప్రీం లీడర్ మోజ్తాబా ఖమేనీ క్రమం గా కోలుకుంటున్నారని ఆయన సన్నిహిత వర్గా లకు చెందిన ముగ్గురు వ్యక్తులను ఉటంకిస్తూ రాయిటర్స్ నివేదించింది. దాడిలో మోజ్తాబా ముఖం వికృతంగా మారిపోయి, కాళ్లకు తీవ్రగాయాలైనట్టు వారు వెల్లడించినట్టు పేర్కొంది. యుద్ధం ప్రారంభమైన రోజునే ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ అమెరికా దాడుల్లో మరణించగా.. ఆ దాడిలోనే మోజ్తాబా సైతం గాయపడ్డారు. ఆయన రెండు కాళ్లకు తీవ్రగాయాలైనట్టు వారు తెలిపారు.సున్నితమైన విషయం కావడంతో తమ పేర్లు వెల్లడించవద్దని కోరిన వ్యక్తులు.. 56 ఏళ్ల వయసున్నప్పటికీ సుప్రీం లీడర్ గాయాల నుంచి కోలుకుం టున్నారని, మానసికంగా చురుకుగా ఉన్నారని తెలిపారు. అంతేకాదు, ఆడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఉన్నతాధికారులతో సమావేశాలలో పాల్గొంటున్నారు. యుద్ధం, అమెరికాతో చర్చలు వంటి ప్రధాన సమస్యలపై నిర్ణయాలు తీసుకోవడంలో నిమగ్నమై ఉన్నారని వారిలో ఇద్దరు తెలిపారు.శనివారం పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో అమెరికాతో అత్యంత కీలకమైన శాంతి చర్చలు ప్రారంభం కానున్న నేపథ్యంలో దశాబ్దాలుగా ఇరాన్ అత్యంత తీవ్రమైన ప్రమాదంలో ఉన్న వేళ దేశాన్ని నడిపేందుకు ఖమేనీ ఆరోగ్యం సహకరిస్తుందా లేదా అనే ప్రశ్న తలెత్తుతోంది.ఖమేనీ అంతరంగిక వర్గానికి సన్నిహితంగా ఉన్న వ్యక్తులు అందించిన వివరాలే.. గత కొన్ని వారాలుగా అతడి ఆరోగ్య పరిస్థితిపై అత్యంత కీలకమైన సమాచారం అందించాయి. కానీ, రాయిటర్స్ వారి ఇచ్చిన వివరాలను స్వతంత్రంగా ధ్రువీకరించలేంది. వైమానిక దాడి, మార్చి 8న నూతన సుప్రీం లీడర్‌గా నియమితులైన తర్వాత ఆయనకు సంబంధించి ఏ ఫోటో, వీడియో లేదా ఆడియో రికార్డింగ్ బయటకు రాలేదు. ఖమేనీ ఆచూకీ, ఆరోగ్య పరిస్థితి, పాలనా సామర్థ్యం ప్రజలకు ఇప్పటికీ చాలా వరకు ఒక రహస్యంగానే మిగిలిపోయాయి.ఖమేనీ గాయాల తీవ్రత గురించి లేదా ఆయన ఇప్పటివరకు బయట ప్రపంచానికి కనిపించలేదనే కారణం గురించి రాయిటర్స్ అడిగిన ప్రశ్నలకు ఇరాన్ ఐక్యరాజ్యసమితి మిషన్ స్పందించలేదు. అమెరికా- ఇజ్రాయెల్ సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీలో అయతుల్లా అలీ ఖమేనీ, ఆయన కుటుంబ సభ్యులలో మోజ్తబా ఖమేనీ భార్య, బావ, వదిన ప్రాణాలు కోల్పో యారు. ఖమేనీ గాయాల తీవ్రతపై ఇరాన్ నుంచి ఎటువంటి ఆయనను సుప్రీం లీడర్‌గా నియ మించిన తర్వాత ప్రభుత్వ టెలివిజన్ యాంకర్ మోజ్తాబా సందేశం చదువుతూ యుద్ధంలో తీవ్రంగా గాయపడిన వారిని సూచించే 'జన్బాజ్' అనే పదాన్ని ఉపయోగించా రు.ఖమేనీ గాయాలకు సంబంధించిన ఈ వివరాలు మార్చి 13న అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్ చేసిన ప్రకటనతో సరిపోలుతున్నాయి. ఖమేనీ గాయపడ్డారని, ఆయన ముఖం వికృతంగా మారే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అమెరికా నిఘా వర్గాల అంచనాల గురించి తెలిసిన ఒక మూలం రాయిటర్స్‌కు తెలిపిన ప్రకారం.. ఖమేనీ ఒక కాలు కోల్పోయినట్లు భావిస్తున్నారు. ఖమేనీ ఆరోగ్య పరిస్థితిపై వ్యాఖ్యానించడానికి సీఐఏ నిరాకరించింది. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి కార్యాలయం ఈ ప్రశ్నలకు స్పందించలేదు.

# తమిళనాడులో బీజేపీ నుంచి ఒక్క ఎమ్మెల్యేను గెలిపించొద్దు.. చెన్నైలో నిర్మలా సీతారామన్ భర్త పరకాల ప్రభాకర్ ప్రచారం



**చెన్నై:** త్వరలో జరగనున్న తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో బీజేపీ ఒక్క సీటు కూడా గెలవకూడదని అఖిల భారత ప్రజా ఉద్యమ తమిళనాడు సమన్వయ కమిటీ ఉద్ఘాటించింది. ' జీరో బీజేపీ ' ప్రచారాన్ని ప్రారంభించిన ఆ కమిటీ... 234 మంది సభ్యులున్న అసెంబ్లీలో బీజేపీకి ఒక్క సీటు కూడా దక్కకుండా చూడటమే దీని లక్ష్యమని పేర్కొంది. ఈ కార్యక్రమ నిర్వాహకులలో ఒకరైనకేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భర్త, డాక్టర్ పరకాల ప్రభాకర్ మాట్లాడుతూ.. దేశ భిన్నత్వానికి, సమాఖ్య నిర్మాణానికి ముప్పు ఏర్పడిందని అన్నారు. దానిని ఎదుర్కోవడానికి మేధావులు, పౌర సమాజ సమూహాలు, సామాజిక కార్యకర్తలు, ప్రజాస్వామ్య శక్తులను ఏకం చేయడమే ఈ ఉద్యమ లక్ష్యమని అన్నారు.'జీరో బీజేపీ' చాలా ముఖ్యమని, ఆ సిద్ధాంతాన్ని ప్రచారం చేసేందుకే తాను తమిళనాడుకు వచ్చానని పరకాల ప్రభాకర్ పేర్కొన్నారు. తమిళనాడు ప్రజలంతా ఈ సిద్ధాంతవైపు నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు. బీజేపీకి వేసే ప్రతి ఓటు మన రాజ్యాంగ విలువలకు సమాధి కట్టుకున్నట్టేనని పరకాల ఆరోపించారు. బీజేపీకి ఓటేస్తే తమిళనాడులో మత సామరస్యం దెబ్బతింటుందని, వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు కలిసిమెలిసి జీవించలేరని అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం నాశనమవుతాయని చెప్పారు. బీజేపీకి ఓటేస్తే సామాజిక న్యాయానికి పాడె కట్టడమేనని హెచ్చరించారు.బీజేపీ ఓటేస్తే ప్రజలు ఏం తినాలి, ఎలాంటి మాట్లాడాలి అనేది వాళ్లే నిర్ణయిస్తారని ధ్వజమెత్తారు. దెబ్బతింటుందని అన్నారు. "తమిళనాడు ప్రజలు కేవలం బీజేపీతో మాత్రమే కాకుండా ఎన్నికల కమిషన్ సహా అన్ని కేంద్ర దర్యాప్తు సంస్థలపైనా పోరాటమని, తమిళనాడు ప్రజలు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించి అటువంటి విషపూరిత వ్యవస్థలను రాష్ట్రంలో అడుగుపెట్టనీయవద్దు" అని పరకాల పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ న్యాయమూర్తి హరి పరంథామన్ ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న సంఘటనలను ప్రస్తావిస్తూ.. యూదులను అడాల్ఫ్ హిట్లర్, ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లక్ష్యంగా చేసుకున్నట్టు.. దేశంలోని ముస్లింల పట్ల బీజేపీ ద్వేషాన్ని పెంచుకుంటోందని ఆరోపించారు. తిరుప్పరన్‌కుండ్రం వివాదం, మదురై మెట్రో రైల్ ప్రాజెక్టు తిరస్కరణ, కీజాడి తవ్వకాలకు కేంద్రం అడ్డుచెప్పడం వంటి అంశాలను కూడా ఆయన ప్రస్తావించారు. ఈ కారణాలతో వచ్చే ఎన్నికల్లో తమిళనాడు ప్రజలు బీజేపీకి 'జీరో' తీర్పు ఇస్తారని ఆయన జోస్యం చెప్పారు. ప్రజాస్వామ్య సంస్థలను బీజేపీ బలహీనపరిచి, మత సామరస్యాన్ని దెబ్బతీస్తోందని పరంథామన్ దుయ్యబట్టారు. తమిళనాడు ఎన్నికల్లో అన్నాడీఎంకేతో కలిసి బీజేపీ పోటీచేస్తున్న విషయం తెలిసిందే. ఆ పార్టీ మొత్తం 27 స్థానాల్లో తన అభ్యర్థులను నిలబెట్టింది. ఏప్రిల్ 23న తమిళనాడులోని మొత్తం 234 స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ జరగనుంది.

## హాస్టల్‌లో బాలుడిపై అసహజ లైంగిక దాడి, హత్య



**పాట్నా:** రెసిడెన్షియల్ స్కూల్ హాస్టల్‌లో ఒక బాలుడిపై అసహజ లైంగిక దాడి జరిగింది. ఆ తర్వాత దారుణ హత్యకు గురయ్యాడు. బాలుడి హత్యపై పోలీసులు దర్యాప్తు చేశారు. నిందితుడైన హాస్టల్ గార్డ్‌ను అరెస్ట్ చేశారు. బీహార్‌లోని జెహానాబాద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఒక రెసిడెన్షియల్ స్కూల్ హాస్టల్‌లో ఉంటున్న ఐదేళ్ల బాలుడు అనుమానాస్పదంగా మరణించాడు. ఏప్రిల్ 6న అతడ్ని ప్రైవేట్ ఆసుపత్రిలో అడ్మిట్ చేసినట్లు బాలుడి తండ్రికి హాస్టల్ నిర్వాహకుడు ఫోన్ చేసి సమాచారం ఇచ్చాడు. దీంతో బాలుడి కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి చేరుకున్నారు.కాగా, కుమారుడి గొంతు, ప్రైవేట్ భాగం. పొత్తికడుపు ఎడమ వైపు కోసిన గాయాలు ఉండటాన్ని బాలుడి తండ్రి గమనించాడు. ఆసుపత్రి డాక్టర్ల సూచన మేరకు పాట్నాలోని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కు అతడ్ని తరలించారు. అయితే ఆ బాలుడు మరణించినట్లు అక్కడి వైద్యులు నిర్ధారించారు.మరోవైపు బాలుడి తండ్రి ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేట్టారు. హాస్టల్ నిర్వాహకుడు తరుణ్ కుమార్, ఒక ఉపాధ్యాయుడు, ఇద్దరు సిబ్బందిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. స్కూల్ క్యాంటీన్ గార్డ్ అయిన 46 ఏళ్ల ముఖేష్ అలియాస్ సుదామాపై పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఆధారాల మేరకు అతడ్ని అదుపులోకి తీసుకుని పశ్నించగా నేరాన్ని ఒప్పుకున్నాడు.కాగా, ఏప్రిల్ 5న ఆదివారం రాత్రి ముఖేష్ ఆ బాలుడ్ని తన గదిలోకి పిలిచాడని, అసహజ లైంగిక దాడికి పాల్పడ్డాడని పోలీస్ అధికారి తెలిపారు. ఆ బాలుడు తనను అరెస్ట్ చేయిస్తాడనే భయంతో బ్లేడ్‌తో గొంతు కోసి హత్య చేశాడని, మృతదేహాన్ని హాస్టల్ మెట్లపై పడేశాడని చెప్పారు. నిందితుడు ముఖేష్‌ను అరెస్ట్ చేశామని, హత్యకు వినియోగించిన బ్లేడ్‌ను అతడి గది నుంచి స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

## రజినీకాంత్, ధనుష్ ఇళ్లలో బాంబులు పెట్టినట్లు బెదిరింపు మెయిల్



**చెన్నై :** తమిళ సినీ పరిశ్రమ కి చెందిన ఇద్దరు అగ్ర నటుల ఇళ్లలో బాంబులు పెట్టినట్లు వచ్చిన సందేశం చెన్నై నగరాన్ని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. తమిళనాడు డీజీపీ కార్యాలయానికి వచ్చిన ఒక బెదిరింపు ఈమెయిల్ పోలీసులకు ముచ్చెమటలు పట్టించింది. పోయెస్ గార్డెన్‌లోని సూపర్ స్టార్ రజనీకాంత్ నివాసంలో, అల్వార్‌పేటలో ఉన్న హీరో ధనుష్ నివాసంలో బాంబులు అమర్చామని, అవి ఏ క్షణమైనా పేలవచ్చని ఆ బెదిరింపు మెయిల్‌లో పేర్కొన్నారు. ఈ సమాచారం బయటకు రావడంతో ఒక్కసారిగా అభిమానుల్లో తీవ్ర ఆందోళన మొదలైంది. ఘటనను తీవ్రంగా పరిగణించిన పోలీసులు వెంటనే బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో కలిసి రంగంలోకి దిగారు. ఇద్దరు నటుల నివాసాల వద్దకు చేరుకున్న భద్రతాదళాలు సుమారు గంటన్నరపాటు క్షుణ్ణంగా సోదాలు నిర్వహించాయి. ఇంటి లోపల, గార్డెన్ ప్రాంతం, పరిసరాల్లో అణువణువూ గాలించారు. కానీ ఎక్కడా ఎలాంటి పేలుడు పదార్థాలుకానీ, అనుమానాస్పద వస్తువు కానీ లభించలేదు. చివరకు అది ఒక 'ఫేక్ మెయిల్' అని అధికారులు నిర్ధారించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కేవలం భయాందోళనలు సృష్టించేందుకే ఎవరో ఆకతాయిలు ఈ పనికి ఒడిగట్టినట్లు పోలీసులు భావిస్తున్నారు.

## భవానీపుర్ నుంచి నా అభ్యర్థిత్వాన్ని రద్దు చేయించడానికి బీజేపీ ప్రయత్నం



**బంగాల్:** బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ దగ్గరపడుతున్న వేళ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ సంచలన ఆరోపణలు చేశారు. భవానీపుర్ నుంచి తన అభ్యర్థిత్వాన్ని రద్దు చేయించడానికి బీజేపీ ప్రయత్నించిందని ఆరోపించారు. అందుకోసం ఎన్నికల సంఘం సాయంతో తనపై తప్పుడు కేసులు పెట్టాలని బీజేపీ ప్రయత్నించిందని ధ్వజమెత్తారు. అయితే, ఆ ప్రయత్నాలను తమ పార్టీ నేతలు, ప్రజలు తిప్పికొట్టారని మమతా వెల్లడించారు. పశ్చిమ్ మిడ్నాపుర్ జిల్లాలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం మమతా ఈ మేరకు వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పోరాడి గెలిచే ధైర్యం లేక మోసపూరిత మార్గాల ద్వారా విజయం సాధించాలని బీజేపీ కుట్ర పన్నుతో ందని మమతా ఆరోపించారు. ఎన్నికల ఫలితాలను తమకు అనుకూలంగా మార్చుకోవడానికి ఈసీతో కలిసి, బీజేపీ ప్రణాళికలు రచిస్తోందని వ్యాఖ్యానించారు. అందుకోసం ఈవీఎంలను ట్యాంపర్ చేయడానికి కూడా ప్రయత్నిస్తోందన్నారు. అలాగే, బంగాల్ ప్రజలు ప్రతిరోజూ తమ పౌరసత్వాన్ని నిరూపించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని దీదీ ఆవేదన వ్యక్తం చేశారు. బంగాలీలో మాట్లాడుతున్నంత మాత్రాన తాము భారతీయులం కాదా అని మమత ప్రశ్నించారు.'బంగాల్‌లో యూసీసీని అనుమతించం'మరోవైపు, తాము అధికారంలోకి వస్తే బంగాల్లో 'ఉమ్మడి పౌరస్మృతి' (యూసీసీ)ని అమలు చేస్తామన్న బీజేపీ వాగ్దానంపై మమతా స్పందించారు. రాష్ట్ర ప్రజల ప్రజాస్వామ్య హక్కులను హరించడానికే బంగాల్‌లో యూసీసీని అమలు చేయాలని బీజేపీ చూస్తోందని ఆరోపించారు. ఇది వెనుకబడిన వర్గాలకు వ్యతిరేకంగా ఉంటుందన్నారు. బంగాల్లో యూసీసీ అమలును తాము అనుమతించమని మమతా వ్యాఖ్యానించారు.'ఎస్ఐఆర్ పెద్ద కుంభకోణం 'మరోవైపు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ గురించి కూడా మమతా కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్?ఐఆర్? ఒక పెద్ద కుంభకోణమని, అది ఏదో ఒక రోజు రుజువవుతుందని మమతా ఆరోపించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ సమయంలో 90 లక్షల మంది ఓటర్ల పేర్లను ఎన్నికల జాబితాల నుంచి బీజేపీ బలవంతంగా తొలగించిందని మమతా వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్? కారణంగా బంగాల్?లో 250 పైగా ప్రజలు మరణించారని చెప్పారు. అయితే, తొలగింపునకు గురైన 90 లక్షల మంది ఓటర్లలో దాదాపు 60 లక్షలకు పైగా హిందువులు కాగా, 30 లక్షల మంది ముస్లింలు ఉన్నారని మమతా పేర్కొన్నారు." ఎన్నికల సమయంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెబుతారు, కానీ వారి సొంత పార్టీలోనే ప్రాతినిధ్యం ఎంత? ఈ అమలు చేయలేదు. టీఎంసీ మహిళలకు 37 శాతానికి పైగా ప్రాతినిధ్యం కల్పించింది. అనేక ప్రాంతాల్లో 50 శాతం భాగస్వామ్యం కూడా ఉంది."- మమతా, బంగాల్ సీఎంవాళ్లు వలస పక్షుల్లాంటివారు!ఇదిలా ఉండగా, ఎన్నికల వేళ కొంతమంది రాష్ట్రానికి వస్తారని, వారు వలస పక్షులాంటివారని ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్? షాలను ఉద్దేశించి మమత వ్యాఖ్యానించారు. అయితే, రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మాత్రం వారు ఎందుకు కనిపించరని ప్రశ్నించారు.

# ఆత్మరక్షణలో కాంగ్రెస్ !



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బిఆర్‌ఎస్ అవినీతి కొట్టుకు పోయింది. వారిని విచారిస్తామన్న కేసులు వెనక్కి పోయాయి. కాళేశ్వరం, కార్ రేసు, ధరణివంటి వన్నీ ఇప్పుడు వెనక్కి పోయాయి. పదేపదే బిఆర్‌ఎస్ నేతలపై అవినీతి ఆరోపణలు చేసిన సిఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అయినా బిఆర్‌ఎస్ నేతల అవినీతి గురించి నిరూపించలేకపోయారు. ఇది యాదృచ్ఛికమా లేక మరేదైనా కారణం ఉందా అన్నది తెలియదు. ఈ క్రమంలో కాంగ్రెస్ మంత్రులపై అవినీతి అంశం తెరపైకి వచ్చింది.మంత్రులం దరిపైనా అంతో ఇంతో బురదపడుతూనే ఉంది. ప్రధానంగా మంత్రి పొగులేటిపై విపరీతమైన ఆరోపణలు వస్తున్నాయి. వాటిని ఆయన ఖండిస్తున్నా...ప్రజల్లో నమ్మకం కలగడం లేదు. తమపై బురదజల్లుతున్నారని మంత్రులు పొంగులేటి తదితరులు అంటున్నారు. నిప్పులేనిదే పొగరాదు. ప్రభుత్వంలో ఉంటూ అవినీతి గురించి ఆరోపణలు వచ్చినప్పుడు నేరుగా స్పందించాలి. నిజనిర్ధారణ జరగాలి. ముఖ్యంగా నాదర్‌గుల్ భూములపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ఆయన తనయుడకి భాగం ఉందని ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అక్కడి భూములు ప్రభుత్వానివే అయితే చర్యలు తీసుకుని ఉంటే నమ్మకం కలిగేది. కానీ అలా జరగలేదు. ఇవి ప్రభుత్వ భూములే అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియా సమావేశంలో చెప్పి కంపెనీలకు వత్తాసు పలికారే గానీ రైతుల గురించి ఒక్కమాటైనా చెప్పలేదని తాజాగా రైతులు నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేతలను విమర్శించడం కాదు, రైతులకు ఏం చేస్తదో చెప్పాలని పట్టుబట్టారు. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీయే కదా.. మీరే న్యాయం చేయించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో నాదర్‌గుల్ రైతులు కదంతొక్కారు. దశాబ్దాలుగా సాగుచేసుకుంటున్న భూములకు దూరమై భూపోరాటానికి దిగిన రైతు కుటుంబాలు.. శుక్రవారం మరోసారి తమ భూముల వద్దకు వెళ్లి ప్రైవేట్‌సైన్యంపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ నేతలను కడిగిపారేసిన నాదర్‌గుల్ రైతులు ÷ూజకీయాలు చేయడం మానుకొని రైతులకు ఎలా న్యాయం చేస్తారో చెప్పాలని నాదర్‌గుల్ రైతులు కాంగ్రెస్ నేతలకు తెగేసి చెప్పారు. ప్రతిరోజూ రైతులు వంటావార్పుతో పాటు పలు రీతుల్లో నిరసన కొనసాగిస్తుండగా భూపోరాటానికి బీఆర్‌ఎస్ సహా వామపక్ష పార్టీలు, ఇతర ప్రజాసంఘాలు వారికి మద్దతు పలికాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు సైతం సంఘీభావం తెలుపుదామని భావించారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతల ఆదేశానుసారం స్థానిక నాయకులు శుక్రవారం రైతుల వద్దకు వెళ్లి సమావేశం ఏర్పాటు చేశారు. వచ్చీరాగానే గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం, మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డిపై ఆరోపణలు గుప్పించడంతో రైతులు అడ్డుకున్నారు. రెండున్నరేండ్లుగా భూముల్లోకి వెళ్లనివ్వకుండా ప్రైవేట్ కంపెనీలు ఇబ్బందులు పెడుతుంటే ఎందుకు పట్టించుకోలేదని రైతులు నిలదీశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ పెద్దల వద్దకు వెళ్తే ఎవరూ న్యాయం చేయలేదని, గోడు వినలేదని ప్రశ్నించారు. రైతులు మాటలతో ఎదురుదాడి చేయడంతో హస్తం నేతలు కంగుతిన్నారు. ఏదో అనుకుంటో ఏదో జరిగిందని వారి ప్రశ్నలకు సమాధానం చెప్పకుండానే వెనుదిరిగారు. వాస్తవానికి రైతుల్లో విభేదాలు సృష్టించేందుకే కాంగ్రెస్ నేతలు వచ్చారని పలువురు రైతులు ఆరోపించారు.ఆ కంపెనీలు వేసిన రేకుల కంచెను దాటుకొని, పోలీసులు, బౌన్సర్లను సైతం లెక్క చేయకుండా భూముల్లోకి చొచ్చుకొని వెళ్లారు. ఈ అనూహ్య పరిణామాలతో అక్కడ కొన్ని గంటల పాటు ఉద్రిక్తత నెలకొన్నది. తమకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్‌ను తీసుకొని లోపలికి పోయేందుకు రైతులు ప్రయత్నించగా పోలీసులు మెయిన్ గేటు వద్దే నిలువరించారు. చాలాసేపు వాగ్వాదం చేసిన తర్వాత గేటు తీసి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు తాళ్లు పట్టుకొని గేటుకు అడ్డుగా రక్షణ వలయంగా నిల్చున్నా రైతులు లెక్క చేయలేదు.ఎన్ని కేసులు పెట్టుకుంటారో పెట్టుకోండి అంటూ ముందుకు తోసుకుంటూ వెళ్లారు. లోపలి వైపు ప్రైవేట్ సైన్యం గేటును అదిమిపట్టినా రైతులు పట్టువీడకపోవడంతో ఒక్కసారిగా గేటు తెరుచుకుంది. దీంతో పదుల సంఖ్యలో రైతులు లోపలికి వెళ్లి బౌన్సర్లను తరిమికొట్టారు. ఒకేసారి పెద్ద ఎత్తున రైతులు రావడంతో బౌన్సర్లు భయంతో భూముల్లోకి పరుగులు తీశారు. రెండేండ్లుగా తమల్ని తమ భూముల్లోకి వెళ్లనివ్వకుండా అడ్డుకుంటున్న బౌన్సర్లపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న రైతులు వారిని ఉరికించారు. ఈ క్రమంలో కొంతమంది బౌన్సర్లు గుంతల్లో పడిపోగా మరికొందరిని రైతులు పట్టుకొని దాడి చేసేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి గందరగోళంగా మారింది. అయితే ఎవరిపైనా దాడులు చేయొద్దని విశారదన్ మహరాజ్ వచ్చి రైతుల్ని వారించి, బౌన్సర్లను అక్కడినుంచి పంపించారు. ఆ తర్వాత రైతులు భూముల వద్దకు వెళ్లి ప్రైవేట్ కంపెనీలు ధ్వంసం చేసిన బోర్లను, బావులను పూడ్చిన తీరును విశారదన్ మహరాజ్‌కు చూపించారు. పొలాల కోసం వేసుకున్న పైపులను కూడా ధ్వంసం చేశారని, కాలువలను లేకుండా చేశారని, కరెంటు వైర్లను తగులబెట్టారని రైతులు వాటిని చూపుతూ ఆవేదన చెందారు. చాలాకాలం తర్వాత పొలాల్లోకి వెళ్లినందుకు రైతులంతా సంతోషం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వంలో చలనం లేదు. మొన్న వట్టినాగుల పల్లి, ఇవాళ నాదర్‌గుల్ భూముల విషయంలో ప్రభుత్వం తీరుపై అనుమానాలు ఉన్నాయి. వీటిపై నిజాలు చెప్పాల్సిన బాధ్యత సిఎం రేవంత్ రెడ్డిపై ఉంది.

# అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్



## • భారీ బందోబస్తు మధ్య ఆక్రమణ కూల్చివేత

**సంగారెడ్డి,ఏప్రిల్11:** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్ చేపట్టింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఆక్రమణలను కూల్చి వేస్తోంది. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి ఈ భారీ ఆపరేషన్‌ను నిర్వహిస్తోంది. కోర్టు స్టే ఆర్డర్ ఉన్నా.. నిర్మాణాలు జరిపిన ఓ గెస్ట్ హౌస్‌తో పాటు, ఆరు అంతస్తుల భవనాన్ని హైడ్రా కూల్చివేస్తోంది. ఐలాపురం తండాతో పాటు గ్రామంలోని పేదల ఇళ్ల జోలికి వెళ్లకుండా ఖాళీ స్థలాలను హైడ్రా స్వాధీనం చేసుకుటోంది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపురం గ్రామంలో మొత్తం 1263 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఇప్పటికే చాలా నివాసాలు వెలిశాయి. ఆ నివాసాల జోలికి వెళ్లకుండా మిగిలి ఉన్న 860 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించేందుకు చర్యలు చేపట్టింది. 863 ఎకరాల భూమి విలువ రూ.15 వేల కోట్లకు పైగా ఉంటుందని అంచనా. ఇక్కడ యథాతథ స్థితిని కొనసాగించాలని 1998 నుంచి కోర్టు ఆర్డర్లున్నా పట్టించుకోకుండా నిర్మించిన గెస్ట్ హౌస్‌ను హైడ్రా తొలగించింది. అలాగే ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన 6 అంతస్తుల భవనాన్ని తొలగిస్తోంది. ఐలాపురం తండాలో కానీ, గ్రామంలోని నివాస గృహాల జోలికి కానీ వెళ్లకుండా చర్యలు చేపట్టినట్లు హైడ్రా అధికారులు స్పష్టం చేశారు. కేవలం అక్రమంగా నిర్మించిన భారీ కట్టడాలు, ఖాళీ స్థలాల స్వాధీనంపైనే దృష్టి సారించినట్లు తెలిపారు. 1998 నుంచి 'స్టేటస్ కో' కొనసాగించాలని కోర్టు ఆర్డర్లు ఉన్నప్పటికీ, వాటిని ఖాతరు చేయకుండా ముఖీమ్ నిర్మించిన గెస్ట్ హౌస్‌ను హైడ్రా నేలమట్టం చేసింది. అలాగే అతని సోదరుడు అజీమ్ ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మించిన 6 అంతస్తుల భవనాన్ని కూడా అధికారులు తొలంచారు. ఐలాపూర్ గ్రామంలో మొత్తం 1263 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఇప్పటికే అనేక నివాసాలు వెలిశాయి. మిగిలి ఉన్న 860 ఎకరాల ఖాళీ ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవడమే లక్ష్యంగా హైడ్రా ఈ ఆపరేషన్ చేపట్టింది. ఈ భూమి విలువ సుమారు రూ.15 వేల కోట్ల పైమాటే ఉందని అంచనా. కూల్చివేతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీసులను మోహరించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీసులు మోహరించారు. హైడ్రా చేపట్టిన ఈ భారీ ఆపరేషన్ వల్ల వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా

# వర్ణవివక్షకు వ్యతిరకంగా పోరాడిన మహానుభావుడు

## • పూలే జయంతి సందర్భంగా

## కెసిఆర్ ఘన నివాళి



**హైదరాబాద్,ఏప్రిల్1:** వర్ణ వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన భారతదేశ సామాజిక విప్లవకారుడు, సమ సమాజ స్థాపన మార్గదర్శి, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన జాతికి చేసిన సేవలను బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. భారత సమాజంలో వర్ణ, కుల లింగ వివక్షతను రూపుమాపి, సామాజిక న్యాయం దక్కాలని పోరాడిన దార్శనికుడు మహాత్మా పూలే అని కొనియాడారు. సబ్బండ వర్ణాలు సామాజిక ఆర్థిక రంగాల్లో ముందడుగు వేయాలంటే విద్య ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని చెప్పిన జ్యోతిరావు పూలే ఆశయాలు ఎల్లకాలం ఆచరణీయమైనవని కేసీఆర్ తెలిపారు. తన భార్య సావిత్రి బాయి పూలేకు చదువు నేర్పించి మరీ, చదువు నిరాకరించబడిన భారత మహిళకు విద్య నేర్పాలనే ధృఢ సంకల్పాన్ని అనేక కష్ట నష్టాల నడుమ అమలు చేసిన, మహిళాభ్యుదయ మార్గదర్శి మహాత్మా పూలే అని కొనియాడారు. పూలే ఆశయాలను నిజం చేస్తూ, తన పదేండ్ల ప్రగతి పాలనలో, నాటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం సబ్బండ కులాల అభ్యున్నతి కోసం అమలు చేసి ఫలితాలను సాధించిన పలు రకాల పథకాలను కార్యాచరణను కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. సాగునీరు, విద్యుత్, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు అమలు చేసి వ్యవసాయ రంగాన్ని పటిష్టపరిచామని తెలిపారు. పలు వృత్తికులాలను ప్రోత్సహిస్తూ గొర్రెల పెంపకం, చేపల పంపిణీ, నేతన్నకు చేయూత వంటి పథకాలను అమలు చేయడం ద్వారా నూటికి తొంభైశాతంగా ఉన్న దళిత బహుజన కులాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని తెలిపారు. తద్వారా, తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనం జరిగిందని అన్నారు. ఆసరా ఫించన్లు, బీసీ బంధు వంటి బహుజన సంక్షేమ పథకాల అమలు ద్వారా, వెనకబడి ఉన్న సబ్బండ కులాలను ఆర్థికంగా అభివృద్ధి చేసామన్నారు. బీసీ కులాల విద్యకోసం ప్రత్యేక రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ఏర్పాటు చేసి వారికి అంతర్జాతీయ స్థాయి విద్యనందించినామని కేసీఆర్ తెలిపారు. బీసీ బిడ్డల భవిష్యత్తు తరాల ప్రయోజనాలను నెరవేర్చేందుకు రాష్ట్ర రాజధాని నగరం హైద్రాబాద్ లో ఆత్మగౌరవ భవన నిర్మాణాల కోసం, అత్యంత విలువైన స్థలాలను, నిర్మాణ నిధులను,బీసీ కుల సంఘాలకు కేటాయించినామని తెలిపారు. బీసీ కులాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు పూలే ఆశయాలకు అనుగుణంగా తాము గత ప్రభుత్వంలో అమలులోకి తెచ్చిన ప్రగతి కార్యాచరణను చిత్తశుద్ధితో కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. తద్వారా మాత్రమే మహాత్మాపూలేకు మనం ఘన నివాళి అర్పించిన వారమవుతామని కేసీఆర్ స్పష్టం చేశారు.

# న్యాయవాదికి బెదరింపులు

## - గాయని మంగ్లీ తదితరులపై కేసు



**హైదరాబాద్,ఏప్రిల్11:** తెలుగు రాష్ట్రాల్లో ఫోక్ సాంగ్స్‌తో విశేష గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ గాయని మంగ్లీ ఇప్పుడు వివాదంలో చిక్కుకున్నారు. పెట్టుబడుల పేరుతో డబ్బులు సేకరించి మోసం చేయడం, అలాగే న్యాయవాదిని బెదిరించడం వంటి ఆరోపణలపై ఆమెపై కేసు నమోదవడం సంచలనంగా మారింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసు ప్రకారం, మంగ్లీ, ఆమె సోదరుడు శివ మరియు మరికొంత మంది కలిసి సుమారు 100 మంది నుంచి భారీ మొత్తంలో నిధులు సేకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. వ్యాపారంలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు ఇస్తామని నమ్మించి ఈ డబ్బులు తీసుకున్నట్లు బాధితులు తెలిపారు. అయితే, కాలం గడుస్తున్నా ఎటువంటి లాభాలు ఇవ్వకపోవడం మాత్రమే కాకుండా, పెట్టుబడిగా ఇచ్చిన అసలు డబ్బును కూడా తిరిగి ఇవ్వలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. దీంతో వారు ఆందోళన చెందుతూ న్యాయం కోసం న్యాయవాది సుబ్బారావును ఆశ్రయించారు. ఈ వ్యవహారంలో న్యాయవాది జోక్యం చేసుకోవడంతో వివాదం మరింత ముదిరింది. బాధితుల తరపున డబ్బులు తిరిగి ఇవ్వాలని నిలదీయగా, మంగ్లీ మరియు ఆమె బృందం నుంచి బెదిరింపులు వచ్చాయని సుబ్బారావు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంకా, ఈ కేసులో దర్శకుడు వేణు ఊడుగుల పేరు కూడా వెలుగులోకి రావడం గమనార్హం. మంగ్లీ, శివ, వేణు ఊడుగుల కలిసి ఫోన్ ద్వారా తీవ్రంగా బెదిరించారని, తనను యాక్సిడెంట్ చేయించి చంపేస్తామని హెచ్చరించారని న్యాయవాది ఆరోపించారు. ఈ నేపథ్యంలో తనకు ప్రాణహాని ఉందని పేర్కొంటూ పోలీసుల వద్ద రక్షణ కోరారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు ప్రాథమిక విచారణ చేపట్టి, మంగ్లీ, శివ, వేణు ఊడుగుల మరియు ఇతరులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసును పోలీసులు సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు ప్రారంభించారు.వరుస హిట్ పాటలతో కెరీర్‌లో దూసుకుపోతున్న మంగ్లీపై ఈ తరహా ఆరోపణలు రావడం సినీ, సంగీత రంగాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో నిజానిజాలు ఏవో దర్యాప్తులో తేలాల్సి ఉంది. కాగా, తన పాటలతో మంచి ఫేమ్ అందిపుచ్చుకున్న మంగ్లీ వివాదాలతో ఇమేజ్ బ్యాడ్ చేసుకుంటుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# హిందూ కులవ్యవస్థను వ్యతిరేకించిన జ్యోతిరావు పూలే

**– కేవీపీఎస్ ఆధ్వర్యంలోఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు**



**ఇల్లందు న్యూస్:-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం ( కె వి పిఎస్ ) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని సీఎస్పి బస్తీ గ్రామపంచాయతీ రాజీ నగర్ గ్రామంలో లో మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఉపాధ్యక్షులు మన్యం మోహన్ రావు పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో హిందూ కుల వ్యవస్థ ద్వారా మనుషుల మధ్య అసమానతలు పెరిగిపోతున్నాయని మనుషులందరూ సమానమేనని చాటిచెప్పి కుల వ్యవస్థకు వ్యతిరేకంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి కోసం పోరాడిన మహోన్నత నాయకుడు జ్యోతిరావు పూలే అని మన్యం మోహన్ రావు అన్నారు. సమాజంలో విద్యను పెంపొందించడం ద్వారానే అసమానతలు దూరమవుతాయని నమ్మి విద్య వ్యాప్తికి కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే చూపిన మార్గంలో నేటి యువత నడవాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు.నేటి సమాజం కుల వివక్షత కు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

మహాత్మా జ్యోతిబా పూలే 19వ శతాబ్దపు భారతదేశంలో ఒక ప్రముఖ సంఘ సంస్కర్తగా, ఆలోచనాపరుడుగా తన జీవితాన్ని కుల ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా పోరాడటానికి అణగారిన వర్గాల, ముఖ్యంగా మహిళలు, నిమ్న కులాల వారి హక్కుల కోసం వాదించడానికి అంకితం చేశారని అన్నారు.భారతదేశంలో మహిళా విద్య, సాధికారత ఉద్యమంలో పూలే ఒక మార్గదర్శక వ్యక్తి అని,ఆయన సాంప్రదాయ కట్టుబాట్లను బద్దలు కొట్టి, అప్పటి సామాజిక వ్యవస్థను సవాలు చేస్తూ 1848లో పూణేలో మొదటి బాలికల పాఠశాలను స్థాపించారన్నారు. పూలే సత్యశోధక్ సమాజ్ సత్య అన్వేషకుల సమాజం అనే సంస్థను కూడా స్థాపించారని విద్య, సామాజిక సంస్కరణ మరియు సమానత్వం ద్వారా అణగారిన వారిని ఉన్నతీకరించడమే లక్ష్యంగా కృషి చేసారని అన్నారు.

ఈ జయంతి కార్యక్రమంలో గడ్డం వెంకన్న, మెంతిని కోటమ్మ, నీలారాణి, వైకుంఠం, పంజా పద్మ, చాందిని,కౌసల్య, అమ్మి హుస్సేన్బి, అమినాభి, తదితరులు పాల్గొన్నారు.

# పోకల దమ్మక్క ఆలయంలో ప్రసాదం పంపిణీ చేసిన ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్



**ఇల్లందు న్యూస్:-**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక 2వ వార్డు లో శనివారం సత్యనారాయణపురం ప్రాంతంలోని పోకల దమ్మక్క ఆలయంలో 16 రోజుల పండుగ సందర్భంగా, ఆలయ గిరిజన నిర్వాహకులు వారసులైన రమేష్ సార్ ఆధ్వర్యంలో,శనివారం ఏర్పాటుచేసిన ప్రసాద పంపిణీ కార్యక్రమానికి ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, ప్రసాదం పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో, 1వ వార్డు కౌన్సిలర్ షేక్ సైదుమీయా, రెండో వార్డు మాజీ కౌన్సిలర్ ఎండి యాకూబ్, వార్డు అధ్యక్షులు షేక్ సలీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేశ్వరి, బిల్లా కంటి పద్మ, ఎర్ర సంగి వెంకన్న, మలిపెద్ది కమలాకర్, కొండూరు నగేష్, తుపాకుల సైదులు, మునగోటి ప్రదీప్ (నాని), బాసాని స్వప్న, కొండపల్లి సంపత్ దళితరత్న మేకల శ్యామ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# జై భారత్ బిసి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**ఇల్లందు న్యూస్:-** ఇల్లందు పట్టణ కేంద్రంలోని కీన్ టైలర్ ఆవరణలో జై భారత్ బీసీ సంఘం ఆధ్వర్యంలో 199వ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం జిల్లా నాయకులు బంటు ఐలయ్య మాట్లాడుతూ 1829 మహారాష్ట్రలోని మాలికులంలో జన్మించిన జ్యోతిరావు పూలే కుల వ్యవస్థ కృరత్వాన్ని జ్యోతిరావు పూలే అనుభవ పూర్వకంగా గ్రహించగలిగారని ఆయన అన్నారు. కులం కారణంగా బ్రాహ్మణులు పూలేను ఘోరంగా నిందించి అవమానించి పెళ్లి ఊరేగింపు నుంచి నెట్టి వేసారని తెలిపారు. జ్యోతిరావు పూలే అణగారిన వారి అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త అని తెలిపారు. అన్నగారి నా వర్గాలకు వారి విముక్తి కోసం స్త్రీల అభివృద్ధి కోసం వారి అభ్యున్నతి కోసం పాటుపడిన మహానుభావుడు అని ఆయన తెలిపారు. జ్యోతిరావు పూలే ఆయన భార్య సాతితో కలిసి మనుషులందరూ సమానమేనని భూమ్మీద జన్మించిన ప్రతి స్త్రీ, పురుషులకు విద్య అవసరమని పాఠశాలలు ఏర్పాటుచేసి బ్రాహ్మణాధిపత్యాన్ని వ్యతిరేకించి ఎన్నో అధిగమించి బ్రాహ్మణ పూజారి వ్యవస్థ లేని మతాన్ని నిర్మించాలని ఆయన తలించాడని తెలిపారు. సామాజిక ప్రజాస్వామ్యం కోసం తన జీవితాన్నే అంకితం చేసిన జ్యోతిరావు పూలే ఆశయాన్ని నేటి యువత మార్గదర్శకంగా తీసుకొని సమాజ మార్పు కోసం పోరాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీం టైలర్ సింగు నరసింహారావు, జై భారత్ బీసీ పోరాట వేదిక రాష్ట్ర కార్యదర్శి వెల్పిమి శెట్టి వీరన్న, ఒడపల్లి భాస్కర్, ఎస్కే జానీ, వెన్నం నాగులు, కటకం రాజారాం,ఎం.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలోఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి



**ఇల్లందు న్యూస్ :-**సిపిఎం పార్టీ ఆద్వర్యం లో ఇల్లందు ఏలూరి భవన్ లో జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన సీపీఎం నేతలు అబ్దుల్ నబి, ఆలేటి కిరణ్ కుమార్, తాళ్లూరి కృష్ణ మన్యం మోహన్ రావు,సుల్తానా,సత్యనారాయణ కోరి,వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ ధర్నాకు వెళ్ళనీయకుండా 60 మందిని అరెస్టు చేసిన ఇల్లందు పోలీసులు అబ్దుల్ నబీ



**ఇల్లందు న్యూస్:-**తమ న్యాయమైన డిమాండ్ సాధన కోసం సిఐటీయూ ఆధ్వర్యంలో పాల్వంచ కే టీ పీఎస్ వద్ద ధర్నా కు రాష్ట్ర వ్యాపితంగా ఉన్న ఆర్టిజన్ కార్మికులు పాల్వంచ వెల్ల నీయకుండ ఇల్లందు పోలీస్ స్టేషన్లో 60 మందిని ఉంచడం జరిగింది. ఇల్లందు నుండి గుండాల, కాచనపల్లి పోలీస్ స్టేషన్ లకు తరలించారు.ఆర్టిజన్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ కోసం నిరసన తెలిపెందుకు కూడా ప్రభుత్వం అనుమతి ఇవ్వకుండ నిర్బంధించడాన్ని సిఐటీయూ నాయకులు అబ్దుల్ నబీ తాళ్లూరి కృష్ణ లు ఖండించారు.సాయంత్రం 6 గంటలకు ఆర్టిజన్ కార్మికులను పోలీసులు విడిచి పెట్టారు.

# బీసీ ఐక్యత ద్వారానే హక్కులను సాధించవచ్చు ఇల్లందు సింగరేణి చీఫ్ జనరల్ మేనేజర్ వి కృష్ణయ్య







**ఇల్లందు న్యూస్ :-** బీసీ ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు 52 శాతం ఉన్నారని వీరంతా ఐక్యతగా ఉంటే మన హక్కులు సాధించుకోవచ్చని ఇల్లందు చీఫ్ జనరల్ మేనేజర్ వి కృష్ణయ్య అన్నారు.

మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలను రెండవసారి అధికారికంగా సింగరేణి యాజమాన్యం స్థానిక జే కే సి ఆర్ క్లబ్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు ప్రసంగించారు. అనంతరం సింగరేణి చీఫ్ జనరల్ మేనేజర్ వి కృష్ణయ్య మాట్లాడుతూ సమాజంలో శూద్రులు బడుగు బలహీన వర్గాల వారు చదువుకునేందుకు బ్రాహ్మణ ఆధిపత్యం కలిగిన చాందసవాదులు అవకాశంకల్పించకుండా అంటరాని అంటరాని వారిగా చూస్తూ స్త్రీ పురుషులకు విద్య అవసరం లేదని పేర్కొంటూ కఠినంగా చూసేవారని ఆయన అన్నారు. 199 సంవత్సరాల క్రితం జన్మించిన జ్యోతిరావు పూలే బాల్యం నుండి శూద్రులపై కఠినంగా వ్యవహరిస్తున్న బ్రాహ్మణ ఆధిపత్యం కలిగిన చాందసవాదులు పాఠశాలకు స్త్రీ పురుషులు వెల్లరాదని గ్రంథాలు చదవరాదని అలా చదివిన వారి చెవిలో సీసం పోసిన పరిస్థితి నెలకొందని వారు తెలిపారు. మంచినీళ్ల బావికి పోనివ్వకుండా అంటరాని వారిగా చూసేవారని బ్రాహ్మణులు మీద బడుగు బలహీన వర్గాలపై అణచివేత ధోరణి ప్రదర్శించారని తెలిపారు. అగ్ర కులాల వారు అన్నగారిన మాలి కులంలో పుట్టడం వలన కుల వ్యవస్థ కురువత్వాన్ని పూలే అనుభవ పూర్వకంగా గ్రహించాలని కులం కారణంగా బ్రాహ్మణులు పోలేను బోరింగ్ గా నిందించి అవమానించి పెళ్లి ఊరేగింపు నుండి గడ్డి వేశారని ఆ అవమానం పోలేన్నర నరాల నరాలను కాల్ చేసింది అని తెలిపారు బాదా నిస్సాయిత బ్రాహ్మణుల అహంకారపు మాటలు పూలే గుండెను తోటకూరచాయన్నారు. ఇవన్నీ తట్టుకొని అవమానాలను దిగమింగుకొని స్త్రీ పురుషులందరూ సమానమేనని కులరక్కసికి వ్యతిరేకంగా జ్యోతిరావు పూలే తన జీవితాన్ని అంకితం చేశాడని వారు తెలిపారు. బ్రాహ్మణ ఆధిపత్య వ్యవస్థ కూల్చివేత లక్ష్యాన్ని ఆనాటి నుంచి పూలే జీవిత ధ్యేయమైంది అన్నారు. బ్రాహ్మణ పూజారులు లేని వ్యవస్థను కావాలని ఆయన కోరుకున్నారని వారు తెలిపారు. మహాత్మ జ్యోతిర్వబా పూలే అన్నగారి నా వారి అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని అనగారి న ప్రజల బానిసత్వ విముక్తి కోసం తీవ్రంగా కృషి చేశారని స్త్రీల విముక్తి కోసం వారి అభ్యున్నతి కోసం తన భార్య సావిత్రిబాయి పూలేను ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్ది మహిళలకు విద్య ద్వారానే చైతన్యం లభిస్తుందని పాఠశాలలు ఏర్పరిచి తన భార్య ద్వారా స్త్రీలకు విద్యను బోధింప చేశారని తెలిపారు. సమాజంలో బీసీ ఎస్సీ ఎస్టీ 52% ఉండగా రాజ్యాధికారం మూడు నాలుగు శాతం ఉన్న వారు అనుభవించడం మీద అత్యధిక స్థాయిలో ఉన్న బీసీ సామాజిక వర్గం యాచించే స్థాయిలో ఉండడం విచారకరమన్నారు. ఇప్పటికైనా జ్యోతిరావు పూలే ను ఆదర్శంగా తీసుకొని బీసీ ఎస్టీ ఎస్సీ ఐక్యతగా ఉంటే రాజ్యాధికార ఫలాలు అందుతాయని, సమన్యాయం లభిస్తుందని వారు తెలిపారు. ఐక్యత ద్వారానే అన్ని సమస్యలు తీరుతాయని బీసీల ఐక్యత వలన న్యాయం లభిస్తుందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా బీసీ ఎస్సీ ఎస్టీ సోదరులందరూ ఐక్యతగా ఉంటే రాజ్యాధికారం లభిస్తుందని సమన్యాయం లభిస్తుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సింగరేణి ఎగ్జిక్యూటివ్ అధికారులు, బీసీ ఓబీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు తుకారం, శివ, ప్రభాకర్, రామస్వామి, పూర్ణచంద్రరావు, ఏఐటీయూసీ యూనియన్ గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ఐఎన్టియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మహబూబ్, సుధాకర్, యాదగిరి, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం సింగరేణి హై స్కూల్ విద్యార్థుని లు చేసిన నృత్యం సభికులను ఎంతో ఆకట్టుకుంది. జ్యోతిరావు రావ్బా పులే వేషధారణ చేసిన చిన్నారిని పక్కన నిలబెట్టి ఆయన గొప్పతనాన్ని విశ్లేషిస్తూ నిశ్చరూపకం చాలా బాగుంది. ఈ నృత్యాన్ని రూపొందించిన మేడం కృషి ఫలించిందని చెప్పవచ్చు.

# ఇనందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**ఇల్లందు న్యూస్ :-** ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలోమహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు భూక్య రవికుమార్ మాట్లాడుతూసత్యశోధక్ సమాజ్ (1873) స్థాపన, కుల వివక్ష, అంటరానితనం, మహిళా విద్య,వితంతువుల పునర్వివాహం కోసం పోరాటం చేసారని తెలిపారు.ఆయన ఆదర్శాలు న్యాయమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణం దిశగా తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భూక్యా రవి కుమార్ నాయక్తో పాటు ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్స్ సీనియర్ న్యాయవాదులు మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి ఈనెల 25వ తేదీన నూతన రాజకీయ పార్టీగా ఆవిర్భావం సందర్భంగా



**కరీంనగర్ జిల్లా :**మహిళా అధ్యక్షురాలు అంకం శివరాణి గారి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మరి పెల్లి మాధవి గారి చేతుల మీదుగా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. మరియు తెలంగాణ జాగృతి నూతన పార్టీ ఆవిర్భావ సభకు కరీంనగర్ ప్రజలను ఆహ్వానిస్తూ ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు మరియు కరీంనగర్ జాగృతి నాయకురాలు బొట్టు పెట్టి ఆహ్వానించడం జరిగింది. అనంతరం పెద్ద ఎత్తున పార్టీలోకి ఆహ్వానిస్తూ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు చేతుల మీదుగా జాగృతి కండవాలు కప్పి భారీగా మహిళలను జాగృతి లో కీ ఆహ్వానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా జాగృతి ప్రధాన కార్యదర్శి మేకల తిరుపతి, బిసి జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్ సీనియర్ నాయకులు గాలి పెల్లి రత్నాక రచారి, కలకుంట్ల జలజ, చంటి శ్రీనివాస్ రోజా రెడ్డి, హర్షయసుల్తాన్,

రూప, మంజుల, అనూష, స్వరూప, మల్లేశ్వరి, మౌనిక, బెజ్జంకి సంపత్, పొత్తూరి శ్రీధర్, దాసరి ప్రభాకర్ పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## పోత్కపల్లి రైల్వే స్టేషన్ లో కనీస సౌకర్యాలు లేని పరిస్థితి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు



**ఓదెల : ఏప్రిల్ 11 :** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలోని పోత్కపల్లి రైల్వే స్టేషన్లో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ తాగునీరు, మరుగుదొడ్లు లేక ప్రయాణీకులు ముఖ్యంగా మహిళా ప్రయాణీకులు చాలా ఇబ్బందిపడుతున్నారు.నిజాంప్రభుత్వం ఉన్నప్పటినుండి పోత్కపల్లి రైల్వే స్టేషన్ ఉండి అనేక గ్రామాలకు అనుకూలంగా వుండి స్టేషన్ లో లోడింగ్ ఆన్ లోడింగ్ పాయింట్ ఉండేది.బొగ్గుతో నడిచే ఇంజన్ ఉన్నప్పుడు వాటర్ తీసుకునే సదుపాయం ఉండేది.నాగపూర్ కు మిర్చి ఎగుమతి అయ్యేది.అనేక సదుపాయాలు ఉన్న రైల్వే స్టేషన్ ను ఇప్పుడు నిరాదరణకు గురైతుంది.ప్రయాణీకులు కూర్చోవడానికి బెంచీలు లేవు నీడకు షెడ్స్ లేవు రైల్వే ఉన్నతాధికారులు స్పందించి ప్లాట్ ఫామ్ లపై రేకుల షెడ్స్ వేసి తాగునీటి ని సరఫరా చేసి మరుగుదొడ్లు నిర్మించాలని ప్రయాణీకులు కోరుకుం టున్నారు.శనిగరపు రమేష్ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు.

## మానవత్వం చాటుకున్న దిల్ యువసేన సభ్యులు

**- అనారోగ్య భారీన పడిన వ్యక్తికి ఆర్థిక సహాయం**



**సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ ఏప్రిల్ 11** హుజూర్నగర్ లో అనారోగ్య బారిన పడిన మహిళకు కే.ఎస్. ఆర్ ఫౌండేషన్ దిల్ యువసేన.తరుపున ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అంబేద్కర్ కాలనీలో భారతి అనే నిరుపేద మహిళ అనారోగ్య బారిన పడటంతో వారి పరిస్థితిని గమనించిన కే.ఎస్. ఆర్.ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం కింద ఐదు వేల రూపాయలు అందించడం జరిగింది. కూలి పని చేస్తూ బ్రతుకుతున్న భారతి పరిస్థితి చూసి చలించినా కే.ఎస్. ఆర్. ఫౌండేషన్ ఆమె కు ఎప్పుడు అండదండగా ఉంటామని ఇంకా ఎక్కువ సహాయం అందిస్తామని చెప్పడం జరిగింది.ఈ కార్య్ర కమానికి సహకరించిన వారు కస్తాల దిల్, గోపాలదాస్ కిరణ్, అశోక్ యాదవ్, షేక్ రహీం, గల్ల సైదులు, గణేశ్,నాగరాజు తదితరులుపాల్గొన్నారు.

## ముత్తం పేట్ లో ఘనంగా 199వ,మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు

**- మహాత్మా జ్యోతిరావు పూలేకు నివాళులర్పించిన....**
**- మాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. వసంత్ రావు. నాయకులు....**



**కొమరంబీమ్ఆసిఫాబాద్ :ఏప్రిల్ 11, :**కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండ లంప రిధిలోని ముత్తంపేట్ గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలేజయంతి సంద ర్భంగా విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరంవారు,గ్రామ నాయకులు మాట ్లడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్న తికి,వారి విద్య అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే బహుజనుల కోసం ఆదిపత్య వర్గాలతో పోరాడి చదువుకునే అవకాశాలను కల్పించిన మహా తత్వవేత్త జ్యోతిరావు పూలే అనికొని యాడారు .ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాలి సంఘం ప్రధాన కార్యదర్శి ఆదే వసంత్ రావు,మాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదే నాందేవ్,ఉప్పసర్పంచ్ ఆదే రామకృష్ణ, తాజా మాజీ సర్పంచ్ ఆదే శ్రీనివాస్,తాజా మాజీ ఉపసర్పంచ్ దుర్గం వెంకటేష్, యువనాయకులు సెండ్ శ్రీనివాస్, లెండ్గురే శంకర్ మోర్లె రాంజీ గ్రామ పెద్దలు, నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను విజయవంతం చేశారు.

## అభిమాని కాళ్ల తనోజ్ కుమార్ పై అభిమానాన్ని కురిపించిన నందమూరి నటసింహం బాలయ్య బాబు...




**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, ఏప్రిల్ 11,**
నందమూరి నటసింహం బాలయ్య బాబు కు తిరుగులేని మాస్ ఫాలోయింగ్ ఉంది. ఆయనకు ప్రేమ ఎక్కువే కోపం ఎక్కువే ఉన్నది ఉన్నట్టు ముక్కు సూటిగా మాట్లాడతారు. అభిమానుల్ని సొంత మనుషుల్లా చూసుకునే మంచి మనసు ఆయన సొంతం. సాలూరు టౌన్ 6వ వార్డుకు చెందిన బాలయ్య వీరాభిమాని చేతి మీద వాళ్ళ జై బాలయ్య అంటూ టాటూ కూడా వేసుకున్న వీరాభిమాని కాళ్ల తనోజ్ కుమార్ కు శనివారం ఉదయం కుమార్తె జన్మించింది. శనివారం ఉదయం తొమ్మిది గంటల ఒక్క నిమిషాలకు హీరో బాలకృష్ణ నెంబర్ కు పాప పుట్టింది సార్ అని వాట్సప్ మెసేజ్ చేశారు. 9 గంటల 41 నిమిషాలకు గాడ్ ఆఫ్ మాసేస్ నందమూరి బాలయ్య బాబు ఫోన్ చేసి పిల్లా తల్లి క్షేమమేనా అంటూ యోగక్షేమాలు కనుక్కున్నారని ఈ విషయమై తాను అలౌకికమైన ఆనందానికి లోనయ్యానని.... బాలయ్య బాబుని కలవడానికి మాట్లాడ్డానికి ఎన్నో ఏళ్ళు ఎదురుచూసిన తనకు ఇవి ఎంతో ఆనంద క్షణాలని తన ఆరాధ్య నటుడు బాలకృష్ణను నాలుగు సార్లు కలిసినట్టు తొలిసారి 2011 నవంబర్ లో లయన్ సినిమా చిత్రీకరణ సమయంలో, తదుపరి 2019 ఎన్నికల ప్రచారం కొరకు సాలూరు వచ్చినప్పుడు తరువాత హైదరాబాదులో ఒకసారి ఇంకా అఖండ 2 చిత్రం షూటింగ్ సమయంలో మరొకసారి కలిసినట్టు మన లక్ష్యం న్యూస్ కి తెలిపారు.

# పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిది లో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తుల పట్టివేత

**- గంజాయి పండించిన, తరలించినా, అమ్మిన సేవించిన వారి పైన కఠిన చర్యలు తప్పవు**
**- పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్**



**ఓదెల : ఏప్రిల్ 11 :**పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన నిందితుని వివరాలు:-ూ1. గాజానా వేణి రాకేష్ తండ్రి పేరు సమ్మయ్య వయసు 31 సంవత్సరాలు కులం యాదవ్ పాపక్కపల్లి గ్రామం జమ్మికుంట మండలం.ూ2. అంబాల తరుణ్ తండ్రి పేరు చంద్రయ్య వయసు 26 సంవత్సరాలు కులం మాదిగ ఇందుర్తి గ్రామం.స్వాధీనం చేసుకొన్నా వాటి వివరాలు.220 గ్రాముల ఎండు గంజాయి,ఒక ద్విచక్ర వాహనం,ఒక మొబైల్ ఫోన్రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి లోని పెద్దపల్లి జోన్, పెద్దపల్లి సబ్ డివిజన్, సుల్తానాబాద్ సర్కిల్ లో గల పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు డీసీపీ పెద్దపల్లి బి రామ్ రెడ్డి ఐపిఎస్ ఆద్వర్యం లో, ఎసీపీ పెద్దపల్లి జి.కృష్ణ, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, సుల్తానాబాద్ జి. సుబ్బారెడ్డి పర్యవేక్షణ లో 11ఏప్రిల్ ,2026, రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్, పెద్దపల్లి సబ్ డివిజన్, సుల్తానాబాద్ సర్కిల్ లో గల పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గుంపుల గ్రామ శివారులో పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ వెహికల్స్ చెకింగ్ చేస్తుండగా ఒక ద్విచక్ర వాహనం పై ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనబడగా మమ్మల్ని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వారిని పట్టుకోని అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా వారు గంజాయి అమ్మడానికి వచ్చినట్టు తెలియ చేయగా వారి వద్ద ఉన్న గంజాయిని చూపించగా అది 220 గ్రాముల ఎండు గంజాయి గా ఉంది, అట్టి గంజాయిని మరియు ఒక ద్విచక్ర వాహనం, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని నిందితుని పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# దొంగతనం కేసులో పాత నేరస్తుడు అరెస్ట్

**- పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్**



**ఓదెల : ఏప్రిల్ 11 :** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలోని పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ వారి సిబ్బందితో కలిసి షానగొండ ప్రాంతంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానస్పదంగా ఒక వ్యక్తి మోటర్ సైకిల్ పై రాగా అతనిని ఆపి వాహన పేపర్ లు అడగగా అట్టి వ్యక్తి సరైన సమాధానం చెప్పకపోవడం తో అనుమానం వచ్చి వెంటనే అతని అదుపులోకి తీసుకొని విచారించగా అతని పేరు గుంటి శ్రావణ్ అని తెలిపగా వెంటనే పోలీస్ స్టేషన్ తరలించి విచారించగా గతంలో చేసిన దొంగతనాల నేరాలను ఒప్పుకోవడం జరిగింది. నిందితుడు పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల జీలకుంట ఎల్లమ్మ టెంపుల్ లో జరిగి దొంగతనం, గుండ్లపల్లి, బాయమ్మపల్లి, పోత్కపల్లి గ్రామాలలో రాత్రిపూట ఇండ్లలో, దేవాలయాల్లో, ద్విచక్ర వాహనాల దొంగతనాలు చేసినాడు. నిందితుడు కాచిగూడ,కుషాయిగూడ,దండేపల్లి పోలీస్ స్టేషన్ ల పరిధిల్లో ఇదే తరహాలో దొంగతనాలకు పాల్పడినాడు. రికవరీ చేసిన సొమ్ములను సీజ్ చేసి, నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుని రిమాండ్కు తరలించారు.నేరస్థుని వివరములు:-
గుంటి శ్రావణ్ తండ్రి పేరు సదయ్య వయస్సు 33 సంవత్సరాలు కులం ఉప్పర వృత్తి కూలీ షానగొండ గ్రామం ఓదెల మండలం
రికవరీ చేసిన సొమ్ము వివరములు:-
01.5 గ్రామ్స్ గోల్డ్ (2గోల్డ్ నుప్టియల్స్ , 1 నోస్ రింగ్ ),
02.4 తులాల సిల్వర్ టోయ్ రింగ్స్ ,
03.10 తులాల సిల్వర్ రావు ముక్కలు
04.మూడు మోటార్ సైకిల్స్

సందర్భంగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ రాబోయేది వేసవికాలం కాబట్టి సెలవుల నిమిత్తం ఊర్లకు వెళ్లే వారు తమ విలువైన బంగారు ఆభరణాలను తమతో తీసుకువెళ్లడం లేదా బ్యాంక్ లాకర్లలో భద్రపరచడం చేయాలి. అలాగే, ఊర్లోకి వెళ్లే ముందు పోలీస్ స్టేషన్నకు సమాచారం ఇవ్వగలరని తెలిపారు.

# నాగర్ కర్నూల్ జిల్లాలో ఘనంగా మహాత్మా జ్యోతిభాపూలే 199వ జయంతి వేడుకలు



**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 11, :**మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి కార్యక్రమం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో పూలే అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూలే అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిలకర బాలస్వామి హాజరై మాట్లాడుతూ... పీడిత ప్రజల కొరకు ఎంతో కృషి చేశారు.మహాత్మ జ్యోతిబాపూలే తాను చదువుకొని 11 సంవత్సరాల వయసులో ఉన్న సావిత్రిబాయి పూలే ని వివాహం చేసుకోవడం జరిగింది.వారిని వివాహం చేసుకొని తన భార్యకు చదువు నేర్పి సమాజంలో ఉన్న పీడిత వర్గాల ప్రజలకు చదువు నేర్పించారు.పాఠశాలలు కట్టించి గొప్ప చదువులు నేర్పిన మహా గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే.వారు వివాహం చేసుకున్న తర్వాత సావిత్రమ్మకు పిల్లలు కాకుండా ఆపరేషన్ చేపించి సమాజంలోని పీడిత వర్గాల ప్రజలే తమ పిల్లలుగా భావించి వారి ఎనలేని కృషి చేశారు. వారు ఎన్నో అవమానాలు భరించారు. విద్యావంతులు కావాలని జ్ఞానంతో బతకాలని వారు బోధించడం జరిగింది. గులాం గిరి అనే పుస్తకం రాసి బ్రాహ్మణిజం,మన్వాదం మీద వారి పోరాటం కొనసాగించారు. తల్లిదండ్రులైన తమ పిల్లలు పెళ్లి చేసుకున్న తర్వాత వారికి పిల్లలు కావాలని అనుకుంటాము కానీ మహాత్మ జ్యోతిబాపూలే వారికి పిల్లలు కలగకుండా గొప్ప త్యాగం చేసిన గొప్ప త్యాగమూర్తులు. వారి ఆశయాల కోసం ఎస్సీ,ఎస్టీ బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలమంత ఏకమై బహుజన రాజ్యం కోసం కృషి చేయాలని పూలే అంబేద్కర్ జన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జిలకర బాలస్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.పి పార్లమెంటు ఇంచార్జ్ నరిగే నరేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.నరికే నరేందర్ మాట్లాడుతూ.. పీడిత పేద ప్రజల కోసం మహాత్మ జ్యోతిరావు పూలే చదువుకొని అంటరాని జాతులకు చదువు నేర్పించారు. మహాత్మ జ్యోతిరావు పూలే వారి అడుగుజాడల్లో, వారి పోరాటాల్లో స్ఫూర్తి తీసుకొని పార్లమెంటు పరిధిలో పీడిత ప్రజల బాధలే తన బాధలుగా భావిస్తూ.. ప్రతినిత్యం అన్ని గ్రామాలను సందర్శిస్తూ వారు కూడా ఎనలేని కృషి చేస్తున్నారు. పేదలకు ఇక్కడ అన్యయం జరిగినా అక్కడ మాట్లాడుతూ.. ఎమ్మార్వో ఆఫీస్ లో కానీ, పోలీస్ స్టేషన్లో కానీ, కలెక్టర్ ఆఫీసులో కానీ ఎస్సీ -ఎస్టీ బీసీ, మైనార్టీ వర్గాలకు అన్యాయం జరిగిన వారి సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న నేటి పోరాట యోధుడు నరికే నరేందర్. మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, గమన్యవర్ కాన్సిరాం, పెరియర్ రామస్వామి, గసంత గాడికే బాబా, సంతు రవిదాస్,శివాజీ, మహారాజ్, పండుగ సాయన్న మాజీ మంత్రి పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పుట్టపాక మహేందర్ యాదవ్ స ఆశయాల కోసం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న గొప్ప సంఘసంస్కర్త నరేందర్.వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాం. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాడూరు మండల అధ్యక్షులు కటకం సుదర్శన్ ఆచారి వారు కూడా బీసీ వర్గాల కోసం ఎన్నలేని కృషి చేస్తున్నందుకు అన్న కట్లెం సుదర్శన్ ఆచారి కి వారికి ప్రత్యేక జై భీములు తెలియజేసుకుంటున్నాము

# నర్సంపేటలో ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలు



**నర్సంపేట: 11 ఏప్రిల్** వరంగల్ జిల్లా, నర్సంపేట పట్టణంలో జ్యోతిబాపూలే ప్రాంగణం వద్ద మహాత్మ జ్యోతిబాపూలే 19 వ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గం ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నిర్వహించిన కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల జేఏసీ, వివిధ పార్టీలతో పాటు వివిధ కుల సంఘాలు పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ పి.గోపాల్ హాజరయ్యారు.అనంతరం బీసీ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ గోపాల్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, ఓబిసి వరంగల్ జిల్లా చైర్మన్ ఓర్సు తిరుపతి, బీసీ సంఘం జిల్లా నాయకులు మండల శ్రీనివాస్, దళిత రత్న జాతీయ నాయకులు కల్లేపల్లి ప్రణయ్ దీప్ మాదిగ, దళిత ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ గద్ద వెంకటేశ్వర్లు, బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ లు పూల మాలలు వేయగా బి ఆర్ పి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు బుర్రి సాగర్ ఆర్ పి ఐ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య బహుజన సంఘాల నాయకులు అందే రవి, జన్ను రవి లతో పాటు వివిధ కుల సంఘాల నాయకులు పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్పి రాష్ట్ర నాయకులు తనుగుల శ్రీకాంత్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య,నర్సంపేట మండల నాయకులు కడారి కుమారస్వామి, నర్సంపేట పట్టణ కార్యదర్శి నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్, పట్టణ బీసీ సంఘం నాయకులు దొంగల సురేష్ బహుజన నాయకులు సౌరపు జనార్దన్, సహాయ కార్యదర్శి శీరంశెట్టి రాజేందర్, బీసీ నాయకులు జవ్వాజి సురేష్ ముదిరాజ్ లతో పాటు బీసీ నాయకులు, బహుజన నాయకులు పాల్గొన్నారు

# లాంఛ్‌కు రెడీగా 2026 సుజుకి బర్గ్‌మాన్ స్ట్రీట్- టీజర్ చూశారా?




ద్విచక్ర తయారీ సంస్థ సుజుకి మోటార్‌సైకిల్ ఇండియా, తన 2026 సుజుకి బర్గ్‌మాన్ స్ట్రీట్ స్కూటర్‌ను ఏప్రిల్ 2న విడుదల చేయడానికి సిద్ధమైంది. దీనిలో భాగంగా కంపెనీ తాజాగా ఒక టీజర్‌ను విడుదల చేసింది. ఈ టీజర్ చిత్రం స్కూటర్ హెడ్‌ల్యాంప్‌ను క్లుప్తంగా చూపిస్తోంది. ఇది భారత మార్కెట్ కోసం ఉద్దేశించిన, తర్వాతి తరం (అవఞ్-స్రవఅవతీ-ఫఅశీఅ) "2026 సుజుకి బర్గ్‌మాన్ స్ట్రీట్" అని బలంగా సూచిస్తోంది. ఈ బర్గ్‌మాన్ స్ట్రీట్ 2018 నుంచి విక్రయాలకు అందుబాటులో ఉంది. ఇది 125ఏఏ విభాగంలో సుజుకి అత్యధికంగా అమ్ముడవుతున్న స్కూటర్లలో ఒకటిగా కొనసాగుతోంది.2026 సుజుకి బర్గ్మాన్ స్ట్రీట్ డిజైన్: ఈ స్కూటర్ టీజర్, ప్రస్తుత మోడల్‌కు భిన్నంగా, స్ప్లిట్ హెడ్‌ల్యాంప్ లేఅవుట్‌తో కూడిన సరికొత్త హెడ్‌ల్యాంప్ సెటప్‌ను వెల్లడిస్తోంది. చూస్తుంటే, ఈ కొత్త డిజైన్ అంతర్జాతీయ మార్కెట్లలో అమ్ముడవుతున్న అధిక-డిస్‌ప్లేస్‌మెంట్ బర్గ్‌మాన్ మోడళ్ల నుంచి ప్రేరణ పొందినట్లు కనిపిస్తోంది.సుజుకి మోటార్‌సైకిల్ ఈ స్కూటర్‌కు సంబంధించిన సాంకేతిక వివరాలను ఇంకా వెల్లడించనప్పటికీ, తాజా "సుజుకి యాక్సెస్"లో ప్రవేశపెట్టిన అప్‌డేట్‌ల నుంచి కొత్త బర్గ్మాన్ స్ట్రీట్ ప్రయోజనం పొందే అవకాశం ఉంది. ఈ అప్‌డేట్‌లలో 125ఏఏ సింగిల్-సిలిండర్ ఇంజిన్‌కు చేసిన మార్పులు ఉన్నాయి, అవి: అప్‌డేట్ చేసిన క్యామ్‌షాఫ్ట్ ప్రొఫైల్, సవరించిన ఫ్యూయల్ ఇంజెక్టర్ మౌంటింగ్ యాంగిల్, కొత్తగా డిజైన్ చేసిన క్రాంక్‌కేస్, ఎయిర్ ఇన్‌టేక్ సిస్టమ్‌లో మెరుగుదలలు.సుజుకి యాక్సెస్ ట్రాన్స్‌మిషన్?ను కూడా అప్డేట్? చేశారని, ఇందులో కొత్త 'రోలర్-టైప్ వన్-వే క్లచ్', సవరించిన క్లచ్ స్ప్రింగ్‌లు ఉన్నాయని గమనించాలి. ఇప్పుడు 2026 సుజుకి బర్గ్‌మాన్?లో కూడా ఇటువంటి మార్పులనే ఆశించవచ్చు; వీటితో పాటు, ఈంజెక్టర్ మౌంటింగ్ యాంగిల్, కొత్తగా డిజైన్ చేసిన క్రాంక్‌కేస్, ఎయిర్ ఇన్‌టేక్ సిస్టమ్‌లో మెరుగుదలలు.సుజుకి యాక్సెస్ ట్రాన్స్‌మిషన్?ను కూడా అప్డేట్? చేశారని, ఇందులో కొత్త 'రోలర్-టైప్ వన్-వే క్లచ్', సవరించిన క్లచ్ స్ప్రింగ్‌లు ఉన్నాయని గమనించాలి. ఇప్పు మోడల్‌కు ప్రత్యేకమైన ట్యూనింగ్ కూడా ఇందులో ఉండవచ్చు.ఈ విభాగంలో పెరుగుతున్న పోటీని దృష్టిలో ఉంచుకుని, సుజుకి బర్గ్‌మాన్ స్ట్రీట్ 150 వంటి అధిక డిస్‌ప్లేస్‌మెంట్ వెర్షన్‌ను ప్రవేశపెట్టవచ్చని కూడా ఊహాగానాలు వినిపిస్తున్నాయి.6 సుజుకి బర్గ్‌మాన్ ఫీచర్లు (అంచనా): ఈ అప్?కమింగ్ సుజుకి బర్గ్‌మాన్ స్ట్రీట్ మోడల్ ఫీచర్ల పరంగా కొన్ని అప్డేట్?లను కూడా పొందవచ్చు. 2025 యాక్సెస్ 125 మోడల్‌లో పరిచయం చేసిన 4.2-అంగుళాల రంగు ఎఖీ డిస్‌ప్లేతో పాటు, అదనపు కనెక్టివిటీ ఫీచర్లు కూడా ఇందులో ఉండే అవకాశం ఉంది. ఈ అప్డేట్?తో, ఈ 'మాక్సీ-స్టైల్' స్కూటర్‌లో ూదీూ సదుపాయం కూడా అందుబాటులోకి రావచ్చు.

# అనుగుణంగా ఉంటూనే, అభివృద్ధి చెందుతున్న మోటార్‌స్పోర్ట్ ఫార్మాట్‌లను ప్రోత్సహిస్తుంది.



భారత్‌లో ఆఫ్-రోడ్ రేసింగ్?పై 'హోండా' ఫోకస్- కొత్త బైక్‌లు విడుదలయ్యే అవకాశం! ద్విచక్ర వాహన తయారీ సంస్థ హోండా మోటార్‌సైకిల్ �ơ స్కూటర్ ఇండియా (ఎమీ×), భారతదేశం కోసం తన మోటార్‌స్పోర్ట్ వ్యూహంలో కీలక మార్పును ప్రకటించింది. దీని ప్రకారం, కంపెనీ ఇకపై ఆఫ్-రోడ్ రేసింగ్‌పై మరింత దృష్టి పెట్టనుంది. తమ దీర్ఘకాలిక లక్ష్యాలను దృష్టిలో ఉంచుకునే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది. ఈ లక్ష్య సాధనలో భాగంగా, ర్యాలీయింగ్, మోటోక్రాస్, ఎండ్యూరెన్స్ రేసింగ్ రంగాలలో హోండాకు ఉన్న ప్రపంచవ్యాప్త ప్రావీణ్యానికి భారతదేశంలో ఆఫ్-రోడ్ రేసింగ్ ప్రజాదరణ పెరుగుతోందని ఎమీ× భావిస్తోంది, ఎందుకంటే ఇది అపారమైన వినోదాన్ని అందించడంతో పాటు విస్తృత ప్రేక్షకులకు సులభంగా అందుబాటులో ఉంటుంది. మోటార్‌స్పోర్ట్‌పై ప్రజల ఆసక్తి ర్యాలీలు, సూపర్‌క్రాస్, డర్ట్-బేస్డ్ ఫార్మాట్‌ల వైపు ఎక్కువగా మళ్లుతోందని కంపెనీ గమనించింది. తత్ఫలితంగా, తమ రేసింగ్ కార్యక్రమం ఈ మారుతున్న ధోరణిని ప్రతిబింబించేలా చూసుకోవాలని కంపెనీ కోరుకుంటోంది.ఈ మార్పులో భాగంగా, హోండా మోటార్‌సైకిల్ ఆఫ్-రోడ్ విభాగంలో తన ఉనికిని విస్తరిస్తూ, సర్క్యూట్ రేసింగ్ కార్యకలాపాలలో తన ప్రమేయాన్ని క్రమంగా తగ్గించుకుంటుంది. భారత్, విదేశాలలో వేగంగా ప్రజాదరణ పొందుతున్న ఫార్మాట్‌లలో పాల్గొనేందుకు రైడర్లకు మరిన్ని గొప్ప అవకాశాలను కల్పించే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది.సుదీర్ఘ రేసింగ్ ప్రస్థానం: గత రెండు దశాబ్దాలుగా భారతదేశపు రేసింగ్ రంగంలో హోండా మోటార్‌సైకిల్ ఒక అంతర్భాగంగా కొనసాగుతోంది. ఈ సంస్థ 2008లో 'ఎశీఅఖు ూఅవ ఋఏవ ఙఖవ'ను ప్రారంభించింది. అప్పటి నుంచి, 'ఇండియన్ నేషనల్ మోటార్‌సైకిల్ రేసింగ్ ఛాంపియన్‌షిప్' () వంటి పోటీలలో ఇది క్రమం తప్పకుండా పాల్గొంటోంది.అంతేకాకుండా, కంపెనీ రైడర్ శిక్షణలో కూడా ఇన్వెస్ట్ చేస్తోంది. దీనిలో భాగంగా చీూఖీ250= వీశీశీ3-ంజూపంపిస్తోంది. ఆఫ్-రోడ్ రైడింగ్‌పై తిరిగి దృష్టి సారించడంతో మోటోక్రాస్, ర్యాలీ రేసింగ్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫార్మాట్లలో రైడర్ల కోసం మరిన్ని ప్రవేశ మార్గాలను సృష్టించాలని కంపెనీ ఇప్పుడు లక్ష్యంగా పెట్టుకుంది.
మోటార్‌సైకిళ్లకు ప్రయోజనాలు: మోటార్‌స్పోర్ట్ వ్యూహంలో ఈ మార్పు భవిష్యత్ ఉత్పత్తులపై కూడా ప్రభావం చూపవచ్చు. హోండా మోటార్‌సైకిల్ ఇండియా మెరుగైన అడ్వెంచర్, ఆఫ్-రోడ్ సామర్థ్యాలు కలిగిన మరిన్ని మోటార్‌సైకిళ్లను తన ఉత్పత్తి శ్రేణిలో చేర్చాలని యోచిస్తోంది. విభిన్న భూభాగాలపై రైడింగ్ పట్ల వినియోగదారుల ఆసక్తి క్రమంగా పెరుగుతోంది, ఈ డిమాండ్‌ను తీర్చడానికి కంపెనీ సన్నద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది.

# చదువుల్లో అద్భుతంగా రాణించాలా? పరిహారాలు చేసుకోండిలా!





నవగ్రహాలలో గురు గ్రహానికి మంచి స్థానముంది. విద్యార్థులు చదువులో చురుగ్గా ఉండాలన్నా, పోటీ పరీక్షల్లో విజయం సాధించాలన్నా గురువు అనుగ్రహం ఎంతో ముఖ్యం. గురువు అనుగ్రహం లేకుంటే మందబుద్ధిగా ఉండడం, పరీక్షల్లో తరచుగా వైఫల్యం చెందడం వంటివి జరుగుతుంటాయి. విద్యార్థులు చదువులో ఉన్నత స్థితికి చేరుకోవడానికి గురువు బోధనలు పాటించడం ఎంత ముఖ్యమో నవగ్రహాలలో గురువు అనుగ్రహం కూడా అంతే అవసరం. ఈ కథనంలో విద్యార్థులు గురువు అనుగ్రహం కోసం పాటించాల్సిన పరిహారాలు గురించి తెలుసుకుందాం.

**గురువారం పరిహారం!**

పిల్లల బంగారు భవిష్యత్తు, విద్యాభివృద్ధి కోసం పిల్లలతో తరచుగా గణపతి, సరస్వతి పూజ సూర్యనమస్కారం, హయగ్రీవ స్తోత్రాలు చేయిస్తుండాలి. విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తు, వారు క్రమశిక్షణతో మంచి అలవాట్లు, ఆలోచనలతో కూడిన విద్యార్జన సాధన కోసం శివ స్వరూపమైన దక్షిణామూర్తిని ఆరాధించాలి. ఇది మాత్రమే కాకుండా గురు గ్రహ అనుకూలత కోసం శాస్త్రంలో సూచించిన మరికొన్ని పరిహారాలు కూడా తెలుసుకుందాం.

**దక్షిణామూర్తి ఆరాధన**

గురు గ్రహ అనుకూలత కోసం గురువారం రోజు శివాలయంలో ప్రతిష్ఠించి ఉన్న దక్షిణామూర్తి ఎదురుగా పసుపు రంగు వస్త్రం పైన బియ్యం పిండితో తయారు చేసిన రెండు చిన్న ప్రమిదలు పెట్టి, ఒక్కో ప్రమిదలో రెండేసి వత్తులు వేసి, నేతి దీపాలు పెట్టాలి. దీపాలను కుంకుమతో అలంకరించాలి. పిదప భక్తి శ్రద్ధలతో దక్షిణామూర్తి స్తోత్రం పారాయణ చేయాలి. నానబెట్టిన పచ్చి శనగలు దండగా కూర్చి, ఆ మాలను దక్షిణామూర్తికి వేయాలి. ఇలా 9 గురువారాలు చేస్తే కోరుకున్న చోట చదువుకునే అవకాశాలతో పాటు విదేశాలలో విద్యార్జనకు ఉన్న ఆటంకాలు కూడా తొలగుతాయి.

**కొబ్బరి చిప్పలో దీపారాధన**

దత్తాత్రేయ స్వామి ఆలయంలో కొబ్బరికాయ కొట్టి రెండు చిప్పల్లో కొబ్బరి నూనె పోసి వత్తులు వేసి దీపారాధన చేయాలి. ఈ పరిహారం కూడా 9 గురువారాలు పాటించాలి. ఇలా చేయడం వల్ల విద్యార్థుల్లో తెలివితేటలు పెరిగి చదువులో చురుగ్గా ఉంటారు.

**గోపూజ**

గురువారానికి లక్ష్మీవారమని కూడా పేరుంది. గురువారం శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపుర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే కుయివారం శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా భకోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని ద

**దత్త పారాయణ**

దత్తాత్రేయ స్వామి జీవిత చరిత్ర అయిన గురు చరిత్ర ప్రతి గురువారం పారాయణ చేయడం వల్ల గురుగ్రహ అనుగ్రహం పరిపూర్ణంగా లభిస్తుంది. కుటుంబంలో ఆర్థిక సమస్యలు తొలగి పోతాయి.

**గురు క్షేత్రాల దర్శనం**

జాతకంలో గురు గ్రహం బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపుర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే కుంభకోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని దశాశ్వమేధ ఘాట్ వెళ్లే మార్గంలో ఉన్న శ్రీ బృహస్పతి మహాదేవ్ మందిర్ కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఉత్తరాఖండ్ రాష్ట్రం నైనిటాల్ జిల్లా సమీపంలో సముద్ర మట్టానికి సుమారు 8000 అడుగుల ఎత్తులో ఉన్న దేవ గురు పర్వతంపై వెలసిన బృహస్పతి ఆలయం కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఇవి కాకుండా ప్రముఖ దత్త క్షేత్రమైన గాణగాపూర్, కురుపురం, శిర్డీ సాయినాధుని ఆలయం కూడా ప్రసిద్ధి చెందిన గురు క్షేత్రాలు. ఈ ఆలయాలను దర్శించడం వల్ల గురు గ్రహ దోషాలు తొలగి సకల శుభాలు చేకూరుతాయి.

**పిల్లలు మాట వినడం లేదా!**

ఒకవేళ పిల్లలు ఇలాంటి పూజలు చేయడానికి ఇష్టపడని సందర్భాలలో పిల్లల తరఫున వారి తల్లిదండ్రులు ఈ పూజలు చేయడానికి శాస్త్రం అనుమతిస్తుంది. కాబట్టి పిల్లలే పూజలు చేయాలని అనుకోకుండా వారి తరఫున పెద్దలు కూడా ఈ పూజలు చేయడం వల్ల ఉత్తమ ఫలితాలు పొందవచ్చు.
విద్యార్థులకు చదువులో ఆటంకాలు తొలగించి వృత్తి పరమైన పురోగతి అందించే ఈ గురువారం పరిహారాలు పాటించడం వల్ల విద్యాపరమైన అభివృద్ధితో పాటు సకల శుభాలు పొందవచ్చు.

**ఓం శ్రీ గురుభ్యోనమః!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి.వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# గంజి నీళ్లను పారబోస్తున్నారా? - ఇలా ఉపయోగిస్తే ఎన్నో ప్రయోజనాలటట!



అందమైన ముఖం, పొడవైన, ఒత్తైన జుట్టు కోసం మహిళలు ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. ఇందుకు మార్కెట్లో వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులను వాడుతూ ఉంటారు. అంతే కాకుండా సోషల్ మీడియాలో చూసి బ్యూటీ, హెయిర్ టిప్స్ ?ఫాలో అవుతుంటారు. ఇంకొందరు అమ్మమ్మ, నానమ్మ కాలం నాటి పద్ధతులను పాటిస్తుంటారు. అయితే, రైస్? వాటర్ వల్ల చర్మ, జుట్టు సంరక్షణకు అనేక ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!
చర్మానికి మేలు చేస్తుంది : బియ్యం నానబెట్టిన నీటిలో అధిక శాతంలో విటమిన్లు, మినరల్స్, అమైనో యాసిడ్స్ ఉంటాయంటున్నారు నిపుణులు. చర్మాన్ని శుభ్రం చేసుకునే క్రమంలో రైస్? వాటర్?ను వాడడం ద్వారా మన చర్మం మృదువుగా మారుతుందని చెబుతున్నారు. అంతే కాకుండా, ఇలా చేయడం వల్ల చర్మ సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చని పేర్కొంటున్నారు. సౌందర్య సాధనాలలో, బియ్యం నీరు చర్మం, జుట్టు సంరక్షణకు సహజమైన, చౌకైన, ఉపయోగపడుతుందని అందానికి 'పసుపు' నూనె - చర్మం తాజాగా ఉండటంతో పాటు మొటిమలు పోతాయట!
ఫేషియల్ టోనర్?గా : రైస్? వాటర్?ని ఫేషియల్ టోనర్?గా కూడా వాడొచ్చట. ఒక కాటన్ ప్యాడ్?పై ఈ నీటిని పోసి, దానితో ఫేస్?పై మృదువుగా రాయాలంటున్నారు నిపుణులు. అలా కొన్ని నిమిషాలు ఉంచిన తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని కడిగేయాలని చెబుతున్నారు. ఇలా వారంలో కనీసం రెండు సార్లు చేయడం ద్వారా చర్మం పొడిబారడం తగ్గుతుందని పేర్కొంటున్నారు. అలాగే, చర్మంపై ఉండే ముడతలు కూడా క్రమంగా తగ్గుతాయట.సన్?బర్న్? నుంచి ఉపశమనం : అధిక ఉష్ణోగ్రతల వల్ల సున్నితమైన ప్రదేశాల్లో చర్మం కందిపోతుంది. ఇలాంటి సమయాల్లో రైస్? వాటర్?ని వినియోగించొచ్చని నిపుణులు చెబుతున్నారు. ఒక కాటన్ ప్యాడ్?పై ఈ నీటిని కొద్దిగా వేసి కందిపోయిన ప్రదేశాల్లో మృదువుగా రుద్దమంటున్నారు. దీనివల్ల మంట తగ్గుతుందని సూచిస్తున్నారు.నిర్జీవంగా మారిన జుట్టుకు : పోషకలేమి, ఎండ, కాలుష్యం కారణం ఏదైతేనేం జుట్టు ఒక్కోసారి నిర్జీవంగా మారుతుంది. ఇలాంటప్పుడు జుట్టుకి రైస్? వాటర్ లేదా గంజిని పట్టించుకోమంటున్నారు నిపుణులు. ఇందులో ఉండే ఇనోసిటోల్ అనే కార్బోహైడ్రేట్ జుట్టు రాలడాన్ని తగ్గిస్తుందని చెబుతున్నారు. ఇందులో ఉండే అమైనో ఆమ్లాలు కుదుళ్లను బలంగా మారచడంతో పాటు జుట్టుకి మెరుపుని ఇస్తాయని పేర్కొంటున్నారు. బియ్యం నీటిలో ఉండే ప్రోటీన్లు జుట్టుకు బలాన్ని ఇచ్చి, తక్కువ సమయంలోనే అది పొడవుగా పెరిగేలా చేస్తాయని ప్రచురించింది.పట్టుకుచ్చులాంటి జుట్టు : తరచూ బయట తిరిగే వారిలో జుట్టు రాలడంతో పాటు పొడిబారడం, చుండ్రు వంటి సమస్యలు వస్తుంటాయి. ఇలాంటప్పుడు రైస్? వాటర్?కు కాస్త మజ్జిగ కలిపి తలకు అప్లై చేసుకోవాలంటున్నారు నిపుణులు. 30 నిమిషాల తర్వాత గాఢత తక్కువ ఉండే షాంపూతో తల స్నానం చేయమని చెబుతున్నారు. ఇలా కొన్ని రోజులు చేస్తే బిరుసెక్కిన జుట్టు కాస్త పట్టుకుచ్చులా మారుతుందని సలహా ఇస్తున్నారు.
చిక్కు సమస్య రానివ్వదు : రైస్ వాటర్?ను తరచుగా జుట్టుకు పట్టించడం వల్ల వెంట్రుకలు మృదువుగా మారడమే కాకుండా చిక్కులు రాకుండా చేస్తుందంటున్నారు నిపుణులు. ఫలితంగా, ఎవరికి నచ్చినట్టుగా.. ఎలాంటి హెయిర్ స్టైల్ వేసుకున్నా చిక్కు సమస్య అనేదే ఉండదని తెలియజేస్తున్నారు.
చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.



# అభిషేక్ శర్మ రికార్డు

## కేవలం 18 బంతుల్లో హాఫ్ సెంచరీ

**చండీఘర్,ఏప్రిల్11:** ఐపీఎల్ 2026లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్ జట్లు తలపడతున్నాయి. ఎస్ఆర్‌హెచ్ పవర్ హిట్టర్, అభిమానుల 'పులి' అభిషేక్ శర్మ వీర విధ్వంసం చేశాడు. పంజాబ్ బౌలర్లపై సిక్సర్లు, బౌండరీలతో విరుచుపడి కేవలం 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాదేశాడు. తన బ్యాటింగ్ పార్ట్‌నర్ ట్రావిస్ హెడ్(38)తో కలిసి తొలి వికెట్‌కు ఏకంగా 120 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ క్రమంలో ఫాస్టెస్ట్ ఫిఫ్టీల్లో అభిషేక్ శర్మ అరుదైన రికార్డును నమోదు చేశాడు.పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌లో ఐదో ఓవర్లో విజయ్ కుమార్ వైశాఖ్ వేసిన నాలుగో బంతికి భారీ సిక్సర్ బాది అభిషేక్ అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. దీంతో ఐపీఎల్ టోర్నీలో 20 కన్నా తక్కువ బంతుల్లో అత్యధిక సార్లు హాఫ్ సెంచరీ చేసిన తొలి క్రికెటర్‌గా అరుదైన గుర్తింపు సాధించాడు.

గత ఐపీఎల్ సీజన్లలో అభిషేక్ ఇప్పటికే నాలుగుసార్లు వేగవంతమైన హాఫ్ సెంచరీలు బాదాడు. ఈ ఫాస్టెస్ట్ ఫిఫ్టీ జాబితాలో అభిషేక్ శర్మ తర్వాత నికోలస్ పూరన్ నిలిచాడు. ఐపీఎల్‌లో నాలుగుసార్లు 20 కంటే తక్కువ బంతుల్లో పూరన్ హాఫ్ సెంచరీలు సాధించాడు.

జేక్ ఫ్రేజర్, ట్రావిస్ హెడ్, వైభవ్ సూర్యవంశీ మూడుసార్లు 20 బంతుల్లోపే హాఫ్ సెంచరీ చేశారు. ఇక ఐపీఎల్ చరిత్రలోనే వేగవంతమైన అర్ధ శతకం రాజస్థాన్ ఓపెనర్ యశస్వి జైశ్వాల్ పేరు మీద ఉంది. 2023లో అతడు కోల్‌కతాపై కేవలం 13 బంతుల్లోనే 50 పరుగులు పూర్తి చేసిన విషయం తెలిసిందే.




# మళ్లీ ఫామ్‌లోకి వచ్చిన సంజూ


### - శతకంతో చెలరేగిన శాంసన్

**చెన్నై,ఏప్రిల్11:**పొట్టి ప్రపంచకప్ హీరో సంజూ శాంసన్ మళ్లీ ఫామ్ అందుకున్నాడు. ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో వరసగా మూడు మ్యాచుల్లో విఫలమైన సంజూ.. చెపాక్‌లో చెలరేగిపోయాడు. చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులను సంబురాల్లో ముంచెత్తుతూ ఈ ఎడిషన్‌లో తొలి శతకం కొట్టేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న సంజూ ముకేశ్ ఓవర్లో సింగిల్‌తో 26 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. పసుపు జెర్సీతో అతడికిదే మొదటి యాభై కావడంతో.. మనసు తేలికైనట్టుగా కనిపించాడు శాంసన్. కలల జట్టైన చెన్నై సూపర్ కింగ్స్ తరఫున దుమ్మురేపాలనుకున్న సంజూ శాంసన్ ఎట్టకేలకు బ్యాట్ ఝులిపించాడు. ఐపీఎల్‌లో తొలిసారి సీఎస్కేకు ఆడుతూ.. మూడు మ్యాచుల్లో నిరాశపరిచిన సంజూ శనివారం తన తడాఖా చూపించాడు. వరల్డ్‌కప్ ఫామ్‌ను అందుకుంటూ బౌండరీలతో ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్ల భరతం పట్టాడు.

# వైభవ్ ఆటకు అంతా ఫిదా కావాల్సిందే

**న్యూఢిల్లీ,ఏప్రిల్11:**గతేడాది ఐపీఎల్‌లో వైభవ్ సూర్యవంశీ ఆట చూశాక.. ఏదో గాలివాటం ప్రదర్శన అంటూ కొట్టిపడేసినవారూ లేకపోలేదు. కానీ దేశవాళీతోపాటు అండర్-19 ఎమర్జింగ్ ఆసియా కప్‌లో వైభవ్ ప్రదర్శన అద్భుతమనే చెప్పాలి. సరేలే.. అక్కడున్నవారంతా వైభవ్ మాదిరిగా పిల్లలే కదా అని కామెంట్లూ వచ్చాయి. ఎప్పుడైతే ఐపీఎల్ 2026 సీజన్‌లో అడుగుపెట్టాడో.. ఇక్కడ చూపించమనండి అతడి సత్తా ఏంటో అని సోషల్ మీడియాలో సవాళ్లు విసిరారు. ఇప్పటికి రాజస్థాన్ నాలుగు మ్యాచులు ఆడింది. అన్నింటా విజయం సాధించింది. చెన్నై సూపర్ కింగ్స్‌తో పరుగుల జోరు మొదలుపెట్టిన వైభవ్.. మ్యాట్ హెన్రీ వంటి అగ్రశ్రేణి బౌలర్‌పై ఆధిపత్యం ప్రదర్శించాడు. ఇక గుజరాత్‌తో అయితే సిరాజ్, రబాడ, ప్రసిద్ధ్‌కృష్ణనూ వదల్లేదు. వీరంతా ఒకెత్తు అయితే.. ముంబయితో మ్యాచ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా వేసిన తొలి బంతినే సిక్స్‌గా మలిచాడు వైభవ్. అరే.. బాబూ వాళ్లేమీ గల్లీ బౌలర్లు కాదు.. ప్రపంచంలోనే టాప్ బౌలర్లు.. అలాంటివారికి కాస్త రెస్పెక్ట్ ఇవ్వు అనే ఫ్యాన్స్‌కు తన బ్యాట్‌తోనే సమాధానం ఇచ్చాడు ఈ 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ. ఇక జోష్ హేజిల్ వుడ్, భువనేశ్వర్ కుమార్ సంగతి సరేసరి. వారికీ చుక్కలు చూపించాడు. ఈ సీజన్‌లో 266 స్ట్రైక్‌రేట్‌తో నాలుగు మ్యాచుల్లో 200 పరుగులు రాబట్టాడు.



# సన్‌రైజర్స్ ఖాతాలో మరో ఓటమి

**చండీఘర్,ఏప్రిల్11:**ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు రెండో ఓటమి ఎదురైంది. బ్యాటర్లు మెరిసినా.. బౌలర్ల వైఫల్యం హైదరాబాద్ జట్టును ముంచింది. ముల్లన్‌పూర్‌లో ఆరెంజ్ ఆర్మీ నిర్దేశిరచిన 220 పరుగలు ఛేదనలో పంజాబ్ కింగ్స్ ఓపెనర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. పోటా పోటీగా బౌండరీలు బాదిన ప్రియాన్ష్ ఆర్య(57), ప్రభ్‌సిమ్రన్ సింగ్(51) లక్ష్యాన్ని కరిగించగా.. శివాంగ్ కుమార్(3-33) వరుస వికెట్లతో ఆశలు రేపాడు. కానీ, నేనున్నాగా అంటూ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో విరుచుకుపడిన శ్రేయాస్ అయ్యర్(69 నాటౌట్) మరో ఓవర్ ఉండగానే పంజాబ్‌ను గెలిపించాడు. భారీ స్కోర్ కొట్టినా సరే పసలేని బౌలింగ్ కారణంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ వరసగా రెండో ఓటమి మూటగట్టుకుంది. ముల్లన్‌పూర్‌లో అభిషేక్ శర్మ(74 28 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్సర్లు) విధ్వంసంతో పంజాబ్ కింగ్స్‌కు 220 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశిరచిన ఆరెంజ్ ఆర్మీ.. పవర్ ప్లేలోనే దండిగా రన్స్ ఇచ్చుకుంది.

# ఆసియన్ బ్యాడ్మింటన్‌లో ఆయుశ్ శెట్టి సంచలనం



**న్యూఢిల్లీ,ఏప్రిల్11:** భారత బ్యాడ్మింటన్‌లో చారిత్రాత్మక విజయం నమోదైంది. చైనాలోని నింగ్బో వేదికగా జరుగుతోన్న ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత యువ షట్లర్ ఆయుశ్ శెట్టి సంచలనం సృష్టించాడు. సెమీస్‌లో ప్రపంచ నంబర్ వన్, డిఫెండింగ్ ఛాంపియన్ కున్లావుత్ వితిద్సర్న్(థాయ్‌లాండ్)ను ఓడించి ఆయుశ్ ÷నైల్‌కు దూసుకెళ్లాడు. తొలి సెట్‌ను 10-21తో కోల్పోయినప్పటికీ పట్టువదలకుండా పోరాడి గెలిచాడు. హోరాహోరీగా సాగిన పోరులో 10-21, 21-19, 21-17 తేడాతో ఆయుశ్ విజేతగా నిలిచాడు. కేవలం మూడు సెట్లు మాత్రమే ఉండే సెమీస్‌లో తొలి మ్యాచ్‌లోనే ఓడాడు ఆయుష్. అయినప్పటికీ తిరిగి పుంజుకుని అద్భుతం చేశాడు. వరుసగా రెండు సెట్లలో గెలిచ్చి ÷నైల్‌కు దూసుకెళ్లాడు. ఈ క్రమంలో ఆయుశ్ షెట్టి ఓ అరుదైన ఘనతను సాధించాడు. ఆసియా ఛాంపియన్‌షిప్ ÷నైల్‌కు చేరిన రెండో భారత షట్లర్‌గా నిలిచాడు. 1965లో దినేశ్ ఖన్నా తొలిసారి భారత్ తరఫున ÷నైల్‌కు చేరారు. ఒకవేళ ÷నైల్‌లోనూ గెలిచి స్వర్ణం సాధిస్తే ఆయుష్.. తొలి భారత షట్లర్‌గా రికార్డు సృష్టిస్తాడు.

# ప్రభాస్ లెజెండ్

## దురంధర్ దర్శకుడు ఆదిత్యధర్ కితాబు



బాలీవుడ్ సెన్సేషన్ డైరెక్టర్ ఆదిత్య ధర్ మన రెబల్ స్టార్ ప్రభాస్ కు 'లెజెండ్' అంటూ కితాబిచ్చేశారు. రెబల్ స్టార్.. ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్ ఇవి ప్రభాస్ ను ఫ్యాన్స్ ముద్దుగా పిలుచుకునే పేర్లు. ఈశ్వర్ తో మొదలైన ప్రభాస్ జర్నీ నేడు దేశం గర్వించే రేంజ్ కు చేరుకుంది. కానీ మన డార్లింగ్ చాలా సింపుల్ గా కూల్ గా ఉంటాడు తప్ప స్టార్‌డమ్ గురించి ఎప్పుడూ గొప్పలు చెప్పుకోరు. ఎంతటి వారైనా ప్రభాస్ తో కలిసి వర్క్ చేసారంటే ప్రేమలో పడిపోవాల్సిందే. తాజాగా ఇటీవల సందీప్ రెడ్డి వంగాతో కలిసి 'ధురంధర్ 2' సినిమాను వీక్షించారు ప్రభాస్. అయితే, సినిమా చూసి సైలెంట్‌గానే వెళ్ళిపోయాడు డార్లింగ్. కనీసం సోషల్ మీడియాలో రివ్యూ కూడా ఇవ్వలేదు. కానీ, ఆ సినిమా దర్శకుడు ఆదిత్య ధర్ స్పందించిన తీరు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సందీప్ రెడ్డి వంగా చేసిన పోస్ట్‌కు రిప్లై ఇచ్చిన ఆదిత్య.. 'ది లెజెండ్ ప్రభాస్ సర్‌కి నా ప్రేమను తెలియజేయండి' అంటూ ట్వీట్ చేశారు. ఇక్కడి నుంచి సోషల్ మీడియాలో లెజెండ్ ప్రభాస్ ట్యాగ్స్ ఓ రేంజ్‌లో ట్రెండ్ అవుతున్నాయి. ఇప్పటికే సందీప్ రెడ్డి వంగా ఆయనను 'ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్' అనే బిరుదు ఇచ్చారు. ఇప్పుడు మరో సంచలన దర్శకుడు ఆదిత్య ధర్ ఏకంగా 'ది లెజెండ్' అని ట్యాగ్ ఇవ్వడంతో.. రెబల్ స్టార్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో రచ్చ రచ్చ చేస్తున్నారు. ఆదిత్య ధర్ లాంటి దర్శకులు ప్రభాస్ పట్ల చూపిస్తున్న ఈ గౌరవం చూస్తుంటే, ఆయన కేవలం ఒక నటుడు మాత్రమే కాదు, ఇండియన్ సినిమాకు ఒక బ్రాండ్ అని కామెంట్స్ చేస్తున్నారు.

# కథనంలో కొత్తదనం

## డెకాయిట్‌గా ఫర్వాలేదనిపించిన అడవిశేష్

అడివి శేష్ డబుల్ హ్యాట్రిక్ విజయాలతో జోరు మీదున్నారు. పైగా 'మేజర్'తో జాతీయ స్థాయిలోనూ గుర్తింపు తెచ్చుకున్నాడు. దీంతో ఇప్పుడాయన నుంచి రానున్న 'డెకాయిట్'పై ఇటు దక్షిణాదిలోనూ.. అటు ఉత్తరాదిలోనూ మంచి అంచనాలు ఏర్పడ్డాయి. హరిదాస్ (అడివి శేష్) ఓ హత్య కేసులో 13 ఏళ్లుగా జైలు జీవితం అనుభవిస్తుంటాడు. ఓరోజు తనని కడప జైలు నుంచి మారుస్తుండగా పోలీసుల నుంచి తప్పించు కుంటాడు. దీనికోసం ఇషాద్ భాయ్ (అతుల్ కులకర్ణి) అతనికి సాయం చేస్తాడు. హరి అలా తప్పించుకోగానే తనని దుబాయ్ పంపేందుకు అన్ని ఏర్పాట్లు చేయగా.. దానికోసం ఇంకా రూ.60లక్షలకు పైగా డబ్బు అవసరమవుతుంది. అయితే అతను దుబాయ్‌కి వెళ్లేలోపు తనకు అవసరమైన డబ్బు సంపాదించడంతో పాటు మరో పని కూడా చేయాలనుకుంటాడు. తనని జైలు పాలయ్యేలా చేసిన తన మాజీ ప్రేయసి సరస్వతి అలియాస్ జూలియట్ (మృణాల్ ఠాకూర్)పై పగ తీర్చుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఈక్రమంలోనే ఆమెను వెతుక్కుంటూ ఇంటికెళ్లగా ఓ ఆరేళ్ల కూతురి తల్లిగా దర్శనమిస్తుంది సరస్వతి. ఆమె భర్త భాస్కర్ (వైభవ్) తీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలై ఉంటాడు. తన ప్రాణాలు కాపాడాలంటే ఆమెకు రూ.1కోటి డబ్బు అవసరం. ఆమె పరిస్థితిని చూసిన హరి.. తన ఆర్థిక అవసరాన్ని అడ్డం పెట్టుకునే దెబ్బ కొట్టాలని ఓ ప్రణాళిక రచిస్తాడు. హరిని సరస్వతి హత్య కేసులో ఎందుకు ఇరికించింది? దీనికి ఆమె భర్త భాస్కర్‌కు ఉన్న లింకేంటి? ఈ కథలో సీఐ స్వామి అలియాస్ రాంబాబు (అనురాగ్ కశ్యప్), కరుణ హాస్పిటల్స్ ఛైర్మన్ (ప్రకాశ్ రాజ్), మల్లి



(కామాక్షి భాస్కర్ల) పాత్రలకు ఉన్న ప్రాధాన్యత ఏంటన్నదే కథ. అడివి శేష్ సినిమా అనగానే ప్రేక్షకుల్లో బలమైన భరోసా కనిపిస్తుంది. తను ఓ కథ ఎంచుకున్నాడంటే తప్పకుండా అందులో ఏదో వైవిధ్యత ఉంటుందని.. థ్రిల్‌కు ఏ లోటు ఉండదని అందరి నమ్మకం. ఇక ఈసారి 'డెకాయిట్'కి తనే స్వయంగా కథ, స్క్రీన్‌ప్లే అందించాడనే సరికి దీనిపై ప్రేక్షకుల్లో అంచనాలు మరింత రెట్టింపయ్యాయి. కథ, కథనాల్లో మరీ అంత కొత్తదనమేమీ లేకపోయినా కొన్ని మెరుపులతో ఆ లోటు తెలియనీయలేదు. ఓ కులాంతర ప్రేమకథకు.. తనదైన శైలిలో ట్విస్ట్‌లు, టర్న్‌లు జోడించి ఓ మాస్ యాక్షన్ సినిమాని ఆవిష్కరించే ప్రయత్నం చేశారు శేష్ . హీరో ఎప్పుడైతే జైలు నుంచి తప్పించుకుంటాడో అక్కడి నుంచి సినిమా వేగం పుంజుకుంటుంది. హీరో ఎప్పుడైతే కథానాయిక జీవితంలోకి తిరిగి ఎంట్రీ ఇస్తాడో అక్కడి నుంచి కథలో సంఘర్షణ మొదలవుతుంది. వాళ్లిద్దరూ కలిసి డబ్బు దోచుకునేందుకు సిద్ధమైనప్పటి నుంచి ఆ సంఘర్షణ రెట్టింపవుతుంది. ఓ వైపు నాయకానాయికల్ని వెతికి పట్టుకునేందుకు సీఐ స్వామి రంగంలోకి దిగడం.. వాళ్లని తప్పించుకుని, కథానాయికని పోలీసులకు పట్టించాలని హీరో చేసే ప్రయత్నాలతో ద్వితీయార్థం థ్రిల్లింగ్‌గా మొదలవుతుంది. క్లైమాక్స్‌ని భావోద్వేగభరితంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేశారు. ఈక్రమంలో హీరో చేసే త్యాగం 'ప్రేయసి రావే' లాంటి క్లాసిక్ చిత్రాన్ని గుర్తు చేస్తుంది. కాకపోతే ఆ ముగింపును ప్రేక్షకులు ఎలా స్వీకరిస్తారన్న దానిపై చిత్ర ఫలితం ఆధారపడి ఉంది. హరిదాస్ పాత్రలో మాసీ లుక్స్‌లో అడివి శేష్ కనిపించిన విధానం.. తన నటన.. మదనపల్లి యాసలో పలికిన సంభాషణలు అన్నీ ప్రేక్షకుల్ని అలరిస్తాయి. యాక్షన్‌తో పాటు భావోద్వేగభరిత సన్నివేశాల్లోనూ అదరగొట్టారు. తన
జూలియట్‌గా సరస్వతి పాత్రలో మృణాల్ ఒదిగిన తీరు ఆకట్టుకుంటుంది. అడివి శేష్ రాసుకున్న కథలో కొత్తదనం లేదు. స్క్రీన్‌ప్లేతో తనదైన శైలిలో అక్కడక్కడా మ్యాజిక్ చేసే ప్రయత్నం చేశారు. భీమ్స్ నేపథ్య సంగీతం, పాటలు ఆకట్టుకుంటాయి. ఛాయాగ్రహణం.. నిర్మాణ విలువలు బాగున్నాయి.

# కొరియన్ కనకరాజు నుంచి కమ్సాహంనిదా పాట ప్రోమో

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, దర్శకుడు మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లో వస్తున్న లేటెస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ 'కొరియన్ కనకరాజు' . ఇండో-కొరియన్ నేపథ్యంలో హారర్-కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌ను చిత్ర బృందం ఘనంగా ప్రారంభించింది. ఈ చిత్రంలోని మొదటి పాట 'కమ్సాహంనిదా' ప్రోమోను తాజాగా విడుదల చేయగా, దీనికి విశేష స్పందన లభిస్తోంది. సంగీత దర్శకుడు ఎస్. థమన్, వరుణ్ తేజ్ మరియు దర్శకుడు మేర్లపాక గాంధీ మధ్య సాగే ఫన్నీ సంభాషణలతో కూడిన ఈ ప్రోమో యూట్యూబ్‌లో ట్రెండింగ్‌గా నిలిచింది. మెలోడీ కింగ్ సిద్ శ్రీరామ్ ఆలపించిన ఈ పూర్తి పాటను ఏప్రిల్ 11న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా, స్టార్ కమెడియన్ సత్య కీలకమైన వినోదాత్మక పాత్రలో అలరించనున్నారు. కొరియా సంస్కృతికి మరియు లోకల్ క్యారెక్టర్ అయిన కనకరాజుకు మధ్య ఉన్న విచిత్రమైన సంబంధాన్ని దర్శకుడు మేర్లపాక గాంధీ తన మార్కు వినోదంతో వెండితెరపై ఆవిష్కరించబోతున్నాడు. ఇప్పటికే మేజర్ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ఆఖరి షెడ్యూల్‌ను దక్షిణ కొరియాలోని అందమైన లొకేషన్లలో పూర్తి చేసుకోబోతుంది. యూవీ క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై వంశీ, ప్రమోద్ మరియు విక్రమ్ ఈ చిత్రాన్ని భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. వరుస పరాజయాల తర్వాత వరుణ్ తేజ్ ఈ డిఫరెంట్ కథాంశంతో మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు. మనోజ్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ సినిమాను 2026 వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు.




# మైఖేల్ జాక్సన్ బయోపిక్ ట్రైలర్ విడుదల విడుదల

ప్రపంచవ్యాప్తంగా సంగీత ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్న పాప్ రారాజు మైఖేల్ జాక్సన్ బయోపిక్ 'మైఖేల్' ఫైనల్ ట్రైలర్‌ను చిత్రయూనిట్ తాజాగా విడుదల చేసింది . ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో మైఖేల్ జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ టైటిల్ రోల్ పోషిస్తుండగా, ట్రైలర్‌లో ఆయన బాడీ లాంగ్వేజ్, డ్యాన్స్ మూమెంట్స్ మరియు లుక్ అచ్చం మైఖేల్ జాక్సన్‌ను తలపిస్తుండటం విశేషం. దర్శకుడు ఆంటోయిన్ ఫుక్వా తెరకెక్కించిన ఈ ట్రైలర్‌లో 'బీట్ ఇట్', 'థ్రిల్లర్', 'బిల్లీ జీన్' వంటి ఐకానిక్ సాంగ్స్ ప్రదర్శనలతో పాటు, మైఖేల్ వ్యక్తిగత జీవితంలోని భావోద్వేగ అంశాలను, బాల్యంలో ఆయన ఎదుర్కొన్న సంఘర్షణలను మరియు వివాదాలను ఎంతో ఆకట్టుకునేలా చూపించారు. ఆస్కార్ విజేత గ్రాహమ్ కింగ్ నిర్మించిన ఈ చిత్రంలో కోల్‌మన్ డొమింగో, నియా లాంగ్, మైల్స్ టెల్లర్ వంటి హాలీవుడ్ ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషించారు. కేవలం ఒక సంగీత ప్రయాణంలా కాకుండా, ఒక లెజెండరీ స్టార్ జీవితంలోని ఎత్తుపల్లాలను ఆవిష్కరించే ఈ చిత్రంపై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. అన్ని హంగులతో రూపుదిద్దుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 24న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.

-------



# దసరాకు రిలీజ్ చేసేలా ..ఫౌజీ షూటింగ్ స్పీడ్

ఈ ఏడాది ఆరంభంలో రాజాసాబ్‌తో ఫ్లాప్ ఇచ్చిన రెబల్ స్టార్ ప్రభాస్.. ఇదే ఏడాదిలో సాలిడ్ హిట్ ఇవ్వాలని డిసైడ్ అయ్యాడు. ప్రభాస్ నుంచి 'ఫౌజీ' సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సీతారామం తర్వాత దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఈ సినిమా సెకండ్ వరల్డ్ వార్ బ్యాక్ డ్రాప్‌లో రూపొందుతోంది. ఇప్పటికే మేజర్ పార్ట్ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. అఫీషియల్‌గా ప్రకటించనప్పటికీ.. వచ్చే దసరాకు ఫౌజీని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. కానీ ఈ ఏడాది డిసెంబరు పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్స్ ఉందనే టాక్ వినిపిస్తోంది. అయితే చిత్ర యూనిట్ మాత్రం ఈ సినిమాను ముందుగా అనుకున్న సమయానికే ప్రేక్షకులకు అందించాలని పట్టుదలతో ఉంది. ఇందుకోసం నిర్మాణ పనులను ముమ్మరం చేస్తూ ఏకకాలంలో షూటింగ్‌ను పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. షెడ్యూల్ ప్రకారం సినిమాను పూర్తి చేయడం కోసం మేకర్స్ 'సెకండ్ యూనిట్'ను కూడా రంగంలోకి దించినట్టుగా తెలుస్తోంది. ప్రస్తుతం ఒక వైపు ప్రధాన తారాగణంపై దర్శకుడు హను రాఘవపూడి అత్యంత కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తుండగా, మరోవైపు ఈ సెకండ్ యూనిట్ సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్‌ను షూట్ చేస్తోందట. ఇలా రెండు యూనిట్‌లతో పని చేయడం వల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా, క్వాలిటీ విషయంలో




# దళపతి విజయ్ చివరి సినిమాకు షాక్..

# 'జన నాయగన్' సీన్స్ లీక్!

దళపతి విజయ్ పూర్తిస్థాయి రాజకీయ ప్రవేశానికి ముందు నటిస్తున్న చివరి చిత్రం 'జన నాయగన్'కు భారీ షాక్ తగిలింది. ఈ సినిమాకు సంబంధించిన 5 నిమిషాల నిడివి గల ఒక వీడియో క్లిప్ సోషల్ మీడియాలో లీక్ అయింది. టైటిల్ క్రెడిట్స్, విజయ్ ఇంట్రడక్షన్ సీన్‌తో కూడిన ఈ వీడియో వేగంగా వ్యాపిస్తుండటంతో చిత్రబృందం, అభిమానులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.
ఈ వీడియో లీక్ కావడం వెనుక కుట్ర కోణం ఉందని విజయ్ అభిమానులు ఆరోపిస్తున్నారు. దీన్ని ఎవరూ షేర్ చేయవద్దని, అలా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఎడిట్ టేబుల్ నుంచే ఈ వీడియో బయటకు వచ్చి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ వెంటనే రంగంలోకి దిగి, ఎక్స్ (ట్విట్టర్) వంటి ప్లాట్‌ఫామ్‌ల నుంచి లీకైన వీడియోలను తొలగించే చర్యలు ప్రారంభించింది.వాస్తవానికి ఈ చిత్రం జనవరి 9నే విడుదల కావాల్సి ఉండగా, కొన్ని సన్నివేశాలు ప్రజా మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (జదీఫీజ) అభ్యంతరం తెలపడంతో వాయిదా పడింది. నెల రోజుల న్యాయపోరాటం తర్వాత, మేకర్స్ సినిమాను రివైజింగ్ కమిటీకి పంపారు. విజయ్ 'తమిళగ వెట్రి కళగం' (ఠఎఖ) పార్టీ తరఫున ఎన్నికల్లో పోటీ చేస్తుండటంతో, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ముగిశాకే ఈ చిత్రానికి సెన్సార్ క్లియరెన్స్ రావొచ్చని ప్రచారం జరుగుతోంది. రూ. 500 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమాలో విజయ్ సరసన పూజా హెగ్డే, బాబీ డియోల్, మమితా బైజు, ప్రకాశ్ రాజ్, గౌతమ్ మీనన్, ప్రియమణి కీలక పాత్రలు పోషిస్తున్నారు.




Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861